

2వ పేజీలో...

## ఆగని గంజాయి అక్రమ రవాణా

తాజాగా రూ.2కోట్ల విలువైన 300 కేజీల గంజాయి పట్టివేత

భద్రాచలం పట్టణం, బూర్గంపాడులో వాహనాల తనిఖీల్లో పట్టుబడిన గంజాయి

ఇంకా నిందితులు పట్టుబడాల్సి ఉంది : అసిస్టెంట్ కమిషనర్

భద్రాచలం, ప్రభాతవార్త


ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

మంగళవారం 24, సెప్టెంబర్ 2024 16 పేజీలు


నీవు తలనీలాలు సమర్పించుకున్నావా..? ఏజెన్సీలో ఏ ఇద్దరు వ్యాపారులు కలుసుకున్నా ఇదే మాట... గోవా బ్యాచ్‌లో నీవు కూడా ఉన్నావటగా ఇది కొందరు అధికారుల కోడ్ భాష. మొత్తంగా కాని "పెళ్లికి కట్నాలు" శీర్షికన సోమవారం వార్త దినపత్రికలో ప్రచురితమైన కథనం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఇసుక క్వారీల పేరుతో రూ.7కోట్లకు పైగా వసూళ్లకు పాల్పడిన ఆ సంఘ నాయకుడు చేతులెత్తేయడంతో చిన్నబోవడం బాధితుల వంతయింది. ఈ ఇసుక ర్యాంపుల వ్యవహారంలో రూ.50లక్షలు పోగొట్టుకున్న ఆ ఇద్దరు ఖాకీల వ్యవహారం ప్రస్తుతం ముందు నుయ్యి.. వెనుక గొయ్యి అన్న చందంగా మారింది. డబ్బులు పోయింది గాక ఉద్యోగాలకు కూడా ఎసరు వచ్చే పరిస్థితులు ఏర్పడినట్లు తెలుస్తోంది. కాగా ఇసుక ర్యాంపుల పేరుతో ఆ నాయకుడి చేతిలో మోసపోయిన బాధితుల సంఖ్య ఇంతకు రెండింతలు ఉన్నట్లు ప్రచారం జరుగుతుండటం ఆందోళన కలిగిస్తోంది.

కొత్తగూడెం, ప్రభాతవార్త:

# క్షవరమే..

## ర్యాంపూ లేదు... డంపూ లేదు

అనుకున్నంతా అయింది. వార్త కథనం అక్షర సత్యమని తేలిపోయింది. ఇసుక ర్యాంపుల పేరుతో రూ.7కోట్లకు పైగా వసూళ్లకు పాల్పడిన ఓ సంఘ నాయకుడి బాధితుల సంఖ్య మరింత పెరిగే అవకాశం కనిపిస్తోంది. నిన్నటి వరకూ తమకు ఇసుక ర్యాంపు వస్తుందని ఎన్ని కలలు కన్న బాధితులు ఇదంతా ఉత్తిదేనని తేలడంతో భావురుమంటున్నారు. ఈ వ్యవహారాన్ని వార్త దినపత్రిక వెలుగులోకి తీసుకురావడంతో అసలు విషయం తెలుసుకున్న బాధితులు సదరు నాయకుడిని నిలదీసే ప్రయత్నాల్లో ఉండగా ఆయన చల్లగా జారుకున్నట్లు తెలుస్తోంది. కాగా భాదితుల సంఖ్య రెండింతలుగా ఉన్నట్లుగా తెలుస్తుండగా వారిలో కొందరు



చేతులెత్తేసిన చిటికెల మేస్త్రి

రూ.7కోట్లు విడిచిన

ముల్లేనంటున్న బాధితులు

కక్కలేక మింగలేక

కలవరంలో ఆ ఇద్దరు ఖాకీలు

వార్త కథనంతో వెలుగు చూసిన

చీకటి స్నేహాలు

శాఖాపరమైన విచారణతో

వేటుపడే అవకాశాలు..?

2వ పేజీలో...



## భద్రాద్రి లడ్డూ నాణ్యతపై పరీక్షలు



2 లో..

-ఫుడ్‌సేఫ్టీ అధికారులు పరిశీలన చేయాలని లేఖ రాసిన ఈవో

-ప్రసాదాలకు వినియోగించే సరుకుల శాంపిల్స్‌ను సేకరించిన ఫుడ్‌సేఫ్టీ అధికారులు

-పరీక్షల అనంతరం వచ్చే ఫలితంపై సర్వత్రా ఉత్కంఠ

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :

తెలుగు రాష్ట్రాల ప్రజలే కాకుండా దేశ నలుమూలల ప్రజలు ఆరాధ్య దైవంగా కొలిచే శ్రీతిరుమల తిరుపతి వేంకటేశ్వరుని లడ్డూ ప్రసాదం తయారీలో వినియోగిస్తున్న నెయ్యిపై సాక్షాత్తు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేసిన ఆరోపణలతో తీవ్ర సంచలనంగా మారింది. ఈ నేపథ్యంలో దక్షిణ అయోధ్యగా బాసిల్లుతున్న భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి లడ్డూ ప్రసాదం నాణ్యతపై పలువురు అనుమానాలు వ్యక్తం చేశారు. భద్రాచలం దేవస్థాన ప్రసాదాల తయారీకు



9 లో..

# సంక్రాంతి లోపు.. సన్నబియ్యం

నేలకొండపల్లి, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త : వచ్చే అక్టోబర్ 2వ తేదీ నుంచి రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలకు స్మార్టుకార్డులు ఇవ్వనున్నట్లు రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచారశాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. సంక్రాంతి లోపు స్మార్ట్‌కార్డు ఉన్న వారందరికి సన్నబియ్యం ఇవ్వనున్నట్లు ఆయన చెప్పారు. ప్రతిపక్ష పార్టీల ఆటలను కట్టించే దాంట్లో వెనకడుగు వేయబోమని ఆయన తీవ్రంగా హెచ్చరించారు.

అక్టోబర్ 2నుంచి ప్రజలందరికీ స్మార్ట్‌కార్డులు

ప్రతిపక్ష పార్టీల ఆటలు కట్టించేందుకు వెనకుడుగు వేయం

మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

రాష్ట్రంలో అన్ని వ్యవసాయ మార్కెట్‌లను ఆధునీకరణ చేస్తా-మంత్రి తుమ్మల

## అబూజ్మద్‌లో భారీ ఎన్‌కౌంటర్

ముగ్గురు మావోయిస్టులు మృతి



16 లో..

# క్షవరమే...

(మొదటి పేజీ తరువాయి..)

చిరు వ్యాపారులు, సామాన్య ఉద్యోగులు కూడా ఉన్నట్లు తేలింది. ప్రస్తుతం ఆ నాయకుడి నుండి ఒక్క రూపాయి కూడా తిరిగి వచ్చే అవకాశాలు లేకపోవడంతో పోలీసును ఆశ్రయించే ఉద్దేశ్యంతో భాదితులు ఉన్నారు. అయితే ఈ వ్యవహారంలో ఇద్దరు పోలీసు అధికారులు కూడా ఉన్నట్లు తేలడంతో వాళ్లే మోసపోతే ఇక తమకెక్కడ న్యాయం జరుగుతుందన్న ఆందోళన భాదితుల్లో వ్యక్తమవుతోంది. అదలా ఉండగా సదరు సంఘ నాయకులతో సన్నిహిత సంబంధాలు కలిగిన ఈ ఇద్దరు పోలీస్ అధికారులు రూ.50లక్షల వరకు ఇసుక ర్యాంపుల విషయంలో పెట్టుబడి పెట్టినట్లు తెలుస్తుండటంతో ఈ వ్యవహారంపై జిల్లా పోలీస్‌బాస్ సీరియస్‌గా ఉన్నట్లు తెలుస్తోంది. ఈ వ్యవహారంలో ఒక సిఐతో పాటు మరో ఎస్ఐ ప్రమేయంపై నిఘా వర్గాల ద్వారా సమాచారం సేకరించినట్లు సమాచారం. విచారణ అనంతరం చర్యలు తీసుకునే అవకాశాలు కూడా స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఈ వ్యవహారంలో ఎస్ఐ ఎవరన్నది అధికారులు ఇప్పటికే గుర్తించగా సిఐ విషయంలో మాత్రం ఆరా తీస్తున్నట్లు తెలుస్తోంది. ప్రభుత్వ కేటాయింపులు లేని ర్యాంపుకు వెళ్లి సదరు ఎస్ఐ పూజలో పాల్గొన్నట్లు కూడా తేలడంతో ఆయన ఎవరన్నది గుర్తించడం సులువైనట్లు సమాచారం.

అదలా ఉండగా అదిగో ర్యాంపు, రేపే పూజ అంటూ ఇన్నాళ్ళూ నమ్మిస్తూ వచ్చిన సదరు నాయకుడు సోమవారం ఉదయం నుండి అజ్ఞాతంలోకి వెళ్లిపోవడంతో భాదితుల్లో మరింత ఆందోళన పెరిగిపోతుంది. ఒకరిద్దరికి ఫోన్ ద్వారా అందుబాటులోకి వచ్చిన ఆ నేత ఇప్పుడేం చేద్దాంమని ఎదురు ప్రశ్నలు వేయడంతో వీరే కంగుతిన్నట్లు తెలుస్తోంది. సదరు నాయకుడిని నమ్మి నిండా మునిగామని గుర్తించి భాదితులు నేడోరేపో అతనిపై పోలీసులకు ఫిర్యాదు చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. భారీ స్థాయిలో పెట్టుబడులు పెట్టిన వారిలో ఇద్దరు ప్రభుత్వ అధికారులు, ఇద్దరు పోలీసులు, 10 మంది వ్యాపారులు ఉండగా రూ.5లక్షలలోపు ముట్ట జెప్పుకున్న భాదితులు 50 మంది వరకు ఉన్నట్లు సమాచారం. అయితే ప్రస్తుతం భారీ పెట్టుబడులు పెట్టిన వారు ఇన్‌కంటాక్స్ ఇబ్బందుల వల్ల మౌనం దాల్చుతున్నట్లు తెలుస్తుండగా మిగిలిన వారు పోలీసులను ఆశ్రయించే అవకాశాలు కనిపిస్తున్నాయి.

# కలెక్టర్ సార్... మాకు ఇదేం శిక్ష

**దగాకోరు ముసుగులో అమాయకులు బలి...**

**నాగయ్య అనే వ్యక్తి నిట్ట నిలువున ముంచినాడు**

**దళిత బంధు ద్వారా వచ్చిన హార్వేస్టర్ ను మాకు ఇవ్వటం లేదు**

**బతకమని ప్రభుత్వం ఇస్తే బతుకే భారం చేశాడు**

**రెండు సంవత్సరాల గడిచిన హార్వేస్టర్ ను ఇవ్వకుండా వాడుకుంటున్నాడు**

**రెండు సంవత్సరాల వ్యవదిలో రూపాయి ఇవ్వకుండా లక్షల్లో జేబులు నింపుకున్నాడు**

**మా హార్వేస్టర్ మాకు ఇప్పించండి అంటూ లబ్ధిదారులు ఆవేదన**

**చోద్యం చూస్తున్న ఉన్నతాధికారులు**



చింతకాని, ప్రభాతవార్త

దళితులు ఉన్నత స్థాయికి ఎదగాలని స్వశక్తితో అభివృద్ధి చెందాలని ఆనాటి టిఆర్ఎస్ ప్రభుత్వం చింతకాని మండలాన్ని పైలేట్ ప్రాజెక్ట్ గా తీసుకొని దళిత బందు పథకాన్ని ప్రవేశపెట్టి ఒక్కొక్క లబ్ధిదారునికి 10 లక్షల రూపాయలు విలువ కలిగిన యూనిట్లు ను మంజూరు చేసిన సంగతి తెలిసిందే ఈ క్రమంలోనే మండల పరిధిలోని సీతం పేట గ్రామానికి చెందిన నారపోగు నాగయ్య నారపోగు తిరపమ్మ నా పనితి ఆశీర్వాదం పనితి మరియమ్మల పలువురు పొత్తులో హార్వెస్టర్ కారును తీసుకోవడం జరిగింది ఇలా తీసుకున్న హార్వెస్టర్ యూనిట్ ను నలుగురు సమన్యాయం చేసుకుంటూ దాని ద్వారా ఆర్థిక అభివృద్ధి చెందాలి కానీ అలా ఏమి జరగటం లేదు ఏకంగా నలుగురిలో ఒక్కడైనా నారపోగు నాగయ్య అనే వ్యక్తి మాత్రమే రెండు సంవత్సరాల నుంచి హార్వెస్టర్ ను, కారును, రెండిటిని అతనే తిప్పుకుంటూ తద్వారాచ్చినటువంటి డబ్బులను ఆయనే ఉంచుకుంటున్నాడని... కనీసం మాకు లెక్కలు చెప్పకుండా వచ్చిన డబ్బుల్లో వాటా ఇవ్వకుండా మొత్తం తానే ఉంచుకుంటూ కారు నాదే హార్వెస్టర్ నాదే మీకు ఇచ్చేది లేదంటూ హుకుం జారీ చేసి మాపై దాడి చేయటానికి సిద్ధపడుతున్న పరిస్థితి నెలకొందని వచ్చిన హార్వెస్టర్‌ను కనీసం ఉపయోగించుకోలే నటువంటి దౌర్భాగ్య పరిస్థితుల్లో మమ్మల్ని ఉంచుతున్నాడని ఇష్టానుసారంగా అతనే తిప్పుకుంటూ మా చేతిలో చిల్లు గవ్వకూడా ఇవ్వకుండా లక్షల్లో సంపాదించుకుంటూ మమ్మల్ని మోసం చేస్తున్నాడని అబ్ధిదారులు లబోదిబోమంటున్న వ్యవహారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది మండల పరిధిలోని సీతం పేట గ్రామానికి చెందిన నారపోగు నాగయ్య, నారపోగు తిరుపతమ్మ, పనితీ ఆశీర్వాదం, పనితి మరియమ్మ అనే నలుగురు కలిని దళత బంధు హార్వెస్టర్ కారు మంజూరు అయింది దళిత బంధు నిబంధనల ప్రకారం దళిత బంధువు ద్వారా వచ్చిన యూనిట్ ను అందరు కలిసి దానిని వినియోగించుకొని తద్వారా వచ్చే డబ్బులతో అభివృద్ధి చెందాలి అదే విధంగా కారును కూడా సద్వినియోగం చేసుకోవాలి కాని దానికి విరుద్ధంగా ఆ నలుగురిలో ఒకడైన నారపోగు నాగయ్య అనే వ్యక్తి మాత్రమే రెండు సంవత్సరాల నుంచి హార్వెస్టర్ను కారును వాడుకుంటూ తద్వారా వచ్చే డబ్బులను తానే సొంతంగా ఉంచుకుంటున్నాడని మాకు పైసా ఇవ్వకుండా లక్షల రూపాయలు మింగుతున్నాడని మిగిలిన ముగ్గురు లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఇదేమిటని మా వాటాకు వచ్చిన డబ్బుల్ని మాకు ఇవ్వమని సదర వ్యక్తి నారపోగు నాగయ్య ను అడుగుతుంటే డబ్బులు ఇవ్వకపోగా పొంతనలేని సమాధానాలు చెప్పి మాపై దాడి చేయడానికి పూనుకుంటున్నాడని వారు వాపోతున్నారు ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి మా యూనిట్ మాకు ఇప్పించాలని మా పేదల బతుకులు వెలుగులు నింపాలని వారు కోరుతున్నారు... రెండు సంవత్సరాల అయినా హార్వెస్టర్ ను ఇవ్వలేదు నారపోగు తిరుపతమ్మ సీతంపేట రెండు సంవత్సరాలనుంచి దళిత బంధువు ద్వారా వచ్చిన హార్వెస్టర్ ను, కారు ను నారపోగు నాగయ్య అనే వ్యక్తి వాడుకొని తద్వారా వచ్చే డబ్బులలో నాకు చిల్లు గవ్వ కూడా ఇవ్వకుండా తానే ఉంచుకొన్నడని, కనీసం హార్వెస్టర్ ను ఇవ్వమన్న ఇవ్వటం లేదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి మాకు ఇప్పించాలని కోరుతున్నారు. నిట్ట నిలువునా మోసం చేశాడు... పనీతి ఆశీర్వాదం... సీతంపేట మా అందరి పోత్తులు దళిత బంధువు ద్వారా మంజూరైన హార్వెస్టర్, కారు, నుంచి వచ్చే పైసలు సంవత్సరాల నుంచి తిప్పుకుంటూ తద్వారా వచ్చేలక్షలు ఉంచుకొని మాకు రూపాయి ఇవ్వకుండా మమ్మల్ని మిట్ట నిలువునామోసం చేశాడని ఆయన తెలిపారు.. అధికారులు స్పందించిమాకు మా యూనిట్ ఇప్పించి మా కుటుంబంలో వెలుగు నింపాలని వారు కోరారు.

## ఆగని గంజాయి అక్రమ రవాణా

భద్రాచలం, ప్రభాతవార్త

ఎంత కట్టడి చేసినా గంజాయి అక్రమ రవాణా మాత్రం ఆగడం లేదు. తాజాగా ఒడిస్సా నుండి హైదరాబాద్, ముంబై పట్టణాలకు అక్రమంగా తరలిస్తున్న సుమారు రూ.2కోట్ల విలువ చేసే 300 కేజీల గంజాయిని ఎక్సైజ్ అధికారులు వేరు వేరు చోట్ల సోమవారం పట్టుకున్నారు. భద్రాచలం పట్టణంలో వాహనాలు తనిఖీ చేస్తున్న క్రమంలో కారులో గంజాయిని గుర్తించి, కారుతో పాటు గంజాయిని స్వాధీనం చేసుకుని అరెస్టు చేసినట్లు తెలిసింది. అలాగే గంజాయిని తరలిస్తున్నారనే విశ్వసనీయ సమాచారంతో బూర్గంపాడు వద్ద మరొక వాహనంలో తరలిస్తున్న గంజాయిని ఎక్సైజ్ అధికారులు పట్టుకున్నారు. ఈ రెండు ఘటనలలో సుమారు రూ.రెండు కోట్ల విలువ గల 300 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. కాగా ఇంత భారీ మొత్తంలో గంజాయిని తరలించడం వెనక ఇంకా చాలా మంది ప్రమేయం ఉందని అధికారుల విచారణలో తేలడంతో వారి కోసం గాలింపు చర్యలు చేపట్టినట్లు తెలిసింది. జిల్లా ఉన్నతాధికారులు భద్రాచలం కేంద్రంగా ఉండి అసలైన నిందితులను వేటాడే పనిలో ఉన్నారు.

**ఇంకా నలుగురు నిందితులు పట్టుబడాల్సి ఉంది : అసిస్టెంట్ కమిషనర్**

గంజాయి పట్టుకున్న విషయంపై అసిస్టెంట్ కమిషనర్‌ను వివరణ కోరగా... ఇంకా నలుగురు నిందితులు పట్టుబడాల్సి ఉందని, మంగళవారం ఉదయం పూర్తి సమాచారం తెలియజేస్తామని తెలిపారు.

## భద్రాద్రి లడ్డూ నాణ్యతపై పరీక్షలు

(మొదటి పేజీ తరువాయి..)





గత 16 యేండ్ల పాటు కరీంనగర్ డెయిరీ నుంచి నెయ్యి సరఫరా చేయగా ఇటీవల అంతకంటే తక్కువ ధరకు నెయ్యిని సరఫరా చే ేసందంకం జంగారెడ్డిగూడెంలోని రైతు డెయిరీ ముందుకు రావడంతో ఆగష్టు నుంచి ఆ నెయ్యినే వినియోగిస్తున్నట్లు సమాచారం. వస్తున్న అనుమానాల దృష్ట్యా దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవి ప్రసాదాల తయారీకి వినియోగించే సరుకులను పరిశీలించాల్సిందిగా ఆదివారం ఆహార భద్రత అధికారి (ఫుడ్‌సేఫ్టీ ఇన్స్‌పెక్టర్)కు అధికారికంగా లేఖ రాసారు. దీంతో స్పందించిన అధికారులు సోమవారం సాయంత్రం భద్రాచలం దేవస్థానంకు చేరుకుని లడ్డూ తయారీ కేంద్రాన్ని సందర్శించారు. లడ్డూ, చక్కెర పొంగలి, పులిహోర తదితర ప్రసాదాల తయారీకు వినియోగించే సరుకుల శాంపిల్స్‌ను సేకరించి ల్యాబ్‌లో పరీక్షించేందుకు తీసుకుని వెళ్ళారు. దీంతో ల్యాబ్‌లలో పరీక్షించిన అనంతరం ఫలితం ఏమని వస్తుందోనని ఇటు రామభక్తులు, ప్రజలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

## ఇంజనీరింగ్ కళాశాలలో వ్యక్తిగత అవగాహన సదస్సు

**ఖమ్మం, విద్యావిభాగం, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త:**

పాలేరు జెఎన్‌టియుహెచ్ ఇంజనీరింగ్ కళాశాలలో వ్యక్తిగత అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ కె.వెంకటేశ్వరరావు రిజిస్ట్రార్ జెఎన్‌టియుహెచ్ ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థుల జీవన ప్రగతికి అవసరమైన, ప్రయోజకరమైన విషయాలను ఈ సదస్సు ద్వారా విద్యార్థులకు వ్యక్తిగత అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వి.వెంకటేశ్వరరెడ్డి, బిఐసిఎస్ డైరెక్టర్ అండ్ చీఫ్ ఇంజనీర్ జెఎన్‌టియు డాక్టర్ బి.రవీంద్రారెడ్డి, ప్రొఫెసర్ డైరెక్టర్ ఆటోన్యూమోస్ కాలేజ్స్, జెఎన్‌టియుహెచ్ నోడల్ ఆఫీసర్, డాక్టర్ డి.రమేష్, ప్రొఫెసర్ సిఎస్ఈ, ప్రిన్సిపల్ జెఎన్‌టియుహెచ్ యుసిఈ పాలేరు కళాశాల అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ప్రజావాణికి 159 దరఖాస్తులు

ప్రభాతవార్త, సూర్యాపేట :

ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసమే ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. సోమవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాలకు చెందిన 149 మంది దరఖాస్తు చేసుకున్నారని కలెక్టర్ తెలిపారు. ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. భూసమస్యలకు 45, తాసిల్దార్లకు 16, ఆర్డీవో 7 దరఖాస్తులు, మున్సిపల్ కమిషనర్లకు 7 దరఖఖాస్తులు, జిల్లావ్యవసాయ శాఖ అధికారికి 11 దరఖాస్తులు, జిల్లా పంచాయతీరాజ్ అధికారికి 12 దరఖాస్తులు, పీడీ మెప్మా 8 దరఖాస్తులు, ఇతర శాఖలకు 43 దరఖాస్తులు వచ్చాయని కలెక్టర్ తెలిపారు. సంబంధించిన అధికారులు దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించి త్వరగా పరిష్కరించాలని సూచించారు. వచ్చేనెల 3.10.2024 నుండి 9.10.2024 తారీఖు వరకు జరగనున్న ఓపెన్ స్కూల్ 10వ తరగతి, ఇంటర్మీడియల్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లాలో మొత్తం 355 మంది విద్యార్థులు పరీక్షలు హాజరవుతున్నారని కలెక్టర్ తెలిపారు.

# గర్భిణీలు పౌష్టికాహారం తీసుకొని ఆరోగ్యవంతమైన బిడ్డకు జన్మనివ్వాలి

కొత్తగూడెం ఎడ్యుకేషన్, - ప్రభాతవార్త:

గర్భిణీలు పౌష్టికాహారం తీసుకొని ఆరోగ్యవంతమైన బిడ్డకు జన్మనివ్వాలని ఐసీడీఎస్ సీడీపీవో విజయకుమారి అన్నారు. సీతంపేటబంజర్ సెక్టార్ పరిధిలోని గరీబ్‌పేట రైతువేదికలో సోమవారం పోషణ్ మాసోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణీలకు సామూహిక సీమంతాలు, ఆరు నెలల్లోపు పిల్లలకు అన్నప్రాసన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సీడీపీవో మాట్లాడుతూ... అంగన్‌వాడీ టీచర్లు తమ పరిధిలో బాల్య వివాహాలు జరగకుండా చూడాలని, కిషోర బాలికలకు పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు. 18 సంవత్సరాలు నిండిన బాలికలకు, 21 సంవత్సరాలు నిండిన పురుషులకు వివాహం జరిపించాలని అన్నారు. అక్రమ దత్తత చట్టవిరుద్ధమని, ఎవరైనా అక్రమ



దత్తత తీసుకుంటే వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. అదే విధంగా బాల్య వివాహాలు జరిగితే ఐసీడీఎస్ టోల్‌ఫ్రీ నంబర్ 1098కి సమాచారం అందించాలని, ఒకవేళ ఎవరికీ తెలియకుండా వివాహం జరిపిస్తే అలాంటి వివాహాన్ని రద్దు చేసి బాలికలను తమ సంరక్షణలో ఉంచి చదివించడం జరుగుతుందని అన్నారు. ప్రస్తుత సమాజంలో సోషల్ మీడియా ప్రభావం ఎక్కువగా పడుతోందని, ఎవరైనా బాలికలను వేదింపులకు గురిస్తే తమకు సమాచారం ఇవ్వాలని సూచించారు. బాలింతలు,



గర్భిణీలు అన్ని పోషకాలు కలిగిన ఆహారాన్ని తీసుకోవాలని, అంగన్‌వాడీ కేంద్రాల్లో అందించే ఆహారం వారికి మరింత బలాన్ని ఇస్తుందన్నారు. పోషకాలు కలిగిన ఆహారం తీసుకుంటే మంచి బిడ్డకు జన్మనిస్తారన్నారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీలు ప్రదర్శించిన ఫుడ్ స్టాల్‌ను వారు తిలకించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ రమణ, చైల్డ్ ఆఫీసర్ భారతి, అంగన్‌వాడీ టీచర్లు శారద, నిర్మల, కళావతి, తేజావత్ రుక్మిణి తదితరులు పాల్గొన్నారు.

# బిల్లుపాడు రెవెన్యూలో 33 క్వింటాళ్ళ బియ్యం సేకరణ

## - క్యాంప్ ఆఫీస్‌కు తరలించిన బియ్యం

తల్లాడ, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త

స్థానిక ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ పిలుపు మేరకు మున్నూరు వరద బాధితులను ఆదుకోవడం కోసం బిల్లుపాడు రెవెన్యూ పరిధిలో 33 క్వింటాళ్ళ బియ్యం సేకరించి సోమవారం సత్తుపల్లిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయానికి తరలించేందుకు అందజేశారు. బిల్లుపాడు, కొత్త వెంకటగిరి, రామచంద్రాపురం గ్రామాల ప్రజలు 30 క్వింటాళ్ళ బియ్యం సేకరించగా దివంగత



కాంగ్రెస్ నాయకులు జక్కంపూడి కృష్ణమూర్తి, ప్రేమలతల జ్ఞాపకార్ధం 3 క్వింటాళ్ళు బియ్యాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సేకరించిన బియ్యాన్ని సోమవారం సత్తుపల్లి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో దయానంద్‌కు అందజేశారు. దివంగత జక్కంపూడి తనయుడు



కిషోర్ బియ్యం సేకరించే కార్యక్రమంలో ప్రధాన భూమిక పోషించారు. ఈ కార్యక్రమంలో దీవెల కృష్ణయ్య, జక్కంపూడి శేఖర్, సామినేని రామప్పారావు, కులవాల శ్రీను, రాందాసు, జక్కంపూడి రమేష్, డాక్టర్ రామకృష్ణ, రాయల లక్ష్మయ్య, ఇంజం వెంకటయ్య పాల్గొన్నారు.

## ఆగి ఉన్న లారీలో 300 లీటర్‌ల డీజిల్ చోరీ

నేలకొండపల్లి, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త:

పైనంపల్లి గ్రామం వద్ద నేషనల్ హైవే పైన గల టోల్‌గేట్ సమీపంలో ఆగి ఉన్న లారీ ట్యాంక్ లోని సుమారు 300 లీటర్ డీజిల్ సోమవారం తెల్లవారు జామున కొందరు గుర్తు తెలియని దొంగలు చోరీ చేసి పరారైనట్లు లారీ డ్రైవర్ గుర్తించాడు. సూర్యాపేట జిల్లా హుజర్‌నగర్ నుంచి వైజాగ్ వెళ్తున్న లారీ ఆదివారం రాత్రి పైనంపల్లి వద్ద గల టోల్‌గేట్ సమీపంలో ఆపి నిద్రించగా ఈ చోరీ జరిగినట్లు తెలుస్తో ంది.

## తల్లాడలో బిజేపి సభ్యత్వ నమోదు



తల్లాడ, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త

మండల కేంద్రమైన తల్లాడలో సోమవారం బిజేపి సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. మండల అధ్యక్షుడు ఆపతి వెంకట రామారావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా సభ్యత్వ ప్రముఖ్ ఎడ్లా అశోక్‌రెడ్డి, జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ, జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు చావా కిరణ్, నియోజకవర్గ కన్వీనర్ భాస్కర్ల వీరంరాజు, జిల్లా కార్యదర్శి మున్నా మిశ్రా, మండల ప్రధాన కార్యదర్శి గాదె కృష్ణారావు, కార్యదర్శి రాయల రమేష్, మండల ఉపాధ్యక్షులు సంగీతం సాయిచంద్, ఓబిసి మోర్చా అధ్యక్షులు వాడవల్లి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## వరద బాధితులకు దుప్పట్లు పంపిణీ

కామేపల్లి, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త:

కామేపల్లి మండలం ముచ్చర్ల మాజీ సర్పంచ్ జాటోత్ జోయ్ లూసీ మంచి మనసుతో ఖమ్మం రూరల్ కాలవ ఒడ్డులో వరద బాధితులకు కప్పుకొనుటకు బెడ్ షీట్లును,మహిళలకు చీరలను సోమవారం అందించి దాతృత్వమును చాటుకున్నారు.దీంతో కాలవ ఒడ్డులో ఉన్న ప్రజలు మాజీ సర్పంచ్ జాటోత్ జోయ్ లూసీ కి కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రారంభమైన స్కూల్ జోన్ గేమ్స్ - పాల్గొన్న ఎమ్మెల్యే కూనంనేని




రుద్రంపూర్, సెప్టెంబర్ 23 - ప్రభాతవార్త:

రుద్రంపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 68వ స్కూల్



జోనల్ గేమ్స్ ప్రారంభించుకున్నారు. హెచ్‌ఎం బాలాజీ అధ్యక్షతన నిర్వహించిన పోటీలను ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, డీఎస్పీ రెహమాన్‌లు పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పిల్లలు సంతోషంగా ఆడుతూ అదే సంతోషంగా పాడుతూ అదే సంతోషంగా చదువుకోవాలని అన్నారు. తద్వారా ఊరికి రాష్ట్రానికి, తల్లిదండ్రులకు మంచిపేరు తేవాలని ప్రసంగించారు. తొలిరోజు కబడ్డీ, వాలీబాల్ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐదు మండలాలకు చెందిన పీఈటీలు, హెచ్‌ఎంలు, రుద్రంపూర్ స్థానిక నాయకులు పాల్గొన్నారు. దాతల సాయంతో విద్యార్థులకు భోజన వసతి కల్పించారు.

# నేరాలు-దారుణాలు

## యాక్సిడెంట్‌లో వ్యక్తి మృతి





వైరా, సెప్టెంబర్23,ప్రభాతవార్త:

వైరా మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్ సమీపంలో ఆగి ఉన్న లారీని కోళ్ళ వ్యాను ఢీకొట్టడంతో తమ్మిశెట్టి గోపి(20) మృతి చెందాడు. ప్రమాదంలో మరో వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. తల్లాడ నుండి కోళ్లను ఖమ్మంలో దిగుమతి చేసి తెల్లవారుజామున నాలుగు గంటల సమయంలో తల్లాడ వైపు వెళుతుండగా వైరా పోలీస్‌స్టేషన్ ఎదురుగా రోడ్డు ప్రక్కన నిలిపిన లారీని అతివేగంగా వచ్చిన కోళ్ల వ్యాను ఢీకొనడంతో వ్యాను ముందుగా నుజ్జునుజ్జు కావడంతో క్లీనర్ గోపి వ్యాను లోపల ఇరుక్కుపోవడంతో అతి కష్టం మీద స్థానికులు, పోలీసులు బయటికి తీశారు. అప్పటికే వ్యాన్ క్లీనర్ గోపి తీవ్ర గాయాలకు గురై అక్కడికక్కడే మృతి చెందాడు. వ్యాను డ్రైవర్‌కు తీవ్ర గాయాలుకావడంతో ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ప్రమాదంలో మృతి చెందిన గాయపడ్డ వ్యక్తులను తల్లాడకి చెందిన వ్యక్తులుగా గుర్తించారు. సంఘటనా స్థలానికి చేరుకున్న ఎస్సై భాగ్యరాజు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## మాజీ సర్పంచ్ భర్తను కొట్టి చంపిన గొత్తికోయలు.?

లక్ష్మీదేవిపల్లి, సెప్టెంబర్ 23 - ప్రభాతవార్త:



మండలంలోని గంద్రబంధం గ్రామంలో నివాసం ఉంటున్న ఉమ్మడి గ్రామ పంచాయతీ బంగారు చెలకకు సర్పంచ్‌గా పనిచేసిన మాజీ సర్పంచ్ తాటి రాధ భర్త తాటి వెంకటేశ్వర్లు (50) సోమవారం గొత్తికోయలు కొట్టి చంపినట్లు కుటుంబ సభ్యులతో పాటు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. వివరాలిలా ఉన్నాయి... పొలాల్లో కోతుల బెడద ఎక్కువగా ఉండటంతో రోజు వెంకటేశ్వర్లు ఉదయం ఏడు గంటలకే కుక్కను తీసుకొని గొత్తికోయ గుంపు మీదుగా తన పొలానికి వెళ్లి కుక్కను వదిలేసి మళ్లీ తిరిగి వెంటనే ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు పొలం దగ్గర వెళ్లి చూశారు. అక్కడ కూడా లేకపోవడంతో గొత్తికోయకు సంబంధించిన కొందరు వెంకటేశ్వర్లు మా గుంపులోనే చనిపోయి ఉన్నాడని కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు. వెంకటేశ్వర్లు మృతి చెంది ఉండటంతో కుటుంబ సభ్యులు ఆందోళన దిగారు. వెంకటేశ్వర్లు గొత్తి కోయలే కొట్టి చంపారని ఆరోపిస్తూ గొత్తికోయలు గ్రామస్తులు గొడవకు దిగారు. తల, నుదిటిపై బలంగా కొట్టినట్లు ఉందని కుటుంబ సభ్యులు ఆరోపించారు. ఈ సంఘటనపై లక్ష్మీదేవిపల్లి పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇచ్చారు. పోలీసులు అక్కడికి చేరుకొని విచారణ చేపట్టారు. మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించేందుకు తరలించాలని స్థానికులకు సమాచారం ఇచ్చారు. వెంకటేశ్వర్లు మృతికి కారణాలను అన్ని కోణాల్లో దర్యాప్తు చేయాలని కోరారు. మృతుడు వెంకటేశ్వర్లుకి భార్య రాధతో పాటు ఇద్దరు కుమారులు ఉన్నారు.

## మణుగూరులో రైస్‌మిల్లు సీజ్

మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 23 :

మణుగూరు పట్టణ కేంద్రంలోని శివలింగాపురంలో శ్రీవెంకటేశ్వర స్వామి రైస్



వి ం ల ల్ల న ం హైదరాబాద్ పౌర సరఫరాల శాఖ టాస్క్ ఫోర్స్, కస్టమ్స్ అధికారులు సోమవారం సీజ్ చేసి రైస్‌మిల్లు యజమానిపై కేసునమోదుచేశారు. రైస్‌మిల్లు యజమాని రూ.4కోట్ల విలువచేసే సీఎంఆర్ ధాన్యం అమ్ముకున్నారన్న నెపంతో రైస్‌మిల్లు యజమానిపై కేసునమోదుచేసి మిల్లును సీజ్‌చేసినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మణుగూరు తహశీల్దార్ వి.రాఘవరెడ్డి, సివిల్‌సప్లై డీటీ శివకుమార్, టాస్క్‌ఫోర్స్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోను రాణించాలి

**-అమ్మ ఆదర్శ పాఠశాలలతో అభివృద్ధి**

**-రాష్ట్రీయ రహదారి మరమ్మత్తులకు ఆదేశం**

**-ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు**

బూర్గంపహాడ్, ప్రభాతవార్త

విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోను రాణించాలని పినపాక నియోజకవర్గ శాసనసభ్యుడు పాయం వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని బాలుర ప్రభుత్వ ఆవరణలో 68వ ఎస్ఎఫ్ జోనల్ స్థాయి క్రీడా పోటీల ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరయ్యారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, జోనల్ క్రీడల కన్వీనర్ రవిలాదేవి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ .. పాల్వంచ, బూర్గంపహాడ్, ములకలపల్లి మండలాల నుంచి హాజరైన విద్యార్థులు జోనల్ స్థాయిలో రాణించి తమ ప్రతిభను చాటాలన్నారు. ప్రజాపాలన ప్రభుత్వంలో అమ్మ ఆదర్శ పాఠశాలల అభివృద్ధి చేశామని గుర్తు చేశారు. క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని, చదువుతో పాటు క్రీడలు,క్రమశిక్షణను నేర్పిస్తాయని తెలిపారు. ఉపాధ్యాయులు తమ కుటుంబం సభ్యులలో ఒకరిగా విద్యార్థులను భావించి వారి అభివృద్ధికి బాటలు వేయాలని సూచించారు. విద్యార్థులు క్రీడలలో జోనల్ స్థాయిలో రాణించి జిల్లా స్థాయిలో అలా రాష్ట్ర స్థాయిలో సైతం తమ ప్రతిభను చాటాలన్నారు. స్థానిక ప్రభుత్వ పాఠశాలలో బెంచీలు, బీరువాలు, లైబ్రరీ



పుస్తకాలు, కుర్చీలు, విద్యార్థులకు భోజనం ప్లేట్లు అవసరం ఉన్నాయని ప్రధానోపాధ్యాయులు తెలిపినందున వాటిని ప్రభుత్వ నిధులతో త్వరలోనే సమకూరుస్తామని హామీ ఇచ్చారు. అనంతరం జోనల్ కన్వీనర్ రవిలాదేవి, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ చిన్నా, పీటీ, పీఈటీలు, శాలువాలు కప్పి మెమోంటో అందించి ఆయనను ఘనంగా సన్మానించారు. అనంతరం జోనల్ స్థాయి స్పోర్ట్స్ మీటింగ్ ప్రారంభించి వాలీబాల్ ప్రారంభం మ్యాచ్‌ను ప్రారంభించారు.

**-రాష్ట్రీయ రహదారులు మరమ్మత్తులకు ఆదేశం**

బూర్గంపహాడ్ మండల కేంద్రంలోని మిల్లు సెంటర్ నుంచి సారపాక వరకు రాష్ట్రీయ రహదారి అడుగుకో గుంత పడడంతో వాహనదారులు ఇబ్బందులను గుర్తించిన పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, ఆర్ అండ్ బీ శాఖ డీఏకు చరవాణి ద్వారా రెండు రోజులలో ఈ రహదారి మరమ్మత్తు చేయించాలని ఆదేశించారు. స్థానికులు ఈ విషయం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

**-హాస్పిటల్‌ను పరిశీలించిన ఎమ్మెల్యే పాయం**

మండల కేంద్రంలో ప్రభుత్వ వైద్యశాలను ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పరిశీలించారు. ఈ సందర్భంగా వైద్యశాల నందు రోగులకు సరిపడా మందులు ఉన్నాయా అని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. వైద్యశాలలో చికిత్స పొందుతున్న పలువురు రోగులను పరామర్శించారు. అనంతరం గత ప్రభుత్వం ప్రభుత్వ వైద్యశాల పునర్నిర్మాణానికి నిధులు మంజూరు కావడంతో వైద్యశాల పునఃనిర్మాణాన్ని ఇక్కడే చేపట్టాలని గత ప్రభుత్వం మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ శంకుస్థాపన చేశారు. కాగా నేడు నూతన వైద్యశాలను ఇదే మండలంలో వేరే ప్రాంతానికి తరలించాలని కొంతమంది నాయకులు చేస్తున్న ప్రయత్నాలను స్థానికులు ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఇప్పటి వరకు ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాల ప్రజలు ఈ వైద్యశాలకు వైద్యం నిమిత్తం వస్తుంటారని ఇరు రాష్ట్రాలకు సరిహద్దుగా ఉన్న ఈ వైద్యశాలను వేరే ప్రాంతానికి తరలించడం సబబు కాదని తెలిపారు. దీనికి ఆయన సానుకూలంగా స్పందించి ఇక్కడే నిర్మాణం చేపట్టడానికి సుముఖత వ్యక్తం చేశారు. దీంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ముజాహిద్, ఎంపీడీవో జమలారెడ్డి, ఏపీఎం నాగార్జున, కాంగ్రెస్ పార్టీ నాకులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## రూ.లక్షన్నర పలికిన లడ్డూపాట

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



భద్రాచలం పట్టణంలో పవర్‌బాయ్స్ ఆధ్వర్యంలో శ్రీవరసిద్ధి వినాయక అష్టమ నవరాత్రులు వైభవోపేతంగా సాగుతున్నాయి. కాగా సోమవారం సాయంత్రం నిమజ్జన కార్యక్రమంలో భాగంగా లడ్డూ వేలంపాటను నిర్వహించారు. రసవత్తరంగా సాగిన ఈ లడ్డూ వేలంపాటలో పట్టణానికి చెందిన అశోక్‌నగర్ కాలనీ చెందిన పిల్లి కళ్యాణ్ రూ.1,45,500లకు పాడుకున్నాడు. దీంతో భద్రాచలం పట్టణంలో అత్యధికంగా వేలం పాడుకున్న లడ్డూగా శ్రీవరసిద్ధి వినాయక లడ్డూ నిలిచింది. అనంతరం జరిగిన నిమజ్జన కార్యక్రమంలో కమిటీ సభ్యులు, పలువురు యువకులు ఉత్సాహంగా పాల్గొని డప్పుచప్పుళ్ళ నడుమ నృత్యాలు చేస్తూ విఘ్నేశ్వరుడిని సాగనంపారు.

## వడ్డె ఓబన్న జయంతిని ఘనంగా నిర్వహించాలి

**-ఎమ్మెల్యేను కలిసి వినతి ఇచ్చిన సంఘం నాయకులు**

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డె ఓబన్న జయంతిని జనవరి 11వ తేదీన అత్యంత ఘనంగా నిర్వహించాలని భద్రాచలం శాసనసభ్యుడు డా.తెల్లం వెంకట్రావును జాతీయ వడ్డెర సంఘం సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం ఇచ్చారు. ఓబన్న జయంతిని అధికారికంగా నిర్వహించేందుకు గత సంవత్సరంలోనే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం జీవో ఇచ్చినందుకు వడ్డెర్లు ఆజన్మాంతం రుణపడి ఉంటామన్నారు. భద్రాచలం డివిజన్‌లో ఓబన్న విగ్రహ ఏర్పాటుకు కృషి చేయాలని ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావును కోరారు. స్పందించిన ఎమ్మెల్యే ఓబన్న విగ్రహ ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో ఉమ్మడి ఖమ్మం జిల్లాల అధ్యక్షుడు తురకా లక్ష్మయ్య, భద్రాచలం డివిజన్ గౌరవ అధ్యక్షుడు గుంజాబాబు, డివిజన్ అధ్యక్షుడు గుంజా ఏడుకొండలు, డివిజన్ ఉపాధ్యక్షుడు వల్లెపు శ్రీను, సభ్యులు శివ తదితరులు పాల్గొన్నారు.

## లేబర్‌కోడ్‌లను రద్దు చేయాలి -సీఐటీయూ

చర్ల, ప్రభాతవార్త :

కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 23వ తేదీ రాష్ట్ర వ్యాప్తంగా లేబర్‌కోడ్ ప్రతులను దగ్ధం చేయాలని సీఐటీయూ పిలుపుమేరకు చర్లలో లేబర్ కోడ్ ప్రతులను సీఐటీయూ కార్యకర్తలు దగ్ధం చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు కే.బ్రహ్మచారి మాట్లాడుతూ .. కేంద్ర బీజేపీ ప్రభుత్వం కార్మిక హక్కులను కాలరాసే లేబర్ కోడ్‌లను 2021 సెప్టెంబర్ 23న పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన రోజును బ్లాక్ డే కార్మికులు భావించారని అన్నారు. లేబర్ కోడ్‌ల రద్దు కోసం కార్మికుల పోరాటాలను ఉధృతం చేయాలని కోరారు. లేబర్ కోడ్‌ల్, కార్మి హక్కులకు ఉరిత్రా అని పేర్కొన్నారు. సమస్యల పరిష్కారం కోసం ఐక్య పోరాటాల ద్వారా బీజేపీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక కార్పొరేట్ మతోన్మాద అనుకూల విధానాలను ప్రతిఘటించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీపీయం మండల కార్యదర్శి మచ్చా రామారావు, సీఐటీయూ నాయకులు విసాక్, కృపాల్ కాంతారావు, వెంకటేశ్వర్లు, నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఉస్మానియా యూనివర్సిటీలో జరిగే బహిరంగ సభను జయప్రదం చేయండి

చర్ల, ప్రభాతవార్త :



భారత విద్యార్థి ఉద్యమాలకు పిడిఎస్‌యూ దిక్సూచిలా నిలిచిందని, 50 యేళ్ళలో విద్యారంగ సమస్యలపై రాజీలేని పోరాటాలు నిర్వహిస్తూ, విద్యార్థుల హక్కుల కోసం శాస్త్రీయ విద్య సాధన సమసమాజ స్థాపనే ధ్యేయంగా పీడీఎస్‌యూ పోరాడిందని పీడీఎస్‌యూ భద్రాద్రికొత్తగూడెం జిల్లా కార్యదర్శి కాంపాటి పృధ్వీ, భద్రాచలం డివిజన్ కార్యదర్శి మునిగేలా శివప్రసాద్ తెలిపారు. సోమవారం చర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పీడీఎస్‌యూ 50 వసంతాలు స్వర్ణోత్సవాలను పురస్కరించుకుని పోస్టర్ ఆవిష్కరణ సదస్సు నిర్వహించడం జరిగింది. పీడీఎస్‌యూ 50వ వసంతాల సభను విద్యార్థులు తరలి రావాలని, ఈ నెల 30వ తేదీన ఉస్మానియా యూనివర్సిటీలో జరిగే బహిరంగ సభను జయప్రదం చేయండి అంటూ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పీడీఎస్‌యూ రమేష్, సురేష్; నరేందర్, రాంబాబు, రాంప్రసాద్, ప్రవళిక, శ్రీలత, సంగ్మీన్ తదితరులు పాల్గొన్నారు.

## జయహో గణేషా ..

చర్ల, ప్రభాతవార్త :



వరసిద్ధి వినాయకుడి శోభాయాత్ర సోమవారం ఘనంగా సాగింది. వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని పాత చర్ల బొజ్జ గణపయ్య 15 రాత్రులు అత్యంత పూజలందుకుని భాజా భజంత్రీలు, మేళతాళాల నడుమ నిమజ్జనానికి భారీ ఊరేగింపుతో తాలిపేరు నదికి బయలుదేరాడు. ఈ సందర్భంగా భక్తులు యువత మహిళలు బొజ్జ గణపయ్య ముందు డాన్స్‌లతో ఊరేగుతూలూగుతూ డాన్సులు చేశారు. పిల్లలు, పెద్దలు కేరింతల నడుమ శోభాయాత్ర ఘనంగా జరిగింది. అనంతరం తాలిపేరు నదిలో వినాయక నిమజ్జనం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పాతచర్ల గణపతి నవరాత్రి ఉత్సవ కమిటీ సభ్యులు భక్తాంజనేయ ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు

దుమ్ముగూడెం ప్రభాతవార్త:



దుమ్ముగూడెం మండలంలో సోమవారం పర్యటించిన భద్రాచలం శాసనసభ్యుడు డాక్టర్ తెల్లం వెంకట్రావు మానవత్వాన్ని చాటుకున్నారు. చిన్న బండి రేవు గ్రామానికి చెందిన కుంజ జయ వర్ధనే అనే యువకుడు ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృత దేహాన్ని సందర్శించడానికి ఎమ్మెల్యే వెంకట్రావు వెళ్లగా మృత చెందిన జయవర్ధనే అంత్యక్రియలు జరుగుతుండగా మృతుడు బంధువులకు చెందిన ఒక యువతి స్పృహకోల్పోయి పడిపోగా ఎమ్మెల్యే డాక్టర్ వెంకట్రావు స్పందించి, తన వాహనంలో ఆమెను వెంటనే సమీప బండిరేవులో ఉన్న పర్ణశాల పీహెచ్‌సీకి తరలించి, ప్రాథమిక చికిత్సలు చేయించారు. చికిత్స అనంతరం ఆమెకు స్పృహ వచ్చి ఆరోగ్యం నిలకడగా ఉండడంతో గ్రామస్తులు ఊపిరి పీల్చుకున్నారు. సమయ స్ఫూర్తితో మానవత్వాన్ని చాటి ఆసుపత్రికి తరలించేందుకు తన వంతు సహాయాన్ని అందించిన ఎమ్మెల్యేను పలువురు అభినందించారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో టీడీపీ బరిలో ఉంటుంది

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :

బూర్గంపహాడ్ మండలం సారపాకలోని తాళ్లూరి జగదీశ్వరరావు ఇంటి వద్ద తెలుగుదేశం పార్టీ మహబూబాబాద్ పార్లమెంట్ మాజీ అధ్యక్షుడు కొడవల్లి రామచంద్రయ్య ఆధ్వర్యంలో పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈస ందర్భంగా ఆయన మాట్లాడుతూ .. రాబోయే స్థానిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అన్ని నియోజకవర్గంలో పోటీలో ఉంటుందని, రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ హడాక్ కమిటీ ఏర్పాటు జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు పోటు రంగారావు, వాసిరెడ్డి చలపతిరావు, వట్టం నారాయణదొర, తాళ్ళూరు జగదీశ్వరరావు, యార్లగడ్డ రాజా, తోట వెంకటేశ్వర్లు, సిరిశెట్టి కమలాకర్, కాకర్ల సత్యనారాయణ, సుబ్బారావు, వెంకటనారాయణ, హరికిషన్, శ్రీహరి, ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

# ప్రమాదాలను గుర్తించి సకాలంలో స్పందించాలి: జీఎం సెక్యూరిటీ

కొత్తగూడెం సింగరేణి, ప్రభాతవార్త: ప్రమాదాలను గుర్తించి సకాలంలో స్పందించడంలో శిక్షణా కార్యక్రమాలు దోహదపడతాయని సింగరేణి జనరల్ మేనేజర్ (సెక్యూరిటీ) కె.శ్రీనివాసరావు అన్నారు. సోమవారం ఎస్అండ్‌పీసీ ట్రైనింగ్ సెంటర్‌లో 32వబ్యాచ్ సెక్యూరిటీ గార్డులకు అగ్నిమాపక (ఫైర్‌ఫైటింగ్) ప్రాథమిక చికిత్స (ఫస్ట్‌ఎయిడ్)లపై శిక్షణా కార్యక్రమాలను జీఎం ప్రారంభించి మాట్లాడుతు ప్రమాద సమయంలో సకాలంలో స్పందించడంతో అగ్నిప్రమాదాలను సమర్థవంతంగా నివారించి సంస్థ ఆస్తులను పరిరక్షించగలమన్నారు. ప్రమాదాలు, ఆకస్మిక ఆరోగ్య సమస్యలు ఏర్పడినప్పుడు ప్రాథమిక



చికిత్సతో ప్రాణాలను రక్షించవచ్చున్నారు. సెక్యూరిటీ అధికారి జాకీర్ హుస్సేన్ మాట్లాడుతు వారం రోజుల పాటు నిర్వహిస్తున్న శిక్షణా కార్యక్రమాల్లో ఫైర్‌ఫైటింగ్‌పై సింగరేణి మైన్స్ రెస్క్యూ విభాగం, రాష్ట్ర అగ్నిమాపకశాఖ తరగతులను నిర్వహిస్తుందన్నారు. ఫస్ట్‌ఎయిడ్‌పై ఇంటర్నల్ ఫ్యాకల్టీ, సబ్జెక్టులో నిష్ణాతులతో థియరీ, ప్రాక్టికల్ క్లాసులు ఉంటాయన్నారు.

**- సీనియర్ గార్డులుగా పదోన్నతి**

సెక్యూరిటీ ఉద్యోగులు నిజాయితీ, క్రమశిక్షణతో విధులను నిర్వహించాలని జీఎం (సెక్యూరిటీ) శ్రీనివాసరావు అన్నారు. సింగరేణి ఎస్అండ్‌పీసీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో సీనియర్ గార్డులుగా పదోన్నతి పొందిన వారికి జీఎం బ్యాడ్జీలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటూ జీఎం (సెక్యూరిటీ) జే.వేణుమాధవ్, ఏరియా సెక్యూరిటీ అధికారి జాకీర్‌హుస్సేన్, జూనియర్ ఇన్స్‌పెక్టర్ కె.సత్యనారాయణ, సెక్యూరిటీ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఉద్యోగం పొందిన వారు క్రమశిక్షణతో విధులు నిర్వహించాలి

**- కారుణ్య నియామక పత్రాలు అందజేసిన ఏరియా జీఎం**



రుద్రంపూర్, సెప్టెంబర్ 23 - ప్రభాతవార్త: సింగరేణి సంస్థలో ఉద్యోగం పొందడం చాలా అదృష్టమని, ఉన్నతాధికారుల సూచనలు, సలహాలు పాటిస్తూ సంస్థ అభివృద్ధికి తోడ్పాటును అందించాలని ఏరియా జీఎం శాలెంరాజు అన్నారు. ఏరియాలో పనిచేస్తూ మెడికల్ ఇన్‌వాలిడేషన్ అయిన కార్మికుల అర్హత కలిగిన డిపెండెంట్లకు కారుణ్య నియామకాల కోసం ధరఖాస్తు చేసుకున్న కార్మికుల పిల్లలకు సోమవారం ఆయన నియామక పత్రాలు అందించారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ... సంస్థ సీఎండీ బలరాం ఆదేశాల మేరకు 2018 నుంచి కారుణ్య నియామకాలు జరుగుతున్నాయని, ప్రస్తుతం ఈ నెలలో ముగ్గురికి నియామకాలు అందించామన్నారు. ఇచ్చిన ఈ అవకాశాన్ని శ్రద్ధగా క్రమశిక్షణతో నాగాలు లేకుండా పనిచేసుకోవాలని అన్నారు. రానున్న కాలంలో విద్యార్హతలకు తగిన స్థాయిలో ఉద్యోగాలను పొందాలని సూచించారు. కారుణ్య నియామక ప్రక్రియ ప్రారంభించిన నాటి నుంచి ఇప్పటి వరకు మొత్తం 602 మందికి ఏరియాలో ఉద్యోగ నియామకాలు అందించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ఎస్ఓటు జీఎం శ్రీరమేష్, డీజీఎం పర్సనల్ శివకేశవరావు, ప్రాజెక్టు ఆఫీసర్ ఎంవీ నరసింహారావు, డీజీఎం సదానందం, సేఫ్టీ ఆఫీసర్ వెంకటేశ్వరరావు, డీవైపీఎం శ్రావణ్‌కుమార్‌లు పాల్గొన్నారు.

## కానిస్టేబుల్ కుటుంబానికి ఆర్థిక సాయం



కొత్తగూడెం క్రైం, సెప్టెంబర్ 23 - ప్రభాతవార్త: సుమారు నెల రోజుల క్రితం పక్షవాతానికి గురై ఆస్పత్రిలో చికిత్స పొందిన అనంతరం ఇంటికి వచ్చిన కానిస్టేబుల్ కృష్ణకు సొసైటీ సభ్యులు ఆర్థిక సాయం చేశారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని ఇంటికెళ్లి పరామర్శించారు. సొసైటీలోని నిబంధనల ప్రకారం కృష్ణ ఆస్పత్రి ఖరునచల నిమిత్తం, ఇంటి వద్ద ఉండి డ్యూటీకి హాజరుకానందున అతని కుటుంబ ఖర్చుల నిమిత్తం రూ.50 వేలు ఇవ్వాలని నిర్ణయించుకొని ఈ విషయాన్ని 2009 సివిల్ కానిస్టేబుల్ గ్రూపులో తెలియజేశారు. ఈ విషయమై కమిటీ సభ్యులు రామారావు, అశోక్, చంద్రశేఖర్, జంపయ్య, మోహన్, అదే విధంగా చుంచుపల్లి పీఎస్ నుంచి భాగి రమేష్, లక్ష్మణ్‌లు కృష్ణ ఇంటికి వెళ్లి పరామర్శించి ధైర్యం చెప్పారు. రూ.50 వేలు ఆర్థిక సాయం చేశారు.

## ఏఐటీయూసీ ఆటో యూనియన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుగా మహేష్ ఎన్నిక

జూలూరుపాడు, సెప్టెంబర్ 23 - ప్రభాతవార్త: మండల కేంద్రానికి చెందిన పత్తిపాటి మహేష్‌ను ఆటో వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా ఎన్నుకున్నారు. ఆదివారం కొత్తగూడెంలో జరిగిన మూడవ రాష్ట్ర మహాసభలో ఈ ఎన్నిక జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అపరాద రుసుములో పన్నుల పేరుతో జేబులు గుల్ల చేస్తున్నారని, పెట్రోల్, డీజిల్ ధరలు విపరీతంగా పెంచి కార్మికులపై భారం



మోపుతున్నారని, అన్నిటిపై జీఎస్టీ విధిస్తున్న ప్రభుత్వం, పెట్రోల్, డీజిల్‌పై ఎందుకు విధించరని విమర్శించారు. ఆటో కార్మికుల సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మీ పథకంతో నష్టపోయిన ఆటో క్యాబ్ కార్మికులకు ప్రతీ నెలా రూ.12 వేలు ఆర్థిక సాయం చేయాలని కోరారు.

## డాక్టర్ విజేందర్‌రావుకు నివాళులర్పించిన కంచర్ల



కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 23 - ప్రభాతవార్త: ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన ప్రముఖ వైద్యుడు విజేందర్‌రావు సంస్మరణ సభ సోమవారం జరిగింది. ఈ సందర్భంగా మాజీ జెడ్పీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన వెంట కాంగ్రెస్ నేతలు శంకర్ నాయక్‌లు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో టీడీపీ జెండా ఎగురవేస్తాం

చంద్రుగొండ, సెప్టెంబర్ 23 - ప్రభాతవార్త: రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో టీడీపీ జెండా ఎగురవేస్తామని టీడీపీ నియోజకవర్గ నాయకులు కట్రం స్వామిదొర అన్నారు. సోమవారం మండల పరిధిలోని రావికంపాడు గ్రామంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాబోయే సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లో టీడీపీ పార్టీ తరపున పోటీలో నిల్చుకునే అభ్యర్థులు సిద్ధంగా ఉండాలన్నారు. అభ్యర్థుల గెలుపు కోసం నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థాయిలో పర్యటించి పార్టీకి పూర్వ వైభవం వచ్చేలా ప్రతీ ఒక్కరూ కృషి చేయాలన్నారు. ప్రజల తరపున ఉండి ప్రభుత్వ పథకాలు ప్రతీ ఒక్కరికీ అందేలా ప్రజా క్షేత్రంలో పోరాడాలన్నారు. టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు తెలంగాణ రాష్ట్రంపై ప్రత్యేక దృష్టి సారించారని రాబోయే రోజుల్లో కూడా తెలంగాణలో టీడీపీ జెండా ఎగరడం ఖాయమని జోస్యం చెప్పారు. రావికంపాడు గ్రామశాఖ అధ్యక్షుడిగా రామారావు, గోసుల వెంకటేశ్వర్లు, రాచర్ల వెంకటేశ్వర్లు, తేజా సర్వాన్, ఆనంగి కోటయ్యలు ఎన్నికయ్యారు. ఈ సమావేశంలో వారాది సత్యనారాయణ, మోహన్‌రావు, కొదుమూరి సత్యనారాయణ, చావలమడుగు వెంకటేశ్వర్లు, విజయలక్ష్మీ, సున్నం శోభన్, శేఖర్, బేతి సోమయ్య, దొడ్డపునేని కృష్ణయ్య, పోట్రు వేణు పాల్గొన్నారు.

## ఐటీఐల్లో ప్రవేశాలకు ఆహ్వానం

కొత్తగూడెం కలెక్టరేట్, సెప్టెంబర్23 - ప్రభాతవార్త: ఐటీఐల్లోని పలు ట్రేడుల్లో ఖాళీలకు అర్హత, ఆసక్తి కలిగిన అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కొత్తగూడెం ప్రభుత్వ ఐటీఐ ప్రిన్సిపల్ రమేశ్ తెలిపారు. ఈనెల 23 నుంచి 28 వరకు ఐటీఐ.తెలంగాణ.గౌ.ఇన్ వెబ్‌సైట్‌లో అభ్యర్థులు దరఖాస్తులను సమర్పించాలన్నారు. మెరిట్, నిబంధనలను అనుసరించి సీట్ల కేటాయింపులు ఉంటాయన్నారు. మరిన్ని వివరాలకు వెబ్‌సైట్‌ను సందర్శించాలన్నారు.

## లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి



చంద్రుగొండ, సెప్టెంబర్ 23 - ప్రభాతవార్త: కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన లేబర్‌కోడ్‌లను వెంటనే రద్దు చేయాలని సీఐటీయూ మండల కార్యదర్శి రామడుగు వెంకటాచారి డిమాండ్ చేశారు. సోమవారం అఖిలపక్ష కార్మిక సంఘాల పిలుపులో భాగంగా బ్లాక్ డేని పాటించారు. అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని తహసీల్దార్ కార్యాలయంలో అందజేశారు. అనంతరం చారి మాట్లాడుతూ... కేంద్రంలో మూడు పర్యాయాలుగా అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం కీలకమైన కరోనా కాలంలో లేబర్ కోడ్‌లను తీసుకొచ్చిందని, ఈ చట్టాలు కార్మికులకు రక్షణగా ఉండేవి కావని అన్నారు. కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విప్పర్ల పెద వెంకటేశ్వర్లు, కార్మిక సంఘం మండల కార్యదర్శి వేణు, దాసరి సీతారాములు, మూడ్ బాలాజీ, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## విశ్వామిత్రను సన్మానించిన పద్మశ్రీ వనజీవి రామయ్య



చుంచుపల్లి, సెప్టెంబర్ 23 - ప్రభాతవార్త: కాకోజీ తెలుగు బుక్ ఆఫ్ రికార్డు సంస్థ ద్వారా ఇటీవల నంది అవార్డు అందుకున్న చిన్నారి మూడ్ విశ్వామిత్ర చౌహాన్‌ను పద్మశ్రీ వనజీవి రామయ్య దంపతులు తమ నివాసానికి పిలిపించుకొని చిన్నారిని శాలువతో ఘనంగా సన్మానించారు. వృక్షో రక్షతి రక్షితః అనే నినాదం కలిగిన పద్మశ్రీ వనజీవి రామయ్య స్వయంగా తయారు చేసిన చక్రాన్ని ఇదే తాను ఇచ్చే పర్యావరణ అవార్డుగా భావించాలని అందించారు. మూడేళ్ల వయస్సు నుంచి చిన్నారి మొక్కలు నాటడం గొప్ప విషయమని అన్నారు. చిన్నారి మొక్కలు నాటడం ఇదే తొలిసారిగా తాను వినడం అని అన్నారు. ఈ సందర్భంగా ప్రకృతి మిత్ర ఫౌండేషన్ ద్వారా ప్రతీ రోజు తాను మొక్కలు నాటుతున్నట్లు చిన్నారి తెలిపారు.

# ముగిసిన జిల్లాస్థాయి టెన్నిస్ టోర్నమెంట్

**- ఫైనల్ పోటీలను తిలకించిన ఎమ్మెల్యే కూనంనేని**
**- బొర్ర నరేష్ దంపతులను సన్మానించిన శాసనసభ్యులు**
**- వర్షం ఆటంకంతో ఇరుజట్లను విజేతలుగా ప్రకటించిన అసోసియేషన్**





*పాల్వంచ టౌన్, ౼- ప్రభాతవార్త:*

జిల్లాలోని పాల్వంచ పట్టణం శ్రీనివాస్ కాలనీలో జరిగిన జిల్లాస్థాయి టెన్నిస్ టోర్నమెంట్‌కు ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు విచ్చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... క్రీడల పట్ల శ్రద్ధ వహిస్తున్న పిల్లలను విద్యార్థి దశ నుంచి క్రీడల్లో నైపుణ్యత చూపాలని, అదే విధంగా చదువులో కూడా రాణించాలని, అటు విద్య ఇటు క్రీడ ఉంటేనే జీవితంలో క్రమశిక్షణ అనేది వస్తుందని అన్నారు. టెన్నిస్ మైదానానికి ప్రాథమికంగా ఏ విధమైన సహాయం కావాలన్నా ఎమ్మెల్యే నిధుల నుంచి ఏర్పాటు చేస్తానంటూ తెలిపారు. టెన్నిస్‌తో పాటు బాస్కెట్‌బాల్ కోర్టు కూడా మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. సౌత్ ఆఫ్రికాలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగిగా పనిచేస్తున్న, ప్రస్తుతం కొత్తగూడెం నివాసి అయిన బొర్రా నరేష్‌ను ఎమ్మెల్యే శాలువతో సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే కూనంనేనిని జిల్లా టెన్నిస్ అసోసియేషన్ మెమోంటోలు అందజేశారు. పిల్లల విభాగం నుంచి మొదటి విజేత ప్రవస్తి, ద్వితీయ బహుమతి భానుశ్రీ, తృతీయ బహుమతి దేశ్వంత్‌లకు బహుమతులు అందజేశారు. పలుమార్లు వర్షం ఆటంకం వల్ల 45 సంవత్సరాలు పైబడిన వారిలో భద్రాచలం టీం నుంచి సలీం, దిలీప్ వర్సెస్ ఏటీపీ టీం నుంచి అన్నం వెంకటేశ్వర్లు, డాక్టర్ యుగంధర్ రెడ్డి, అదే విధంగా 35 సంవత్సరాల పై వయస్సు ఉన్న వారిలో నవభారత్ టీం నుంచి నాగరాజు, అశోక్ వర్సెస్ ఏటీపీ నుంచి భాస్కర్, కబీర్లను విజేతలుగా ప్రకటించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ యుగేందర్‌రెడ్డి, స్పాన్సర్లు బీఎస్ రావు, కృష్ణారావు, అబ్బాస్, పాల్వంచలోని సీనియర్, జూనియర్ క్రీడాకారులు పాల్గొన్నారు.

# డ్రైన్ నిర్మాణంపై ప్రతిష్ఠంబన

**- ఓ వైపు హైకోర్టు స్టే... మరోవైపు డ్రైన్లు నిర్మించాలంటూ డిమాండ్**

*చంద్రుగొండ, ౼ ప్రభాతవార్త:*

మండల కేంద్రమైన చంద్రుగొండలోని ప్రధాన సెంటర్‌నుంచి ముత్యాలమ్మ దేవాలయం వరకు నిర్మించతలపెట్టిన సైడ్ డ్రైన్ల నిర్మాణం రోజుకో మలుపు తిరుగుతోంది. ప్రజల అవసరాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం డ్రైన్ల నిర్మాణం కోసం రూ.3.12 కోట్లు నిధులు మంజూరు చేసింది. పనులను ప్రారంభిస్తూ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ఇటీవల శ్రీకారం చుట్టారు. కాగా డ్రైన్ల నిర్మాణం కోసం రోడ్ల విస్తరణపై ప్రతిష్టంభన కొనసాగుతుంది. రోడ్డుకు ఇరువైపులా 50 అడుగులు వెడల్పు చేస్తూ డ్రైన్లు నిర్మించాల్సి ఉంది. అయితే పెద్ద ఎత్తున గృహాలకు నష్టం వాటిల్లుతున్న నేపద్యంలో 28 అడుగులకు కుదించారు. తమకు నష్ట పరిహారం చెల్లించిన తరువాతే డ్రైన్ల నిర్మాణం చేయాలని 11 మంది బాధితులు హైకోర్టుకు వెళ్లి స్టే తీసుకొచ్చారు. అయితే మిగిలిన ఇండ్ల వారు డ్రైన్లు నిర్మించాలని కోరుతున్నారు. ఈ క్రమంలో డ్రైన్లు కావాలని ఓ వర్గం, వద్దని పరిహారం ఇచ్చిన తర్వాతే అంటూ మరో వర్గం సోమవారం



పెద్ద ఎత్తున వాగ్వాదానికి దిగారు. ఈ క్రమంలో ఎస్సై గంజి స్వప్న సిబ్బందితో సంఘటనా స్థలానికి వెళ్లి ఇరువర్గాలను శాంతింపజేశారు.

**ఆగుతూ కొనసాగుతూ...**



ఆర్అండ్‌బీ ఏఈ లఖన్‌నాయక్‌తో ఆమె చర్చించారు. నిబంధనల ప్రకారం నిర్మాణ పనులు చేటప్టాలని ఎస్సై సూచించడంతో పనులు ప్రారంభించారు. ఇదిలా ఉండగా మరో పది మంది బాధితులు హైకోర్టును ఆశ్రయించినట్లు ప్రచారం నడుస్తుంది. డ్రైన్లు లేకపోతే వర్షపునీరు, మురుగునీరు బయటకు పోయే పరిస్థితి లేదని, ఇబ్బందులతో సతమతమవుతున్న జనం మాత్రం ఎట్టి పరిస్థితుల్లో డ్రైనేజీ నిర్మాణం చేయాల్సిందే అంటూ చెప్తున్నారు. ఈ క్రమంలో పనులు ఏ మేరకు సాగుతాయో వేచి చూడాల్సిందే మరి.

# తాగునీటి సహాయకులు మరింత చురుగ్గా సేవలందించాలి: ఎమ్మెల్యే

*కొత్తగూడెం కలెక్టరేట్, - ప్రభాతవార్త:*

నాణ్యమైన తాగునీటి సరఫరాకు మరింత చురుగ్గా సేవలందించాలని ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. కొత్తగూడెం లక్ష్మిదేవిపల్లి మండలం ఎంపీడీవో కార్యాలయంలో గ్రామాల తాగునీటి సరఫరా సహాయకులకు నాలుగు రోజుల శిక్షణా కార్యక్రమాన్ని సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే కూనంనేని



మాట్లాడుతు స్వచ్ఛమైన తాగునీటి సరఫరాతో ఎన్నో వ్యాధులకు అడ్డుకట్ట వేయవచ్చున్నారు. తాగునీటి సహాయకులు గ్రామాల్లో అందిస్తున్న సేవలను అభినందించారు. మరింత బాద్యతగా సేవలందించాలని సూచించారు. మిషన్ భగీరథ ఈఈలు నలిని, తిరుమలేశ్ మాట్లాడుతు తాగునీటి ట్యాంకులను ఎప్పటికప్పుడు క్లోరినేషన్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ బ్రహ్మదేవ్, శివయ్య, సహాయ ఇంజినీర్లు వెంకటస్వామి, వసంత, నీటి నాణ్యత ప్రయోగశాల టెక్నిషియన్స్ వరుణ్, నజీర్, ప్రవీణ్, పాషా తదితరులు పాల్గొన్నారు.

# పరిసరాలు ఆహ్లాదంగా ఉంటే ఆరోగ్యం మీ సొంతం అవుతుంది

**- మున్సిపల్ కమిషనర్ శేషాంజన్ స్వామి**

*కొత్తగూడెం ఎడ్యుకేషన్, - ప్రభాతవార్త:*

ప్రతీ ఒక్కరూ తమ పరిసరాలు ఆహ్లాదంగా ఉంచుకోవాలని, అప్పుడే ఆరోగ్యం మీ సొంతం అవుతుందని మున్సిపల్ కమిషనర్ శేషాంజన్ స్వామి అన్నారు. స్వచ్ఛతాహీ సేవా 2024 సెప్టెంబర్ 15 నుంచి అక్టోబర్ 2వ తేదీ వరకు గాంధీ జయంతిని పురస్కరించుకొని జరిగే కార్యక్రమాల్లో భాగంగా బాబూక్యాంప్ ఉన్నత పాఠశాలలో రీ సైక్లింగ్ కార్యక్రమాన్ని హెచ్ఎం నీరజన అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన తడి, పొడి చెత్తలపై పిల్లలకు అవగాహన కల్పించారు. ఇంటిలోపల, బయట పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. పరిసరాలు ఆహ్లాదంగా ఉంటే ఆరోగ్యం ఆనందంగా ఉంటుందని, ఆరోగ్యమే మహాభాగ్యం అని అన్నారు. పాఠశాల విద్యార్థులు , వారి తల్లిదండ్రులు సహకారంతో ఇండ్ల నుంచి తెచ్చిన వ్యర్థ పుస్తకాలను, ప్లాస్టికన బాటిళ్లను ఈశ్రీ ఫౌండేషన్, ఐటీసీ వావ్ ప్రతినిధి సభ్యులైన



రవికి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులకు స్టేషనరీ వస్తువులు, సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుడు చందర్‌రావు, షేక్ దస్తగిరి, చందర్‌రావు, సునందిని, రమాదేవి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ అశోక్ చౌహాన్‌లు పాల్గొన్నారు.




**పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మిదేవిపల్లి, చంద్రుగొండ**

# స్వచ్ఛమైన తాగునీటిని అందించడం ద్వారా అంటువ్యాధులు నివారించవచ్చు



*పాల్వంచ టౌన్, సెప్టెంబర్ 23 - ప్రభాతవార్త:*

గ్రామాల్లో స్వచ్ఛమైనర మంచినీటిని అందించడం ద్వారా అతిసారా, కలరా, టైఫాయిడ్ లాంటి వ్యాధులు నివారించవచ్చుని ఎంపీడీవో విజయభాస్కర్‌రెడ్డి అన్నారు. మిషన్ భగీరథ ఆధ్వర్యంలో గ్రామ మంచినీటి సహాయకులకు తోగ్గూడెం గ్రిడ్‌లో నాలుగు రోజుల శిక్షణ కార్యక్రమంలో మాట్లాడటం జరిగింది. గ్రిడ్ డీఈ సాయి మాట్లాడుతూ... మంచినీటి క్వాలిటీ చెక్ చేయడం, హ్యాండ్ పంపు రిపేరు, క్లోరినేషన్‌పై శిక్షణ ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో నారాయణ, ఏఈ నీలావతి, ల్యాబ్ కెమిస్ట్ రామకృష్ణ, ఏపీవో పోరండ్ల రంగా, ఏపీఎం రాంబాబులు పాల్గొన్నారు.

## గొత్తికోయ గ్రామంలో స్వచ్ఛతాహీ సేవా కార్యక్రమం



*పాల్వంచ టౌన్, సెప్టెంబర్ 23 - ప్రభాతవార్త:*

మండలంలోని ప్రభాత్‌నగర్ గ్రామ పంచాయతీ గొత్తికోయ గ్రామంలో ఎంపీడీవో విజయభాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో స్వచ్ఛతాహీ సేవా కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఇంటికి ముగ్గులు వేసి అందంగా అలంకరించి స్వచ్ఛత యొక్క ప్రాధాన్యతను తెలియజేయడం జరిగింది. గ్రామంలో ఎంపీడీవో తిరుగుతూ అందరికీ స్వచ్ఛత గురించి అవగాహన కల్పించారు. ఎంపీవో నారాయణ, ఏఈ నీలావతి, ఏపీవో పోరండ్ల రంగా, ఏపీఎం రాంబాబు, కార్యదర్శి శ్రీబాబు, క్షేత్ర సహాయకులు పాల్గొన్నారు.

## కానిస్టేబుల్ బిక్షమయ్యను అభినందించిన డీఎస్పీ

*కొత్తగూడెం క్రైం, సెప్టెంబర్ 23 - ప్రభాతవార్త:*



ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన వినాయక నిమజ్జనంలో గుర్తు తెలియని వ్యక్తి పెద్ద కత్తితో ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్న వ్యక్తి నుంచి అతని వద్ద ఉన్న కత్తిని తీసుకొని అతడిని అదుపులోకి తీసుకున్న బిక్షమయ్య కానిస్టేబుల్‌ను డీఎస్పీ అబ్దుల్ రెహమాన్, త్రీటౌన్ సీఐ శివప్రసాద్‌లు అభినందించారు. ఈ సందర్భంగా శివయ్యను శాలువతో ఘనంగా సన్మానించారు. త్రీటౌన్‌లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న బిక్షమయ్య సాహసోపేతంగా తన విధి నిర్వహనలో భాగంగా ఎవరికి ఎలాంటి హాని కలగకుండా చాకచక్యంగా వ్యవహరించి కత్తిని తీసుకొని సదరు వ్యక్తిని అదుపులోకి తీసుకోవడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై రామలింగారెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రతి విద్యార్థి చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి



మధిర సెప్టెంబర్ 23, ప్రభాతవార్త : ప్రస్తుతం ప్రభుత్వం అందజేస్తున్న విద్యా అవకాశాలను క్రీడా తర్ఫీదులను సద్వినియోగం చేసుకొని విద్యార్థులు తమలోని ప్రావీణ్యతను పెంపొందించుకోవాలని గ్రామ పెద్దలు ఉపాధ్యాయులుకోరారు. మండల పరిధిలోని సిరిపురం ఉన్నత పాఠశాలలో ఇటీవల జరిగిన మండల స్థాయి క్రీడల్లో ప్రావీణ్యతను ప్రదర్శించిన, జోనల్ స్థాయికి రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థులను అభినందించే కార్యక్రమాన్ని పూర్వ విద్యార్థి కనకపుడి సునందరావు ఆధ్వర్యంలలో హెచ్ఎమ్ మురళీమోహన్ నేతృత్వంలో నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఉచితంగా విద్యార్థులకు క్రీడలపై ప్రావీణ్యతను పెంపొందించి పోర్షిమ అనే అమ్మాయి ఖోఖో క్రీడల్లో రాష్ట్ర స్థాయిలో పాల్గొనటం మండల క్రీడల్లో ప్రథమ ద్వితీయ స్థానాలలో నిలవడానికి దోహదపడిన పిఈటీ కనకపుడి కోటి ని గ్రామ పెద్దలు ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించి అభినందించారు. అలాగే విద్యార్థులకు ప్రోత్సాహకంగా ఉపాధ్యాయుడు సలీం నగదు బహుమతులను అందచేయగా వారిని నగదు, శాలువాలతో పాటు పథకాలతో అభినందించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో గ్రామ పెద్దలు చీదిరాల వెంకటేశ్వర్లు, వేమిరెడ్డి లక్ష్మారెడ్డి, దుంప వెంకటేశ్వరరెడ్డి, విజయరావు, మాజీ సర్పంచ్ పెద్ద బుచ్చయ్య, సీనియర్ జర్నలిస్టు జీవి, కనకపుడి ప్రభాకర్, హోంగార్డ్ సునందరావు తదితరులు మాట్లాడుతూ గతంలో ప్రభుత్వ పాఠశాలల్లో అరకొరగా మౌలిక సదుపాయాలు ఉన్న సమయంలో ఈ పాఠశాల నుండి అటు చదువులోనూ, క్రీడా పోటీలలో జిల్లా స్థాయిలో రాష్ట్ర స్థాయిలో గుర్తింపును తీసుకొచ్చిన సందర్భాలను గుర్తు చేశారు. ప్రస్తుతం ఉన్న పరిస్థితుల నేపథ్యంలో విద్యార్థులు ప్రభుత్వం అందించే తోడ్పాటును సద్వినియోగం చేసుకొని చదువుతోపాటు క్రీడల్లో ప్రావీణ్యతను సంపాదించాలని తద్వారా ఈ పాఠశాలకు గ్రామానికి తల్లిదండ్రులకు పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈనలో ఉన్న ప్రతిభను తాను చదువుకున్న పాఠశాల విద్యార్థులకు నేర్పించాలనే తపనతో పిఈటీ కోటి వాలంటరీగా కోచింగ్ ఇవ్వడం అభినందనీయమని ఈయన ఎదుగుదలకు అవసరమైన సహాయ సహకారాలను అందించేందుకు తాము ఎల్లప్పుడూ సిద్ధంగాఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై చర్యలు తీసుకోవాలి

బోనకల్, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త



నాగార్జున సాగర్ ఎడమ కాల్వ మరమ్మతులు సకాలంలో జరపకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా కార్యదర్శి జక్కుల రామారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని గోవిందాపురం(ఎల్) గ్రామంలో సిపిఐ సీనియర్ నాయకులు, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు తమ్మారపు భద్రయ్య గృహం వద్ద రైతు సంఘం మండల సమావేశం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మరమ్మతుల అంచనాను ముందుగా ప్రభుత్వానికి నివేదిక అందించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించి పనులను సకాలంలో పూర్తి చేయకపోవడంతోనే సాగర్ ఎడమ కాలువ గండ్లు పడ్డాయన్నారు. కొన్నేళ్లుగా నీటిని విడుదల చేయాల్సి న దానికంటే తక్కువ నీటిని విడుదల చేస్తూ అధికారులు అరకొర మరమ్మతులు చేశారని విమర్శించారు. జిల్లా ఇన్‌ఛార్జి మంత్రితో సహా జిల్లాలో ఉన్న ముగ్గురు మంత్రులు ఇప్పటికైనా దృష్టి సారించి యుద్ధ ప్రాతిపదిన పనులు చేపట్టి మరమ్మతులు పూర్తి చేసి నీటిని విడుదల చేయాలని కోరారు. భారీ వర్షాలకు జిల్లాలో 20వేల ఎకరాలు పంటలు దెబ్బ తిన్నాయని, సాగర్ నీరు సకాలంలో పంటలకు అందకపోతే మరో 2 లక్షల ఎకరాలు నష్టపోతాయని ఆవేదన వ్యక్తం చేశారు. సాగర్ నీరు అందక నష్టపోయిన రైతులకు రూ. 50వేల నష్టపరిహారం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో బోళ్ల ప్రసాదరావు, కొంగర భాస్కరరావు, బిసి హక్కుల సాధన సమితి జిల్లా నాయకులు ఆకెన పవన్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు యంగల ఆనందరావు, గుంపుల జయరాజు పాల్గొన్నారు.

## జోనల్ క్రీడలకు ఎంపికైన విద్యార్థులకు నగదు ప్రోత్సహకాలు



మధిరరూరల్, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త: మధిరలో ఇటీవల జరిగిన మండలస్థాయి పాఠశాలల క్రీడల్లో మధిర హరిజనవాడ జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు జోనల్‌స్థాయి క్రీడలకు ఎంపికయ్యారు. క్రీడల్లో ప్రతిభ కనపర్చిన విద్యార్థులకు మధిర పట్టణానికి చెందిన ప్రముఖులు రూ.15వేల నగదు ప్రోత్సాహకాలను సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు జోనల్ క్రీడల్లో రాణించి జిల్లా, రాష్ట్రస్థాయి పోటీల్లో మంచి ప్రతిభ కనపర్చాలని ఆకాంక్షించారు. విద్యార్థులకు నగదు బహుమతులు అందించిన శీలం వెంకటరెడ్డి, కొలగాని శ్రీనివాసరావు, ఎన్‌వైఎన్ బట్టాచార్య, ఎస్టీ గర్ల్స్ హాస్టల్ వార్డెన్ అజ్మీర రాములుకు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నండూరి విజయశ్రీ, పీఈటీ బొందిలి చైతన్యలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జవ్వాజి నటరాజకుమారి, ఉపాధ్యాయులు సీహెచ్.జ్యోతి, షేక్.నాగూర్‌వలి, కొలగాని శ్రీనివాసరావు, ఎస్.నర్సింహారావు, ఆర్.విజయలక్ష్మీ, జీవన్ ప్రశాంతి, గుర్రం శ్రీను, పూట్ల శంకర్‌రావు, బట్టాచార్య, షేక్.లాల్ మహ్మద్, శంషాద్‌బేగం, కె.రాజ్యలక్ష్మీ, ఎం.రాజశేఖర్‌రావు, పి.సమత పాల్గొన్నారు.

## నల్లబ్యాడ్జీలు ధరించి విధులకు



## హాజరైన ఆర్టీసీ కార్మికులు

మధిరరూరల్, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త: కార్మిక చట్టాల స్థానంలో కేంద్రం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను రద్దుచేయాలని జాతీయ కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపులో భాగంగా సోమవారం మధిర డిపో నందు ఎస్‌డబ్ల్యుఎఫ్, ఎన్‌డబ్ల్యుయూ ఆధ్వర్యంలో ఆర్టీసీ కార్మికులు నల్లబ్యాడ్జీలు ధరించి విధులకు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ఈయూ కూడా మద్దతు పలికింది. ఈ కార్యక్రమంలో ఎస్‌డబ్ల్యుఎఫ్ రాష్ట్ర కార్యదర్శి జె.పద్మావతి, ఎన్‌డబ్ల్యుయూ డిపో కార్యదర్శి ఎం.నాగేశ్వరరావు, నాగరాజు, కార్మికులు పాల్గొన్నారు.

## ఎస్ఐని సన్మానించిన మున్నూరు కాపు సంఘం

ముళకలపల్లి, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త:



స్థానిక ఎస్ఐ కిన్నె రాజశేఖర్‌ను మండల మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో సోమవారం శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఉత్తమ ప్రతిభ సాలి, మానవతావాది అతి తక్కువ కాలంలో మండల ప్రజల మన్ననలు పొందిన ఎస్ఐని కాపు సంఘం జిల్లా నాయకులు శ్రీరాములు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో స్థానిక స్టేషన్‌లో సత్కరించారు. ఉత్తమ ప్రతిభ కనబర్చినందుకు జిల్లా ఎస్పీ రూ.10వేల నగదు, ప్రశంసాపత్రం స్థానిక ఎస్ఐకి అందజేయగా ఆయన ఆ నగదుతో పాటు మరో రూ.20వేలు కలుపుకొని మొత్తం రూ.30వేలను ఇటీవల ఆటో ప్రమాదంలో మరణించిన బాలుడి, గాయపడిన వారి కుటుంబాలకు అందజేసి ఎస్ఐ మానవత్వం చాటారన్నారు. ఎస్ఐకు మున్నూరుకాపు సంఘం తరపున ప్రత్యేక అభినందనలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మేక వెంకటేశ్వరావు, పుష్పాల చంద్రరావు, బుగ్గారపు సత్యనారాయణ, మిరియాల సత్యనారాయణ, రమేష్, సీతారాములు, శెనగపాటి అంజి, బేతాళ వెంకన్నబాబు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.




మధిర, బోనకల్, చింతకాని, ఎర్రుపాలెం, ముదిగొండ

## సొంత ఖర్చులతో రహదారికి మరమ్మతులు



ఎర్రుపాలెం, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త: ఇటీవల కురిసిన వర్షాలకు మండలంలోని రామన్నపాలెం గ్రామంలో రైతులు పొలాలకు వెళ్లే రహదారిలో గండ్లు పడి అధ్వానంగా తయారైంది. రైతులు పొలాలకు వెళ్లేందుకు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు బొబ్బిళ్లపాటి నాగేశ్వరరావు(బీఎన్ఆర్)కు ఈ సమస్యను రైతులు వివరించారు. దీంతో స్పందించిన ఆయన సొంత ఖర్చులతో రహదారి మరమ్మతు పనులను కొబ్బరికాయ కొట్టి సోమవారం ప్రారంభించారు. జేసీబీ సహాయంతో సుమారు ఐదు గంటలపాటు గండ్లు పూడ్చి పొలాలకు వెళ్లే రహదారికి ఇరువైపులా శుభ్రం చేయించారు. ఈ సందర్భంగా రైతులు బొబ్బిళ్లపాటి నాగేశ్వరరావుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు బొబ్బిళ్లపాటి బాబూరావు, లింగారెడ్డి, వెంకటేష్‌రెడ్డి, లోకయ్య, నందిగామ సందీప్, శ్యామ్, కాంతారావు, మోషే, చిన్న రవి, దానయ్య, రమేష్, కనకరత్నం పాల్గొన్నారు.

## జోనల్ క్రీడలకు ఎంపికైన విద్యార్థులకు అభినందన



మధిరరూరల్, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త: ఇటీవల మధిరలోని టీవీఎం ప్రభుత్వ పాఠశాలలో జరిగిన మండలస్థాయి క్రీడా పోటీల్లో భరత్ టెక్నోస్కూల్‌కు చెందిన 15మంది విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనపరి జోనల్ స్థాయి క్రీడలకు ఎంపికైనట్లు భరత్ విద్యాసంస్థల డైరెక్టర్ శీలం వెంకటరెడ్డి తెలిపారు. సోమవారం పాఠశాలలో జరిగిన ఒక కార్యక్రమంలో క్రీడలకు ఎంపికైన విద్యార్థులతోపాటు శిక్షణ ఇచ్చిన పీఈటీలు నీలిమ, రవిలను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జింకల కోటేశ్వరావు, ఉమ, డీన్ రవీందర్‌రెడ్డి, స్రవంతి పాల్గొన్నారు.

## జీజేసీ కళాశాలను తనిఖీ చేసిన జిల్లా అధికారి



మధిరరూరల్, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త: మధిర ప్రభుత్వ జూనియర్ కళాశాలను సోమవారం జిల్లా ఇంటర్మీడియేట్ విద్యాధికారి రవిబాబు ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు. కళాశాలలో ఇంటర్ ఫస్ట్‌ఇయర్ అడ్మిషన్లు, ఎంసెట్ క్లాసుల నిర్వహణ గురించి అడిగి తెలుసుకున్నారు. ఫస్ట్ ఇయర్, సెకండియర్ విద్యార్థులకు ఉదయం 8.30గంటల నుంచి సాయంత్రం 4.30గంటల వరకు స్టడీ అవర్స్ నిర్వహిస్తున్నందుకు అభినందించారు. ఈ ఏడాది ఫస్ట్ ఇయర్ అడ్మిషన్లు అన్ని గ్రూపుల్లో మంచిగా చేసినందుకు కళాశాల ప్రిన్సిపాల్ బి.జేసుదాసు, అధ్యాపకులను అభినందించారు.

# ఏటా రూ. 3.50 కోట్ల ఆదాయం

## ఆదాయం ఫుల్ .... సౌకర్యాలు నిల్

## అసౌకర్యాల మధ్య విధులు నిర్వహిస్తున్న అధికారులు

## శిథిలావస్థలో వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం



**సత్తుపల్లి, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త:**
సత్తుపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయానికి ప్రతి ఏటా రైతులు పండించిన పంటల మీద శిస్తు రూపేనా ఏడాదికి రూ. 3.50 కోట్లు ప్రభుత్వానికి ఆధాయం సమకూరుతుంది. ఇంత ఆధాయం వస్తున్నటువంటి ఈ కార్యాలయం దాదాపు 40 ఏళ్ల క్రితం నిర్మించినప్పటికీ ఇది పూర్తి స్థాయిలో శిథిలమై విధులు నిర్వహించడానికి కూడా అధికారులకు అసౌకర్యంగా మారింది. జలగం వెంగళరావు ఓపెన్ కాస్టు గని ఈ కార్యాలయం పక్కనే ఉండటంతో ప్రతి రోజు బొగ్గు కోసం ఉపయోగిస్తున్న బాంబ్ బ్లాస్టింగ్‌ల మూలంగా ఈ కార్యాలయం పై స్లాబ్ పెచ్చికలు ఊడటం, గోడలు బీటలువారడం, వర్షాకాలం నేపథ్యంలో వర్షపు నీరు గదుల్లోకి చేరడంతో పాటు కార్యాలయం రికార్డులు సైతం వర్షపునీటికి తడవడం వల్ల అధికారులు సైతం నానా అవస్థలు పడుతున్నారు. ఇటీవల వారం రోజులపాటు ఎడతెరపి లేకుండా కురిసిన వర్షం వల్ల గదుల్లోకి వర్షపునీరు చేరడంతో అధికారులు సైతం నానా అవస్థలు పడుతూ విధులు నిర్వహిస్తున్నారు. ప్రతి ఏటా ఈ మార్కెట్ కమిటీ కార్యాలయానికి రూ. 3.50 కోట్లు అధికంగా ఆధాయం తెచ్చి పెడుతున్నప్పటికీ శిథిలావస్థకు చేరిన ఈ పురాతన భవనాన్ని ఇప్పటి వరకు ప్రభుత్వం పట్టించుకోకపోవడాన్ని రైతులు తీవ్రంగా ఆరోపిస్తున్నారు.

**ఏటా రూ. 3.50 కోట్లు ఆధాయం :**
సత్తుపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయానికి ప్రతి ఏటా ప్రభుత్వానికి అధిక లాభాలు తెచ్చి పెడుతుంది. గతంలో సత్తుపల్లి మార్కెట్ కమిటీ కార్యాలయం పరిధిలో కల్లూరు, దమ్మపేట మార్కెట్ కమిటీలు కలిసి ఉండేవి. 1994వ సంవత్సరంలో కల్లూరు మార్కెట్ కమిటీగా, 1998లో దమ్మపేట మార్కెట్ కమిటీగా సత్తుపల్లి నుండి వేరుగా విడిపోవడం జరిగింది. సత్తుపల్లి మార్కెట్ కమిటీగా గత మూడు సంవత్సరాల నుండి ఆధాయాలు చూస్తే ఏడాదికి ప్రభుత్వం ఇచ్చిన టార్గెట్‌కు మించి అధనంగా మరో కోటి రూపాయలు అధనంగా ఆధాయం సమకూరుతుంది. గత సంవత్సరం రూ. 2 కోట్ల 80 లక్షలు టార్గెట్ ఇవ్వగా, 3.52 కోట్లు అధనంగా ఈ మార్కెట్‌కు ఆధాయం సమకూరింది. ప్రతి ఏటా కోట్లాది రూపాయలు ఆధాయం రైతుల నుండి ఈ మార్కెట్‌కు కమిటీకి సమకూరుతున్నప్పటికీ గ్రేడ్ -2 మార్కెట్ కమిటీగానే కొనసాగుతూ ఉంది. ఇంత ఆధాయాలు వచ్చే ఈ కమిటికీ స్పెషల్ గ్రేడ్ మార్కెట్ కమిటీగా గుర్తించాలని రైతులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ఈ ఏడాది మూడున్న కోట్లు టార్గెట్ ఇచ్చినప్పటికీ ఈ ఏడాది రూ. 1 కోటి .50 లక్షలు టార్గెట్ ఇచ్చినప్పటికీ ఇప్పటి వరకు రూ. 1 కోటి 10 లక్షలు వసూల్లు చేయడం జరిగిందని , మిగతా టార్గెట్‌ను కూడా త్వరలో పూర్తి చేస్తామని మార్కెట్ కమిటీ కార్యదర్శి సత్యనారాయణ ప్రభాత వార్తకు సోమవారం తెలిపారు. రైతుల నుండి వారు పండించిన ధాన్యం, మొక్క జొన్న పంటల నుండి ఒక శాతం మార్కెట్ సెష్ చొప్పున తెలంగాణ నుండి ఆంధ్రా వైపుకు రవాణా అవుతున్న పంటల నుండి, ఆంధ్రా నుండి తెలంగాణ వైపుకు రవాణా చేస్తున్న పంటలలో ఒక శాతం మార్కెట్ సెష్ రూపేనే వసూల్లు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

**కొత్త బిల్డింగ్ మంజూరుకు మంత్రి తుమ్మలకు వినతి :**
పూర్వం కట్టినటువంటి వ్యవసాయ మార్కెట్ కార్యాలయం శిథిలావస్థకు చేరడంతో దీని స్థానే నూతన బిల్డింగ్ మంజూరు చేయాల్సిందిగా రాష్ట్ర వ్యవసాయశాఖ, సహకార గిడ్డంగులశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు స్థానిక ఎమ్మెల్యే డా. మట్టా రాఘమయి దయానంద్ ద్వారా నూతనంగా నియామకమైన మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్ తీసుకెళ్లడం జరిగింది. ప్రస్తుతం ఉన్న మార్కెట్ కమిటీ కార్యాలయం పక్కనే ఖాళీ స్థలంలో నూతన బిల్డింగ్ ఏర్పాటు చేయడానికి వీలు పడుతుందని చైర్మన్ దోమ ఆనంద్ మంత్రి తుమ్మలకు వివరించినట్లు చెప్పారు. అదే విధంగా సింగరేణి బాంబ్ బాంబ్ బ్లాస్టింగ్ వల్ల దెబ్బతిని మరమ్మతుకు గురైన కార్యాలయం స్థానే కొత్త బల్డింగ్ నిర్మించాలని సింగరేణి యాజమాన్యం దృష్టికి కూడా తీసుకెళ్లడం జరిగిందని ఏఎంసి చైర్మన్ దోమ ఆనంద్ సోమవారం ప్రభాత వార్తకు తెలిపారు.



# ఎస్‌బిఐటిని సందర్శించిన జెఎన్‌టియు బృందం

**ఖమ్మం, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త:**
అటానమస్ హోదాను దక్కించుకున్న యస్‌బిఐటి కళాశాలను తదనుగుణంగా పాటిస్తున్న ప్రమాణాలను ప్రత్యక్షంగా ప్రదర్శించటం ఆనందాన్ని కలిగించినట్లు జెఎన్‌టియు రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కె.వెంకటేశ్వరరావు తెలిపారు. సోమవారం కళాశాలను సందర్శించిన జెఎన్‌టియు బృందం వరద బాధిత విద్యార్ధులను సిబ్బందిని పరామర్శించినట్లు కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్ధులతోను, సిబ్బందితోను వారు ముఖాముఖీ ముచ్చటించారు. ఈ విద్యాసంవత్సరంలో 100 శాతం ప్రవేశాలు సాధించటంలో కళాశాల మేనేజ్‌మెంట్ మరియు అధ్యాపకుల కీలక పాత్ర వహించినట్లు వారు తెలిపారు. తదనంతర కార్యక్రమంలో వరద బాధిత విద్యార్ధులకు సిబ్బందికి నిత్యావసర వస్తువులను ఆర్ధిక సహాయాన్ని అందించారు. కళాశాలలో ఈ విద్యాసంవత్సరం ప్లేస్మెంట్స్ పొందిన విద్యార్ధులను వారు ప్రత్యేకంగా అభినందించారు. కళాశాలలలోని ల్యాబ్స్ మరియు ఇతర మౌలిక సదుపాయాలను సందర్శించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డా.జి.రాజ్‌కుమార్ కళాశాల ప్రొఫైల్‌ను వారికి వివరించి, కళాశాల అటానమస్ హోదాకు సహకరించిన యూనివర్శిటికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. న్యాక్ ఏ ప్లస్ అటానమస్ హోదాను దక్కించుకున్న తరువాత మొట్టమొదటి సారి తమ కళాశాలను సందర్శించిన జెఎన్‌టియు బృందానికి కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా.జి.ధాత్రి కృతజ్ఞతలు తెలియజేశారు. ఇంకా ఒక విద్యా సంవత్సరం మిగిలి ఉండగానే ప్లేస్మెంట్స్ సాధించిన విద్యార్ధులను బృందానికి పరిచయం చేశారు. ఉద్యోగాలు సాధించటంలో కళాశాల అందించిన వివిధ శిక్షణ కార్యక్రమాలను వారికి వివరించారు. ఈ సందర్భంగా జెఎన్‌టియు రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కళాశాల చైర్మన్ మెమెంటోలతో సత్కరించారు. కళాశాలను సందర్శించిన జెఎన్‌టియు బృందంలో ప్రొఫెసర్ రవీందర్‌రెడ్డి, ప్రొఫెసర్ వెంకటేశ్వరరెడ్డి, ప్రొఫెసర్ రమేష్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డా.కె.అమిత్ బింధాజ్, అకడమిక్ డైరెక్టర్స్ ప్రొ.గంధం శ్రీనివాసరావు, డా.కృష్ణకాంత్, డా.ఎ.వి.వి.శివప్రసాద్, జి.ప్రవీణ్‌కుమార్, డా.జె.రవీంద్రబాబు, డా.యన్.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# ఇంజనీరింగ్ కళాశాలలో వ్యక్తిగత అవగాహన సదస్సు

**ఖమ్మం, విద్యావిభాగం, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త:**



పాలేరు జెఎన్‌టియుహెచ్ ఇంజనీరింగ్ కళాశాలలో వ్యక్తిగత అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ కె.వెంకటేశ్వరరావు రిజిస్ట్రార్ జెఎన్‌టియుహెచ్ ముఖ్య అతిధిగా పాల్గొని విద్యార్ధుల జీవన ప్రగతికి అవసరమైన, ప్రయోజకరమైన విషయాలను ఈ సదస్సు ద్వారా విద్యార్ధులకు వ్యక్తిగత అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వి.వెంకటేశ్వరరెడ్డి, బిఐసిఎస్ డైరెక్టర్ అండ్ చీఫ్ ఇంజనీర్ జెఎన్‌టియు డాక్టర్ బి.రవీంద్రారెడ్డి, ప్రొఫెసర్ డైరెక్టర్ ఆటోన్యూమోస్ కాలేజ్‌స్, జెఎన్‌టియుహెచ్ నోడల్ ఆఫీసర్, డాక్టర్ డి.రమేష్, ప్రొఫెసర్ సిఎస్ఈ, ప్రిన్సిపల్ జెఎన్‌టియుహెచ్ యుసిఈ పాలేరు కళాశాల అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది విద్యార్ధులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# సారు రారు.. విద్యార్థులకు బోధించరు



**కరకగూడెం, ప్రభాతవార్తః**
ప్రభుత్వ పాఠశాలలు బలోపేతానికి ప్రభుత్వం ఎన్ని చర్యలు చేపట్టినప్పటికీ ఉపాధ్యాయుల నిర్లక్ష్యంతో ప్రభుత్వ విద్య వెనకబడుతుంది. తద్వారా ప్రభుత్వ పాటశాలల్లో చేరే విద్యార్థుల సంఖ్య క్రమంగా తగ్గుతుంది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండలం కొత్తగూడెం గ్రామంలోని 1వ తరగతి నుండి 5వ తరగతి వరకు ఉండగా అందులో 23 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. ఉపాధ్యాయుడు సోమవారం బడిని విద్యార్థులకు వదిలి సొంతపనిలో నిమగ్నమయ్యారు. అయితే ఈ క్రమంలో అయన స్థానంలో ఒ ప్రైవేట్ ఉపాధ్యాడిని ఏర్పాటు చేసిఆయన కూడా స్థానికంగా ఉండకపోవడంతో వారంలో రెండు రోజులే బడికి వస్తుంటారని విద్యార్థుల తల్లి దండ్రులు తెలిపారు. ఆ పాఠశాలకు ఇద్దరు ఉపాధ్యాయులు ఉండాలి. కాని ఇటీవల బదిలీపై ఒకరు వెళ్లగా ప్రస్తుతం ఒక్కరే ఉన్నారు. ఆయన కూడా సరిగా రాకపోవడం విద్యార్థుల చదువుల పై ప్రభావం పడుతుందని తల్లి దండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దగ్గరుండి విదార్థులకు విద్యా బుద్ధులు నేర్పించాల్సిన ఉపాధ్యాయుడు, ప్రైవేటు ఉపాద్యాయుడిని ఏర్పాటు చేసి ఆయనకు ఇష్టం వచ్చినప్పుడు బడికి వచ్చినా పాఠశాలకు అలస్యంగా రావడం అలవాటే నని స్థానిక ప్రజలు పేర్కొన్నారు. విద్యార్థుల పేరెంట్స్ అడిగితే ఎదో సాకు చెబుతున్నారని పేర్కొన్నారు..

# కళ్యాణ చక్రవర్తిది ముమ్మాటికీ హత్యే...?

## న్యాయంకోసం ఎంతటి పోరాటానికైనా సిద్ధం

## తాము చెప్పినట్టే ఫిర్యాదు రాయాలంటూ పోలీసుల వత్తిడి

## విలేకరుల సమావేశంలో మృతిని బంధువుల ఆవేదన

**ఖమ్మం, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త:**



మా కుమారుడు కళ్యాణ చక్రవర్తిది ఆత్మహత్య కాదు ముమ్మాటికి హత్యేనని మృతిని తండ్రి మల్లినేని ప్రసాద్, బాబాయిలు మల్లినేని భాస్కర్, వెంకటేశ్వర్లు, మామయ్య వెంకట నారాయణ ఆరోపించారు. ఖమ్మంప్రెస్ క్లబ్‌లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మల్లినేని కళ్యాణ్ చక్రవర్తి (29)గతంలో ఖమ్మంలో ఉద్యోగం చేశాడు. ఆ సమయంలో తన స్నేహితులకు అప్పుగా డబ్బులు ఇచ్చాడన్నారు. ఈ నెల 15న ఇందిరానగర్‌లో గతంలో తాను కిరాయికున్న రూమ్ దగ్గరకు డబ్బుల వసూళ్లకు వెళ్లి అడిగినప్పుడు ఇద్దరు బుల్లెట్‌పై బెదిరించారని కొందరు స్థానికులు చెప్పారని ఆరోపించారు. ఖమ్మం వచ్చిన కళ్యాణ్ చక్రవర్తి సాయంత్రం కన్‌స్ట్రక్షన్ జరుగుతున్న బిల్డింగ్ మీద నుండి పడి చనిపోతు రాత్రికి పోలీసులు సమాచారం ఇచ్చారని ఆవేదన వ్యక్తం చేశారు. మృతదేహన్ని అన్నం శ్రీనివాసరావు ద్వారా మార్చురికి తరలించారన్నారు. కానీ మృతుని తల వెంట్రుకలు గోడపై అతికి ఉన్నాయని, రెండు కాళ్లు, చేయి విరిగిపోయి ఉన్నప్పటికీ ఆత్మహత్యగా సృష్టిస్తున్నారని బాధను వ్యక్తం చేశారు. కళ్యాణ్ చక్రవర్తి ఆత్మహత్య చేసుకునే అంత పిరికివాడు కాదని అప్పు తీసుకున్న వారి నుండి డబ్బులు వసూలు చేయడానికి ఖమ్మం వచ్చాడని అన్నారు. ఆత్మహత్యకాదు ఇది హత్య అని ఫిర్యాదు చేయటానికి వెళితే అక్కడ నేను చెప్పినట్టుగా ఫిర్యాదు రాసిస్తేనే తీసుకుంటామని చెప్పి ఫిర్యాదును పోలీసులు తీసుకున్నారని ఆరోపించారు. ఇప్పటి వరకు ఎటువంటి విచారణ చేపట్టలేదని, మృతుని ఫోన్ కాల్ ఆధారంగా విచారం జరిపితే వాస్తవాలు వెలుగులోకి వస్తాయన్నారు. తాము ఎంతటి న్యాయ పోరాటానికి సిద్ధమని జిల్లా అధికారులు పూర్తిస్థాయిలో విచారణ జరిపి తమకు న్యాయం చేయాలని వేడుకున్నారు.

# మంత్రి తుమ్మల సుడిగాలి పర్యటన





**- రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఏకగ్రీవానికి దృష్టి పెట్టండి**
**- తండాకు అడిగిన వెంటనే వరాల జల్లు**
**- నా నమ్మకాన్ని నిలబెడితే మరో 25 లక్షలు నిధులు**
**- వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

**రఘునాథపాలెం సెప్టెంబర్ 23, ప్రభాతవార్త :**

రాష్ట్ర వ్యవసాయ, సహకార, చేనేత, జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, సోమవారం మారుమూల రాంక్యా తండాలో మంత్రి తుమ్మల సుడిగాలి పర్యటన చేశారు. మండల పరిధిలోని ఈ తండాలో ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ తండాల సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. పూర్తిగా లంబాడీలు నివసిస్తున్న ఈ తండాలో ఇందిరమ్మ ఇండ్లు, సిసిరోడ్లు, రైతువేదిక ప్రహరీ నిర్మాణం, ఆరోగ్య ఉపకేంద్రం, లైబ్రరీ, విద్యుత్‌లైను ఏర్పాటుకు సభాముఖంగా హర్షధ్వానాల మధ్య మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. ఫించన్లు రానటువంటి వారందరి వద్దనుండి దరఖాస్తులు స్వీకరించి మంజూరు పత్రాలు జారీ చేయాలని తాహశీల్దార్ లూథర్ విల్సన్‌ను ఆదేశించారు. రేషన్‌కార్డు లేని చాలామంది మంత్రి దృష్టికి తీసుకువెళ్లడంతో అక్టోబర్ 2 గాంధీ జయంతి రోజునుండి డిజిటల్ కార్డులు అందచేయడం జరుగుతుందన్నారు. రానున్న సర్పంచ్ ,ఎంపిటీసీ ఎన్నికలను ఏకగ్రీవం చేసుకోవాలని ఒకే తండాలో ఇన్ని వరాలు ప్రకటించి మంజూరు చేసిన తరుణంలో నా నమ్మకాన్ని నిలబెడితే మరో 25 లక్షలు నిధులు తండా అభివృద్ధికి కేటాయిస్తానని హామీ ఇచ్చారు. ఈ తండాలో ఫ్లోరైడ్ వల్ల 30 మంది పై చిలుకు మరణించిన సందర్భాన్ని దృష్టిలో పెట్టుకొని ఆరోగ్యకేంద్రం లేకపోవడం వల్ల గిరిజనులు ఇబ్బంది పడుతున్నారుని దీని మంజూరుకు హైద్రాబాద్ లోని ఉన్నత అధికారులతో మాట్లాడి ఏర్పాటు చేయిస్తానని స్పష్టం చేశారు. తండాకు చెందిన ప్రముఖ కాంగ్రెస్ నాయకుడు తేజావత్ వెంకన్నలలిత దంపతులు మంత్రికి ఎదురేగి పుష్పగుచ్చాన్ని అందించి సభాస్థలి వరకు ర్యాలీతో తోడ్కొని వెళ్లారు. ప్రముఖ బంజారా సీనియర్ నాయకుడు మాళోత్ సంతూనాయక్ ఆధ్వర్యంలో మంత్రి సమక్షంలో పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి మెడలో కండువాలు వేసి స్వాగతించారు. ఈ సభలో మాజీ ఎంపీటీసీ తేజావత్ రామీ, వెంకన్నలలితతో పాటు వాంకుడోత్ నందా, కేళోత్ సక్రు, అజ్మీరా బిచ్చు, గుగులోతు నందా, గుగులోతు రమేష్, తేళ్లూరి వెంకటేశ్వర్లు కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచుకున్నారు. మంత్రి వెంట రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఛైర్మన్ రాయల నాగేశ్వరరావు, డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, నాయకులు తాతా రఘురామ్, దిరిశాల చినవెంకటేశ్వర్లు, సాధు రమేష్‌రెడ్డి, గుత్తా వెంకటేశ్వరరావు, ఎరగర్ల హనుమంతరావు, మలీదు జగన్ తదితరులు పాల్గొన్నారు.




ఖమ్మం, కార్పొరేషన్, రఘునాథపాలెం, కల్లూరల్, ఖమ్మం రూరల్



## రెజొనెన్స్ ఇన్ఫోస్కూల్ విద్యార్థులకు జోనల్ గేమ్స్ కబడ్డీలో ద్వితీయ బహుమతి

**ఖమ్మం విద్యావిభాగం, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించు అండర్-16 స్కూల్ గేమ్స్ జోనల్ నార్త్ లెవల్ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ వారు నిర్వహించిన జోనల్ లెవల్ క్రీడా పోటీలలో రెజొనెన్స్ ఇన్ఫోస్కూల్ విడివోస్ కాలనీ పాఠశాల క్యాంపస్ సీనియర్ బాలుర కబడ్డీ జట్టు ఫైనల్లో అత్యంత పోటిని ఎదుర్కొని ద్వితీయ బహుమతి సాధించారని పాఠశాల డైరెక్టర్ ఆర్.వి.నాగేంద్రకుమార్ ఒక ప్రకటనలో తెలియజేశారు. జోనల్ స్కూల్ గేమ్స్ పోటీలలో మంచి ప్రతిభ కనబరిచి ద్వితీయ బహుమతి సాధించిన కబడ్డీ బాలుర జట్టును డైరెక్టర్ నీలిమా మెమెంటో బహుకరిస్తూ ప్రతి విద్యార్థికి మెడల్ బహుకరించారు. ఈ సందర్భంగా మేడమ్ మాట్లాడుతూ తమ పాఠశాల విద్యార్థులు చదువుతో పాటు క్రీడాంశాలలో అత్యంత ప్రతిభ కనబరుచుటకు సాక్షంగా మా విద్యార్థులు చక్కటి ప్రతిభ కనబరిచి అర్బన్‌లో 20 పాఠశాలలు పాల్గొన్న ఈ ఆటల పోటీలలో ద్వితీయ బహుమతి సాధించారని విద్యార్థుల కృషిని కొనియాడారు. ప్రిన్సిపాల్ టి.గోపాలకృష్ణ క్రీడాకారులకు పిఈటి రవికుమారుకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. అదే విధంగా జిల్లా స్థాయిలో జరుగు అండర్ -16 గేమ్స్‌కి ముగ్గురు విద్యార్థులు ఎంపిక కావడాన్ని ప్రిన్సిపాల్ గోపాలకృష్ణ ప్రశంసించారు.

# సంక్రాంతి లోపు సన్న బియ్యం

**అక్టోబర్ 2నుంచి ప్రజలందరికీ స్మార్ట్‌కార్డులు**
**-ప్రతిపక్ష పార్టీల ఆటలు కట్టించేందుకు వెనకుడుగు వేయం**
**-మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడి**
**-రాష్ట్రంలో అన్ని వ్యవసాయ మార్కెట్‌లను ఆధునీకరణ చేస్తా-మంత్రి తుమ్మల వెల్లడి**




**నేలకొండపల్లి, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త:**

వచ్చే నెల అక్టోబర్ 2వ తేదీ నుంచి రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలకు స్మార్టుకార్డులు ఇవ్వనున్నట్లు రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచారశాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. సంక్రాంతి లోపు స్మార్ట్‌కార్డు ఉన్న వారందరికి సన్నబియ్యం ఇవ్వనున్నట్లు ఆయన చెప్పారు. ప్రతిపక్ష పార్టీల ఆటలను కట్టించే దాంట్లో వెనకడుగు వేయబోమని ఆయన తీవ్రంగా హెచ్చరించారు. సోమవారం రాత్రి నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డు నందు వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గం కమిటీ ఛైర్మన్‌గా వెన్నపూల సీతారాములు ఇతర పాలకవర్గం కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవం విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని గజమాలతో ఘనంగా సత్కరించారు. అంతకు ముందు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మోటార్ బైక్‌లతోను, కోలాట బృందాలతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం జరిగిన సభలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ వరదల వలన ప్రజలు, రైతులు తీవ్రంగా నష్టపోయారని ఆయన చెప్పారు. కేంద్రం ఒక్క పైసా సహాయం చెయ్యలేదని ఆయన అన్నారు. నీట మునిగిన పంటలకు ఎకరానికి రూ.10వేలు ఇస్తామని ఆయన చెప్పారు. రెండు రోజులలో రైతులకు పంట నష్టపరిహారంగా మొదటి విడతగా రూ.10వేలు ఇస్తామని ఆయన చెప్పారు. తెగిన సాగర్ కాలువలను మరమ్మత్తులు చేయిస్తున్నామని, రేపటి కల్లా పాలేరు దిగువన ఉన్న రైతులు అందరికి సాగునీరు అందిస్తామని ఆయన చెప్పారు. కాళేశ్వరం, మిషన్ భగీరథ పేరులతో బిఆర్‌ఎస్ పార్టీ నాయకులు లక్షల కోట్లు దోచుకున్నారని ఆయన విమర్శించారు. రైతుల పట్ల బిఆర్‌ఎస్ నాయకులు కపటప్రేమ చూపిస్తున్నారని ఆయన అన్నారు. నేను రాజీనామా చేస్తానని చేసిన ఛాలెంజ్‌కు కేటిఆర్, హరీష్‌రావులు సమాధానం చెప్పలేదన్నారు. నిరంతరం ప్రజల కోసం పని చేసే ప్రభుత్వంను విమర్శించే హక్కు బిఆర్‌ఎస్ నాయకులకు లేదని ఆయన చెప్పారు. నా ఇల్లు బఫర్ జోన్‌లో ఉంటే కూల్చేయమని హైడ్రా కమీషనర్‌ను ఆదేశించానని ఆయన చెప్పారు. రాష్ట్రం లోని పేదోళ్ళు గెలిపించుకున్న ఇందిరమ్మ ప్రభుత్వాన్ని కూల్చేయాలని చూస్తున్నారని ఆయన ఆరోపించారు. బావా, బావమర్దులైన హరీష్‌రావు, కేటిఆర్‌లు ఇద్దరిలో ఎవ్వరు, ఎవ్వరికి వెన్నుపోటు పొడుచుకుంటారో ప్రజలకు తెలుసునని ఆయన చెప్పారు. ఇంకా రూ13వేల కోట్లు రుణమాఫీ చేయాలని వాటిని కూడా చేస్తామని ఆయన చెప్పారు. ప్రతి నియోజకవర్గంలో 3వేల 5వందల ఇందిరమ్మ ఇళ్ళు కట్టించి ఇస్తామని ఆయన చెప్పారు. ఈ పంట నుంచే సన్నవడ్లకు రూ.500లు బోనస్ ఇస్తామని ఆయన చెప్పారు. రాష్ట్రంలో ప్రజల కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తున్నదని ఆయన చెప్పారు. రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, కోఆపరేటివ్, హ్యాడ్‌లూమ్స్, టెక్స్‌టైల్స్ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రం లోని అన్ని వ్యవసాయ మార్కెట్‌లను ఆధునీకరణ చేస్తామని ఆయన చెప్పారు. దేశంలో ఒకే ఏడాది మొదటి పంట కాలంలో రూ.31వేల కోట్లు రైతులకు రుణమాఫీ చేసిన ఘనత రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందని ఆయన చెప్పారు. రైతులకు పంట ఇన్స్‌రెన్స్ చేసి ప్రభుత్వమే ప్రీమియం చెల్లిస్తుందని ఆయన చెప్పారు. జిల్లాలో రహదారులు అన్నీ అభివృద్ధి చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఛైర్మన్ రాయల నాగేశ్వరరావు, రాష్ట్ర నీటిపారుదల అభివృద్ధి సంస్థ ఛైర్మన్ మువ్వా విజయబాబు, డిసిసి అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గా ప్రసాదు, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, జిల్లా కాంగ్రెస్ నాయకులు శాకమూరి రమేష్, సామినేని వెంకటేశ్వరరావు, మండల కాంగ్రెస్ నాయకులు బొడ్డు బొందయ్య, రాయపూడి నవీన్, లక్కం ఏడుకొండలు, చెరువు స్వర్ణ, రేగూరి వాసవి, మామిడి వెంకన్న, జెర్రిపోతుల సత్యనారాయణ, వల్లాల రాధాకృష్ణ, బచ్చలకూరి నాగరాజు, జెర్రిపోతుల అంజనీ, వ్యవసాయ మార్కెట్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి సిపిఎం, సిపిఐ పార్టీల నాయకులు పలు సమస్యల పరిష్కారం కోరుతూ వేర్వేరుగా వెళ్ళి వినతిపత్రాలను అందచేసారు.








# ఐటీఐలో స్పాట్ అడ్మిషన్లకు ధరఖాస్తులు ఆహ్వానం

**- మణుగూరు ప్రభుత్వ ఐటీఐ ప్రిన్సిపాల్, జిల్లా కన్వీనర్ బడుగు ప్రభాకర్**

*మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 23 :*

జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు ఐటీఐలలో 5వ విడత స్పాట్ అడ్మిషన్ల కోసం ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మణుగూరు ప్రభుత్వ ఐటీఐ ప్రిన్సిపాల్, జిల్లా కన్వీనర్ బడుగు ప్రభాకర్ తెలిపారు. ఆయన సోమవారం తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. ఈ నెల 23 నుంచి 28వ తేదీ వరకు ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నా మన్నారు. మణుగూరు ప్రభుత్వ ఐటీఐలో డ్రాఫ్ట్‌మెన్ సివిల్, డీజిల్ మెకానిక్, కంప్యూటర్ ప్రోగ్రాం అసిస్టెంట్(కోప) కోర్సులలో సీట్లు ఖాళీగా ఉన్నట్లు తెలిపారు. గతంలో ధరఖాస్తు చేసుకొని సీటురానివారు ఆన్‌లైన్‌లో ఆప్షన్ పెట్టుకోవాలన్నారు. ఇప్పటివరకు ధరఖాస్తు చేసుకోని వారు కొత్తగా



ధరఖాస్తు చేసుకోవాలన్నారు. అర్హత ఆసక్తి కలిగిన విద్యార్థులు ఆన్‌లైన్‌లో ధరఖాస్తు చేసుకున్నవారు ఈ నెల 25నుంచి చేరదలచిన ఐటీఐకి వెళ్లి సీటు పొందాలని తెలిపారు. ఈ చివరి అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పూర్తి వివరాల కోసం 9440206990కు ఫోన్‌చేసి తెలుసుకోవాలని ఆయన తెలిపారు.

## రామగుండం థర్మల్‌స్టేషన్‌ను జెన్కో నిర్మించాలి

**- మణుగూరులో బీటీపీఎస్ సీఈకి టీజీపీఈఏ వినతి**

*మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 23 :*



రామగుండం థర్మల్‌స్టేషన్(ఆర్‌టీఎస్) 800మెగావాట్ల విద్యుత్ కేంద్రాన్ని టీజీ జెన్కో ఆధ్వర్యంలోనే నిర్మించాలని కోరుతూ తెలంగాణ స్టేట్ పవర్ ఇంజనీర్స్ అసోసియేషన్(టీజీపీఈఏ) నాయకులు సోమవారం మణుగూరులో బీటీపీఎస్ సీఈ బిచ్చన్నను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ రీజనల్ అధ్యక్షులు బి.రవిప్రసాద్, నాయకులు సిహెచ్ రాజబాబు, రవితేజ, సాయి, రాము, ఆనంద్‌ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి స్వచ్చతా స్పెషల్ క్యాంపెయిన్

*మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 23 :*



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా మణుగూరుఓసీ నందు సోమవారం స్వచ్ఛతా స్పెషల్ క్యాంపెయిన్ 4.0 కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్ పాల్గొని 500మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్వచ్ఛతా స్పెషల్ క్యాంపెయిన్ యొక్క ముఖ్యఉద్దేశ్యం అన్నిరకాల పెండింగ్ పనులను క్లియర్ చేయడంతో పాటు పరిసరాల పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణ తదితర అంశాలపై దృష్టిపెట్టడమే అన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఎస్వోటూ జీఎం డి.శ్యాంసుందర్, ఏజీఎం(సివిల్) డి.వెంకటేశ్వర్లు, ఏఎస్‌వో వెంకటరామారావు, పీవో శ్రీనివాసాచారి, డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్, డీజీఎం(పర్చేజ్) శ్రీనివాసమూర్తి, డీజీఎం(ఫైనాన్స్) అనురాధ, డీజీఎం(క్వాలిటీ) వెంగలరావు, మణుగూరు ఓసీ మేనేజర్ రాజేశ్వరరావు, సేఫ్టీ ఆఫీసర్ భాస్కర్‌రావు, మధుబాబు, జె.శ్రీనివాసరావు, పీబీ.అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

## అనుమానిత వ్యక్తుల సమాచారం అందించండి

**డిఎస్‌పి రవీందర్ రెడ్డి**

*పినపాక, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త*



మావోయిస్టు వారోత్సవాల నిర్వహణ నేపథ్యంలో మణుగూరు డిఎస్‌పి రవీందర్ రెడ్డి, స్థానిక సిఐ వెంకటేశ్వరరావు, ఎస్ఐ రాజ్‌కుమార్‌తో కలిసి మండల పరిధిలోని గోదావరి పరివాహక ప్రాంతాలను స్వయంగా పరిశీలించారు. అనంతరం డిఎస్‌పి మాట్లాడుతూ అనుమానిత వ్యక్తులు కనిపిస్తే వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. అసాంఘీక శక్తులకు సహకరించి చట్టపరమైన కేసుల పాలవ్వద్దని సూచించారు. వలస ఆదివాసీ గ్రామాల్లో సైతం పోలీసు శాఖ ఆధ్వర్యంలో అనేక కార్యక్రమాలు చేపట్టినట్టుగా తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక పోలీసు సిబ్బంది, సిఆర్‌పిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉపాధ్యాయురాలు మృతిపట్ల సంతాపం

*మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 23 :*



మణుగూరు టీజీటీడబ్ల్యూఆర్‌జేసీ (జీ) పనిచేస్తున్న ఉపాధ్యాయురాలు పూనం గిరిజావేణి అనారోగ్యంతో మృతిచెందడంతో సోమవారం ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, సిబ్బంది సంతాపం తెలిపారు. ప్రిన్సిపాల్ వి.రాణి, ఉపాధ్యాయులు ప్రతిభ, జె.సుజాత, ఐ.వసంత, వై.నాగేశ్వరరావు, అనసూర్య, నిఖిత పాల్గొన్నారు.

## నల్లబ్యాడ్జీలు ధరించి విధులకు హాజరైన కార్మికులు

*మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 23 :*



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో అన్ని గనులు, డిపార్టుమెంట్లలో కార్మికులు టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో సోమవారం నల్లబ్యాడ్జీలు ధరించి విధులకు హాజరయ్యారు. 2023-24 సంవత్సరానికి గాను సింగరేణి సంస్థ సాధించిన వాస్తవ లాభాల్లో 33శాతం రూ.1550కోట్లు కార్మికుల లాభాలవాటాగా పంపిణీ చేయాల్సి ఉండగా కేవలం రూ.7960కోట్లు మాత్రమే లాభాలవాటాగా చెల్లిస్తామని సింగరేణి సంస్థ యాజమాన్యం, రాష్ట్రప్రభుత్వం ప్రకటించడంతో కార్మికులు నిరసనగా నల్లబ్యాడ్జీలు ధరించి విధులకు హాజరైనట్లు టీబీజీకేఎస్ ఏరియా బ్రాంచి ఉపాధ్యక్షులు నాగెల్లి వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ నాయకులు ఇస్మాయిల్, రామాచారి, పవన్‌కుమార్, నాగేశ్వరరావు, మస్తాన్, ముఖేష్, వినయ్‌కుమార్, ఇమ్రాన్, శ్రీకాంత్, మురళీకృష్ణ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కార్మికవర్గం ఐక్యంగా పోరాడాలి

**- అఖిలపక్ష కార్మికసంఘాల నాయకులు**

*మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 23 :*

కేంద్రప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా, 4లేబర్‌కోడ్‌ల రద్దుకు కార్మికవర్గం ఐక్యంగా పోరాడాలని మణుగూరు మండల అఖిలపక్ష కార్మికసంఘాల నాయకులు పిలుపునిచ్చారు. సోమవారం మండలంలో కార్మికవ్యతిరేక విధానాలకు, 4లేబర్‌కోడ్‌ల రద్దుకై బ్లాక్‌డేగా నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. కేంద్రప్రభుత్వం 4లేబర్‌కోడ్‌లను వెంటనే రద్దుచేయాలని డిమాండ్ చేశారు. తొలుత మణుగూరు లేబర్ అధికారి కార్యాలయం ముందు అఖిలపక్ష కార్మికసంఘాల ఆధ్వర్యంలో లేబర్‌కోడ్ పత్రులను దహనంచేసి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్.మధుసూదన్‌రెడ్డి, జి.శ్రీనివాస్, డి.సుధాకర్, జి.వెంకటేశ్వర్లు, ఎస్.సాంబశివరావు, పి.సంజీవరెడ్డి, ఆర్.భిక్షం, తోట రమేష్, జక్కుల రాజబాబు, సంపత్, సర్వర్, వీరమల్లు, రాములు, రామకృష్ణ, రాజ్‌కుమార్, రవి పాల్గొన్నారు.



## వరద బాధితులకు న్యాయం చేయాలి

**- మణుగూరు ఏరియా జీఎం కార్యాలయం ఎదుట ధర్నా**

*మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 23 :*



మణుగూరులో వరదబాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ మణుగూరు ఏరియా జీఎం కార్యాలయం ఎదుట సోమవారం వరదముంపు గ్రామాల ప్రజలు ధర్నా నిర్వహించారు. మణుగూరు పట్టణంలో భారీ నిర్వహించిన వరదబాధితులు ప్రదర్శనగా జీఎం కార్యాలయానికి చేరుకొని ధర్నా నిర్వహించారు. మణుగూరు పట్టణానికి వరదరాకుండా నివారించాలని డిమాండ్ చేశారు. ఏరియా జీఎం హామీనిచ్చేవరకు ధర్నా విరమించేది లేదని భీష్మించుకొని కూర్చున్నారు. ఈ విషయం తెలిసి మణుగూరు సీఐ సతీష్‌కుమార్ వరదబాధితులు, సింగరేణి అధికారులతో చర్చించి ఆందోళన విరమింపజేశారు. అనంతరం ఏరియా ఎస్వోటూ జీఎం డి.శ్యాంసుందర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వరదబాధితులు తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

**సబ్‌ఇన్స్‌పెక్టర్ రాజ్ కుమార్**

*పినపాక, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త*



సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉంటూ అవగాహన కలిగి ఉండాలని ఇ.బయ్యారం ఎస్ఐ రాజకుమార్ సూచించారు. సోమవారం ఆయన పోలీసుస్టేషన్‌లో మాట్లాడుతూ సైబర్ క్రైం, మత్తు పదార్థాల వినియోగం వలన కలిగే నష్టాలను వివరించారు. ఫేక్‌లోన్ యాప్‌లతో సామాజిక మాధ్యమాల్లో లింక్‌లను పంపి ఇన్వెస్ట్‌మెంట్ చేయాలని నమ్మించడం, ఆన్‌లైన్‌లో జాబ్స్ పేరుతో వర్కు ఫ్రం హోం అంటూ ఎక్కువ డబ్బులు సంపాదించొచ్చు అంటూ పలు రకాలుగా మోసగించడానికి ప్రయత్నిస్తున్నారని అన్నారు. ఇలాంటి నేపథ్యంలో ప్రజలు జాగ్రత్తగా ఉంటూ తమ చుట్టుపక్కల వారిని సైతం జాగ్రత్తపరచాలని సూచించారు. ఈజీ మనీ కోసం అత్యాశకు పోయి మోసమపోవద్దని సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని కోరారు. ముఖ్యంగా యువత మత్తు పదార్థాలకు బానిస కాకూడని, వాటివల్ల జీవితం నాశనం అవుతుందని తెలిపారు. విద్యార్థులు మాదక ద్రవ్యాలకు అలవాటు పడకుండా తల్లిదండ్రులు, పాఠశాలల నిర్వాహకులు జాగ్రత్తలు పాటించాలని, ప్రతి ఒక్కరూ బాధ్యతగా తమ చుట్టుపక్కల తెలిసిన వ్యక్తులు గాని, స్నేహితులు గాని, మత్తు పదార్థాలకు బానిసైనట్లు తెలిసిన, రవాణా, అమ్మకం, వినియోగం గురించి ఎటువంటి సమాచారం ఉన్నా వెంటనే దగ్గరలో ఉన్న పోలీసు స్టేషన్‌లో గాని లేదా 19725, 1005, 1930కు సమాచారం అందించాలని కోరారు.

## ఆదివాసీ గ్రామాల్లో వైద్యశిబిరాల ఏర్పాటు

*పినపాక, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త*

మండల పరిధిలోని వలస ఆదివాసీ గ్రామాల్లో వైద్యుల ఆధ్వర్యంలో వైద్యశిబిరాలు నిర్వహిస్తున్నామని మండల కేంద్రంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు దుర్గాభవాని తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం వలస ఆదివాసీ గ్రామాలైన ఇప్పలగుంపు, రావిశెట్టి గూడెం, తోగ్గూడెం గ్రామాల్లో వైద్యశిబిరాలు నిర్వహించి గ్రామస్తులకు రక్త పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశామని వైద్యురాలు దుర్గాభవాని తెలిపారు. అదేవిధంగా ప్రజలు తమ ఆవాస పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని గ్రామస్తులు అవగాహన కల్పించారు. ఇంటి పరిసరాల్లో మురుగు నీటి నిల్వలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్లాస్టిక్ వస్తువుల్లో నీరు నిల్వ ఉంటే దోమల అధికంగా వ్యాప్తి చెందిన ప్రాణాంతకమైన డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ వ్యాధులు వచ్చే అవకాశం ఉందన్నారు. మెడికల్ ఆఫీసర్, హెచ్‌ఈఓ హన్మంతు, హెల్త్ అసిస్టెంట్ ప్రవీణ్, ఎంఎల్ హెచ్‌పిలు, ఆశాలు పాల్గొన్నారు.

## టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం



రుద్రంపూర్, సెప్టెంబర్ 23 - (ప్రభాతవార్త):
టీబీజీకేఎస్ చీఫ్ జనరల్ సెక్రటరీ కాపు కృష్ణ ఆధ్వర్యంలో సింగరేణి సంస్థ సాధించిన నికర లాభం రూ.4701 కోట్లపై ప్రకటించిన 33 శాతం వాటా ఇవ్వాలని, సింగరేణిపై రాష్ట్ర ప్రభుత్వ జోక్యం తగ్గించాలని డిమాండ్ చేస్తూ హెడ్డాఫీస్ ఎదుట రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రూ.4701 కోట్ల నికర లాభం ప్రకటించి ప్రభుత్వం రూ.2289 కోట్లు సంస్థ అభివృద్ధి కోసం అని పక్కన పెట్టి, మిగిలిన 2412 కోట్లలో 33 శాతం ఇస్తామనడం ప్రభుత్వ ద్వంద వైఖరికి నిదర్శనం అన్నారు. రూ.4701 కోట్లలో 33 శాతం కార్మికులకు రూ.1550 కోట్లు పంచగా మిగిలిన 67 శాతం 3150 సంస్థ డెవలప్‌మెంట్ కోసం వాడాలని గతంలో ఎప్పుడూ లేనిది కొతనత వరవడితో కొంత అమౌంట్ పక్కన పెట్టడం సరైంది కాదని అన్నారు. వెంటనే 4701 కోట్ల నికర లాభాల్లో 33 శాతం వాటా చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తుమ్మ శ్రీనివాస్, కాపు సీతాలక్ష్మీ, దామోదర్, బదావత్ శాంతి, భూక్యా సోనా, వేముల ప్రసాద్‌బాబు, అంబుల వేణుగోపాల్, వసికర్ల కిరణ్‌కుమార్, కాగితపు విజయ్‌కుమార్, బూర్గుల రవికుమార్, సూరజ్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## వార్డులో పోషణ్ మాసం



కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 23 - (ప్రభాతవార్త):
మున్సిపాలిటీ పరిధిలోని 19వ వార్డు లెనిన్‌నగర్ అంగన్‌వాడీ కేంద్రంలో సోమవారం పోషణ్ మాసం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా గర్భిణీలకు సీమంతాలు చేశారు. చిన్న పిల్లలకు అన్నప్రాసనలు, అక్షరాభ్యాసం చేయించారు. కౌన్సిలర్ మాట్లాడుతూ... అంగన్‌వాడీలో ఇస్తున్నటువంటి పోషకాహారంపై పిల్లల తల్లులకు అవగాహన కల్పించి ప్రతిజ్ఞ చేయించడం జరిగిందని అన్నారు. కౌన్సిలర్ బండి నరసింహారావు, సరోజిని, అంగన్‌వాడీ టీచర్లు సత్యవతి, లక్ష్మీ, ఆయాలు, ఆర్పీ రాధిక పాల్గొన్నారు.

## తెలుగు యూనివర్సిటీకి పొట్టి శ్రీరాములు పేరును కొనసాగించాలి

కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 23 - (ప్రభాతవార్త):



తెలుగు విశ్వవిద్యాలయానికి పొట్టి శ్రీరాములు పేరును కొనసాగించాలని ఆర్యవైశ్య మహాసభ నేతలు కోరారు. ఈ మేరకు జిల్లా ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావును కలిసి వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు దారా రమేష్ మాట్లాడుతూ... దేశ స్వాతంత్ర్య పోరాటంలో తనదైన పాత్ర పోషించి తెలుగు భాషాభిమానుల అభిమానం చూరగొన్న అమరజీవి పొట్టి శ్రీరాములు పేరును తెలుగు యూనివర్సిటీ నుంచి తొలగించడం బాధాకరమన్నారు. ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం 58 రోజులు ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణత్యాగం చేసిన మహనీయుడు పొట్టి శ్రీరాములు అని కొనియాడారు. అటువంటి మహనీయుడి పేరును తొలగించే శ్రీరాములు ఏ ప్రాంతానికో, ఏ రాష్ట్రానికో చెందిన వ్యక్తికాదని దేశం గర్వించదగ్గ నాయకుడని అన్నారు. ఈ కార్యక్రమంలో పెండ్యాల విజయభాస్కర్, ఎలుగూరి నగేష్‌కుమార్, తాతా శ్రీనివాస్, దారా యుగంధర్, పెండ్యాల ప్రసాదరావు, దారా నగేష్, పల్లెర్ల చంద్రశేఖర్, పసుమర్తి రామభద్రం తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలి: డీఈవో

టేకులపల్లి, (ప్రభాతవార్త, సెప్టెంబర్ 23:



టేకులపల్లి మండలంలోని ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని భద్రాద్రి కొత్తగూడెం డీఈవో వెంకటేశ్వరచారి అన్నారు. టేకులపల్లి మండలంలోని బొమ్మనపల్లి, లాలుతండా పాఠశాలలో సోమవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ మేరకు పాఠశాలలో విద్యార్థుల సామర్థ్యాన్ని పరిశీలించారు. తరగతి గదిలో ఫోన్‌లో మాట్లాడకుడదని విద్యార్థులు సామర్థ్యాన్ని పెంపొందించాలని అన్నారు.

## మంత్రి పొంగులేటి, భద్రాద్రి కలెక్టర్‌కు వినతి

టేకులపల్లి, (ప్రభాతవార్త, సెప్టెంబర్ 23:



టేకులపల్లి మండలంలోని ఏకలవ్య మోడల్ స్కూల్‌లో టీజీటీ హిందీ టీచర్‌గా పనిచేస్తుండగా తన ప్లేస్‌లో వేరే టీచర్‌ని నియమించి తనను అన్యాయంగా తొలగించారని సోమవారం ఇల్లందులో మంత్రి పొంగులేటి కార్యక్రమంలో వినతి పత్రం అందజేసినట్లు ప్రేమ్‌లాల్ తెలిపారు. పుట్టుకతో వికలంగుడైన నాకు జీవనాధారమైన హిందీ టీచర్ ఉద్యోగం లేకపోవడంతో భార్య, ఇద్దరు పిల్లల పోషణ భారంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశాడు. ఉద్యోగం నుంచి తనను ఎవరు తొలగించారని మంత్రి పొంగులేటి బాధితుడిని అడిగారు ఈ క్రమంలో భద్రాచలం ఐటీడీఏ పీవో తొలగించారని తెలపడంతో పీవోను పిలిచి సమస్యను పరిష్కరించాలని మంత్రి పొంగులేటి సూచించారు. అన్ని సర్టిఫికెట్స్ తీసుకొని భద్రచాలం రావాలని పీవో తెలిపినట్లు ప్రేమ్‌లాల్ తెలిపారు.

## నవత స్కూల్ పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**- 32 సంవత్సరాల తర్వాత ఈ కలయిక**



పాల్వంచ, సెప్టెంబర్ 23 - (ప్రభాతవార్త):
హాయ్... బాగున్నావా... ఎలా ఉన్నావ్... ఏం చేస్తున్నావ్... ఎక్కడ ఉంటున్నావ్.. పిల్లలు ఏం చేస్తున్నారు... అంటూ ఓ పాఠశాలలో చదువుకున్న విద్యార్థులంతా కుశల ప్రశ్నలు వేసుకున్నారు. ఒకరి నొకరు ఆలింగనం చేసుకొని యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఆ విద్యార్థులంతా పాల్వంచ పట్టణంలోని నవత పబ్లిక్ స్కూల్‌లో సుమారు 32 సంవత్సరాల క్రితం పదవ తరగతి చదువుకున్న విద్యార్థులు ఎందుకో వాళ్లంతా కలుసుకోవాలనుకున్నారు. అనుకోవడమే తరువాయి వాళ్ల ఆలోచనలకు పదును పెట్టారు. తమ తోటి మిత్రులంతా ఒకే వేదిక మీదికి రావాలనే తపనతో ఎవరెవరు, ఎక్కడెక్కడ ఉన్నారో అన్వేషణ ప్రారంభించారు. కొద్ది రోజుల్లోనే వారంతా పట్టణంలోని కేఎస్పీ రోడ్‌లో ఉన్న వాసవీ ఫంక్షన్ హాల్‌లో కలుసుకున్నారు. ఎప్పుడో చిన్నప్పుడు కలిసి చదువుకున్న వారంతా ఒక్క సారిగా కలవడంతో వాళ్ల ఆనందానికి హద్దులు లేకుండా పోయాయి. అబ్బా ఎంత మారిపోయావ్... పదవ తరగతిలో ఎలా ఉండే వాళ్లం ఇప్పుడు ఎలా ఉన్నాయి... అంటూ కుశల ప్రశలు వేసుకున్నారు. తమ చిన్న నాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. ఈ సందర్భంగా అలనాటి విద్యార్థులంతా ఒకరికొకరు పరిచయం చేసుకొని 32 సంవత్సరాలు అనుభవాన్ని తోటి విద్యార్థులతో కలిసి ఆనందంగా పంచుకున్నారు. ఈ సందర్భంగా తమకు పాఠాలు బోధించిన గురువులైన బండి జానకి రాములు, ఎండీ జైనుల్లాబుద్దీన్, శంకర్, ఇంతియాజ్ బేగం, శ్రీవాణి, మంగ, అంజలి, ఆంధ్రవాణిలను పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించి జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు దోమల ప్రవీణ్, కిరణ్, హరికృష్ణ, ప్రవీణ్, సాయి శ్రీను, రమేష్, నారాయణ, మోహన్‌రావు, వీరయ్య, నరేందర్‌రెడ్డి, కిషోర్, రత్నజీ, జయప్రకాష్, రామకృష్ణ, తులసీరాం, బండి కవిత, లత, కృష్ణకుమారి, శైలజ, స్మిత, ఇందుశ్రీ, లక్ష్మీ, విజయలక్ష్మీ, మంజుల తదితరులు పాల్గొన్నారు.




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## మంత్రి పొంగులేటి దృష్టికి పట్టణ సమస్యలు

ఇల్లెందు, సెప్టెంబర్ 23, (ప్రభాతవార్త):
ఇల్లెందు పట్టణంలోని పలు సమస్యలను మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి దృష్టికి తీసుకొచ్చారు. మండలంలోని బొజ్జాయిగూడెం వద్ద సోమవారం జరిగిన ఇల్లెందు నియోజకవర్గ సమీక్ష సమావేశానికి మంత్రి హాజరయ్యారు. 76జీఓ ద్వారా దరఖాస్తు చేసుకున్న వారికి ఇళ్ల పట్టాలివ్వాలని, అసంపూర్తిగా ఉన్న 240 డబుల్ బెడ్‌రూంలను పూర్తి చేసి అర్హులైన వారికి ఇవ్వాలని, ఆర్ అండ్ ఆర్‌లోని గిరిజన్ భవన్‌ను అందుబాటులోకి తీసుకురావాలని, పూర్తి అయిన రాజీవ్ గృహకల్ప ఇండ్లను పేదలకు ఇవ్వాలని, మున్సిపాలిటీ పరిధిలోని ప్రభుత్వ హూములు అన్యాక్రాంతం కాకుండా కాపాడాలని కోరారు. పట్టణంలోని అనేక వార్డుల్లో మిషన్ భగీరథ నీళ్లు రావడంలేదని, మిగిలిపోయిన పనులను పూర్తి చేయించాలని, జెకె కాలనీలోని లైబ్రరీని వాడకంలోని తీసుకురావాలని విన్నవించారు. త్వరలోనే సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు.

## ఏఐటీయూసీ కృషి ఫలితమే సింగరేణిలో లాభాల వాటా



టేకులపల్లి, (ప్రభాతవార్త, సెప్టెంబర్ 23:
ఏఐటీయూసీ కృషి ఫలితంగానే సింగరేణిలో 33శాతం లాభాల వాటా ఫలితమని ఏఐటీయూసీ కొత్తగూడెం జిల్లా కార్యదర్శి దేవరకొండ శంకర్ అన్నారు. కోయగూడెం ఉపరితల గనిలో సోమవారం వారు మాట్లాడుతూ... ఏఐటీయూసీ అనుబంధం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ కృషి ఫలితమేనని తెలిపారు. అనేక సంవత్సరాలుగా కార్మికుల కోసం పోరాటం ఫలితంగా ప్రస్తుత శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ గౌరవ అధ్యక్షులు సారధ్యంలో గుర్తింపు సంఘం ఏఐటీయూసీ కృషితో ఫలితంగా సాధించామన్నారు. సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులు సుమారు 30వేల పైగా ఉన్నారని ఒక్కొక్కరికి 5వేల చొప్పున ఎన్నికల్లో ఇచ్చిన హామీని సాధించామని అన్నారు. జీవో నెంబర్ 22ను కూడా అమలు చేసి కాంట్రాక్ట్ కార్మికుల పట్ల చిత్తశుద్దిని ప్రభుత్వం చాటుకోవాలని భవిష్యత్తులో కూడా కాంట్రాక్ట్ కార్మికులు ఐక్యంగా ఉండి వేతనాల పెంచుకోవడంతో పాటు అనేక హక్కుల సాధించుకోవాడనికి సిద్దంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గుగులోత్ రాంచందర్, సిహెచ్ శివయ్య, జాటోత్ భోజ్యా, సూర్య, సోమయ్య, రవి, భద్రయ్య, బాలు, శివ, జ్యోతి మౌనిక, శారద, కౌసల్య, ఎర్రమ్మ, బుజ్జి పాల్గొన్నారు

## రేషన్ డీలర్లకు 5వేలు గౌరవవేతనం ఇవ్వాలి

టేకులపల్లి, (ప్రభాతవార్త, సెప్టెంబర్ 23:



రేషన్ డీలర్లకు ఐదువేలు గౌరవవేతనం అమలు చేయాలని సోమవారం ఇల్లందులో రేషన్ డీలర్లు ఎంపీ పోరిక బలరాం నాయక్‌కు వినతి పత్రం అందజేశారు రేషన్ డీలర్ల సంఘం జిల్లా అధ్యక్షులు ఊకె శేఖర్‌రావు మాట్లాడుతూ.. మేనిఫెస్టోలో ప్రకటించినట్లు రేషన్ డీలర్లకు 5వేలు గౌరవవేతనం ఇవ్వాలని అన్నారు. ఎంపీ పోరిక బలరాం నాయక్ సీఎం రేవంత్‌రెడ్డి, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డికి దృష్టికి తీసుకువెళ్తానని చెప్పారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్ దేవ్‌సింగ్ ఏ రామా, బాలు, సంతోషలాల్, ఎల్ చందర్, వెంకన్న, హేమచంద్ర, జీ కళ్యాణ్, బాలు, హన్మకొండ జిల్లా అధ్యక్షులు ధరవాత్ మోహన్‌నాయక్ పాల్గొన్నారు.

## ఏఐటియుసి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం

అశ్వారావుపేట అర్బన్, సెప్టెంబర్ 23 (ప్రభాతవార్త):



ఏఐటియుసి దేశవ్యాప్త నిరసనలో భాగంగా మండల కేంద్రం అశ్వారావుపేటలో మండల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం నిరసన కార్యక్రమం జరిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు సయ్యద్ సలీం మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం రైతు, కార్మిక వ్యతిరేక పనులు చేపడుతుందని అన్నారు. కార్మికులు పోరాడి సాధించిన 44చట్టాలను 4కోడ్‌లుగా విభజించి కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా తెచ్చిన జీవోను రద్దుచేసి పాత చట్టాలను తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఈ క్రమంలో సంబంధిత జీవో ప్రతులను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో గన్నెన రామకృష్ణ, వరాన్ జలాల్, దోమల అనిల్, సాయి, విష్ణు, విజయకాంత్, బలరామకృష్ణ, రాజు, సంజయ్ తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు యూనివర్శిటీకి పొట్టి శ్రీరాములు పేరే ఉంచాలి



అశ్వారావుపేట రూరల్, సెప్టెంబర్ 23 (ప్రభాతవార్త):
తెలుగు యూనివర్శిటీ అమరజీవి పొట్టి శ్రీరాములు పేరే ఉంచాలని మండల ఆర్యవైశ్య సంఘ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంకు ఆర్యవైశ్యులు చేరుకొని తహశీల్దార్ కృష్ణప్రసాద్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమరజీవి పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం పేరును మారుస్తూ ఇటీవల నిర్ణయం ప్రకటించిందని అట్టి నిర్ణయాన్ని ఆర్యవైశ్య సంఘం తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. పేరు మార్పు నిర్ణయాన్ని ప్రభుత్వం పునరాలోచించి విరమించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘ నాయకులు శీమకుర్తి శ్రీనివాసరావు, కొణిజర్ల ఉమామహేశ్వరరావు, సుబ్బారావు, జల్లిపల్లి శ్రీరామమూర్తి, లోక్‌నాథ్ గుప్త, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## కొబ్బరి వృక్ష మిత్రుల శిక్షణ ప్రారంభం

అశ్వారావుపేట రూరల్, సెప్టెంబర్ 23 (ప్రభాతవార్త):



స్థానిక వ్యవసాయ కళాశాలలో సోమవారం కొబ్బరి వృక్ష మిత్రుల శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సహాయక వ్యవసాయ అధికారి రవికుమార్ మాట్లాడుతూ కొబ్బరి సాగు విధానాల గురించి తెలియజేశారు. మారుతున్న కాలంలో యాంత్రీకరణకు ప్రాముఖ్యత పెరగడంతో కబ్బరి దింపు కార్మికులు కూడా కొబ్బరి దింపు పరికరాలను ఉపయోగించుకొని వారి యొక్క నికర ఆదాయాలను పెంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎ. శివరామప్రసాద్, కళాశాల అసోసియేట్ డీన్ హేమంత్ కుమార్, కె శిరీష, శ్రావణ్ కుమార్, రఘు, శ్రీను, గోపాల్, రమేష్, కొబ్బరి రైతు సంఘ నాయకులు కె పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల హక్కులను కాలరాస్తున్న కేంద్రం



అశ్వారావుపేట రూరల్, సెప్టెంబర్ 23 (ప్రభాతవార్త):
కార్మికులు పోరాటాలు చేసి సాధించుకున్న హక్కులను కేంద్రం లేబర్‌కోడ్‌తో కాలరాస్తుందని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల అర్జున్, ఐఎఫ్‌టియు నాయకులు జి ప్రభాకర్‌లు పేర్కొన్నారు. సోమవారం రెవెన్యూ కార్యాలయం ముందు ధర్నా చేసి లేబర్‌కోడ్‌ల జీవో ప్రతులను దహనం చేశారు. నాలుగు లేబర్ కోడ్‌లు అమల్లోకి వస్తే కార్మిక సంఘాలు ఏర్పాటు చేసుకోవడం, సమస్యలపై సమ్మెలు చేయడం, యజమానులతో జీతభత్యాల కోసం బేరసారాలు ఆడే రాజ్యాంగ హక్కులకు దూరం అవుతారన్నారు. కేంద్రం వెంటనే ఈ నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భారతి, రాధ, కృష్ణవేణి, నాగమణి, యామిని, విష్ణుకుమారి, రమణ, చిరంజీవి పాల్గొన్నారు.

## ఎన్నికల హామీలను చిత్తశుద్ధితో అమలు చేయాలి



దమ్మపేట, సెప్టెంబర్ 23 (ప్రభాతవార్త):
ఎన్నికల హామీలను ప్రభుత్వం చిత్తశుద్ధితో అమలు చేయాలని సిపిఐఎంఎల్ మాస్‌లైన్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అమర్లపూడి రాము డిమాండ్ చేశారు. సోమవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల హామీల మేరకు కొత్త రేషన్ కార్డులు ఇవ్వాలని, ఇండ్ల స్థలాలు ఇవ్వాలని, ఇంటి నిర్మాణానికి రూ.10లక్షలు ఇవ్వాలని, గ్రామాల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని, వర్షాలతో దెబ్బతిన్న రోడ్లు మరమ్మత్తులు చేయాలని, పారిశుద్ధ్య పనులు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం భారీ ప్రదర్శన జరిపి తహశీల్దార్ కార్యాలయంకు చేరుకొని ధర్నా చేపట్టి తహశీల్దార్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో గకినేపల్లి ప్రభాకర్, ఊకే అప్పారావు, కుర్సం ముత్యాలరావు, వెంకటేష్, బండి ఆదినారాయణ, కాక వెంకటేష్, రాముడు, కాంతారావు, లక్ష్మి, రమేష్, పండూరి వీరబాబు, నాగేష్, సీతారాములు, నాగరాజు, జయ, మహలక్ష్మి, నాగమణి, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

## నాలుగు లేబర్ కోడ్‌లు కేంద్రం రద్దు చేయాలి

దమ్మపేట, సెప్టెంబర్ 23 (ప్రభాతవార్త):



కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని అఖిలపక్ష కార్మిక సంఘ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు రామకృష్ణ, రాము, వీరబాబులు మాట్లాడుతూ కార్మికుల కొద్దిపాటు హక్కులను చట్టాలను కార్పొరేట్‌లకు అనుకూలంగా కేంద్రం మారుస్తుందని అన్నారు. ఈ లేబర్ కోడ్‌లు అమలైతే పారిశ్రామిక వేత్తల దగ్గర కార్మికులు కట్టు బానిసలుగా పనిచేయాల్సి వసు్తందన్నారు. బిజెపి ప్రభుత్వం ఏనాడూ కార్మిక చట్టాలను అమలు చేయలేదన్నారు. కార్మికులకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, పింఛను రూ.9వేలు ఇవ్వాలని, స్కీమ్ వర్కర్‌లను కార్మికులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు, ఏఐటియుసి, ఐఎఫ్‌టియు నాయకులు కొవ్వుల ను, సునీత, జయ, సత్యవతి, శారద, సంధ్య, రజని, దొడ్డ లక్ష్మినారాయణ, మొరంపూడి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## దమ్మపేటలో కదం తొక్కిన ఆదివాసీలు

దమ్మపేట, సెప్టెంబర్ 23 (ప్రభాతవార్త):



దమ్మపేటలోగల ఆదివాసీ కమ్యూనిటీ స్థలం ఆక్రమణపై ఆగ్రహించిన ఆదివాసీలు పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు. సోమవారం మండల కేంద్రానికి పెద్ద ఎత్తున చేరుకున్న ఆదివాసీలు సోయం గంగులు, కొమరం భీమ్ విగ్రహాలకు శుద్ధిచేసి పాలాభిషేకం చేసి పూలమాలలు వేశారు. అనంతరం స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా చేసి ఆదివాసీ కమ్యూనిటి హాల్ స్థలం ఆక్రమణకి బాధ్యులైన వారిపై వెంటనే కేసు నమోదు చేసి శిక్షించాలని తహశీల్దార్‌కు, ఎస్ఐలకు ఆదివాసీ నాయకులు వినతిపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కోర్స వెంక టేష్, బందారు సూర్య నారా యణ, కారం శ్రీరాములు, గద్దం వెంకటేశ్వర్లు, కాసిని వెంకటేశ్వ రరావు, కట్టం ఎర్రప్ప, వాసం వెంకటేశ్వరరావు, తంబల్ల రవి, కారం బొజ్జి, రామ్మూర్తి, ఊకే అప్పారావు, వెంకన్న, వెంకట్రావు, నాగరాజు, రాంబాబు, దుర్గమ్మ, సారలమ్మ, స్వాతి, పుష్ప, నాగమణి పాల్గొన్నారు.

## పోషక విలువలపై అవగాహన

దమ్మపేట, సెప్టెంబర్ 23 (ప్రభాతవార్త):
మండల పరిధిలోని పెద్దగొల్లగూడెం బాలికల పాఠశాలలో విద్యార్థినిలకు పోషక విలువలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్రీయ పోషణామాసం కార్యక్రమంలో భాగంగా ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని మల్కారం సెక్టార్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో ఎసిడిపిఓ సీతారాములు మాట్లాడుతూ పోషక విలువలపై అవగాహన కల్పించారు. అనంతరం పిల్లల సంరక్షణ అధికారి బాబు, చైల్డ్ హెల్ప్ లైన్ సభ్యులు బాలరాజు, ఎంఎల్‌హెచ్‌పి అమూల్యలు మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రత, 1098 హెల్ప్‌లైన్ యొక్క ప్రాధాన్యత గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ శ్రీదేవి, ఉపాధ్యాయులు పెంటయ్య, భావన, అంగన్‌వాడీ కార్యకర్తలు, పోషణ అభియాన్ కో ఆర్డినేటర్ వీరేంద్ర పాల్గొన్నారు.




అశ్వారావుపేట, దమ్మపేట, అన్నపురెడ్డిపల్లి

## పొట్టి శ్రీరాములు పేరు మార్పు నిర్ణయం సరైందికాదు

దమ్మపేట రూరల్, సెప్టెంబర్ 22 (ప్రభాతవార్త :



తెలుగువిశ్వ విద్యాలయం నకు గతంలో ఉన్న పొట్టిశ్రీరాములు పేరును తొలగించి నేటి ప్రభుత్వం సురవరం ప్రతాపరెడ్డి పేరును పెట్టాలనుకోవడం సరైంది కాదని జిల్లా ఆర్యవైశ్య మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ దారా మల్లిఖార్జునరావు సోమవారం వెల్లడించారు. ప్రభుత్వం మారినప్పుడల్లా ఎవరికి తోచినరీతిలో వారు ప్రజా సంస్థలకు, విద్యా సంస్థలకు, ప్రయాణ ప్రాంగణాలకు తదితర ప్రజా ఉపయోగ క్షేత్రాలకు పేర్లు మార్చుకుంటూ పోతూ ఉంటే పాలకులపై ప్రజలు విశ్వసనీయతను కోల్పోతారని అన్నారు. ఆనాడు మద్రాసు రాజధానిగా తెలుగు రాష్ట్రం కొనసాగుతున్న సమయంలో తెలుగు భాషా మనగడను కాపాడటంకోసం, తెలుగుజాతి కీర్తిని ప్రపంచ వ్యాప్తంగా ప్రసిద్ధి చెందడం కోసం భాషా ప్రయుక్త రాష్ట్రాల విభజన జరగాలని అమరణ దీక్ష చేపట్టిన ఆ మహనీయుని సేవలు తెలుగు ప్రజలు మరిచిపోకూడదన్నారు. ప్రభుత్వ నిర్ణయం వెనక్కి తీసుకోకపోతే గ్రామస్థాయి నుండి మొదలుకొని జిల్లా, రాష్ట్ర స్థాయి వరకు ఆర్యవైశ్యులందరూ ఐక్యమై, ఉద్యమ పోరాటం చేస్తారని హెచ్చరించారు. కులాలమధ్యన,మతాల మధ్యన , జాతుల మధ్యన వివాదాలను రగిలించడం మంచిదికాదని హితవు పలికారు. ఈ విషయమై ప్రతి మండల కేంద్రం నుండి ఆర్యవైశ్యులు ర్యాలీలు జరిపి తహశీల్దార్ల కార్యాలయాల వద్ద వినతి పత్రాలు అందించాలని కోరారు. కార్యక్రమంలో సీనియర్ ఆర్యవైశ్య నాయకులు కక్కిరాల రమేష్, రత్నాకరరావు, అత్తులూరి వెంకటరామారావు, దారా నాగేశ్వరరావు, పసుమర్తి మురళీ కృష్ణ, దారా వెంకటేశ్వరరావు, నరసింహారావు,పసుమర్తి విజయకృష్ణ, కంభంపాటి వెంకటేశ్వరరావు,పుల్లారావు, ఉన్నారు.

## బాలికలకు వ్యక్తిగత శుభ్రత,సంరక్షణపై అవగాహన



దమ్మపేట,ఏజెన్సీ,సెప్టెంబర్ ,23,(ప్రభాతవార్త
;రాష్ట్రీయ పోషణ కార్యక్రమంలో భాగంగా వ్యక్తిగత పరిశుభ్రత,వ్యక్తిగత సంరక్షణపై దమ్మపేట ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలోని మల్కారం సెక్టార్,పెద్దగొల్లగూడెంలోని బాలికలకు ఏసిడిపిఓ సీతారాములు, సూపర్వైజర్ శ్రీదేవి అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా సంరక్షణ అధికారి బాబు,చైల్డ్ హెల్ప్‌లైన్ సభ్యులు బాలరాజు,ఎమ్ఎల్‌హెచ్ అమూల్య పిల్లలను ఉద్దేశించి మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రత,1098 హెల్ప్‌లైన్ యొక్క ప్రాధాన్యతను వివరించారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు పెంటయ్య,భావన,అంగన్వాడి టీచర్లు,పోషణ అభియాన్ కో ఆర్డినేటర్ వీరేంద్ర పాల్గొన్నారు.

## చిలకలగండి హుండీ ఆదాయం లెక్కింపు

అశ్వారావుపేట రూరల్, సెప్టెంబర్ 23 (ప్రభాతవార్త):



మండల పరిధిలోని వినాయకపురం సమీపంలో వేంచేసి ఉన్న శ్రీ చిలకలగండి ముత్యాలమ్మ తల్లి ఆలయ హుండీ ఆదాయాన్ని సోమవారం లెక్కించడం జరిగింది. దేవాదాయ ధర్మాదాయ శాఖ కొత్తగూడెం డివిజన్ పరిశీలకులు పి బెయిల్‌సింగ్ ఆధ్వర్యంలో ది.06.06.2024 నుండి 23.09.2024 వరకూ వచ్చిన ఆదాయాన్ని లెక్కించగా రూ.78,958లు వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ బి సూర్య ప్రకాష్, సర్పంచ్, గ్రామ పెద్దలు నరాల శ్రీనివాస్, ఆలపాటి నరేంద్ర, జక్కుల జగదీష్, నారం జగదీష్, నల్లపు నర్సింహారావు, అర్చక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రం జమిలి ఎన్నికల విధానాన్ని ఉపసంహరించుకోవాలి

**కారేపలి, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త :**

కేంద్ర మంత్రివర్గం ఆమోదించిన జమిలి జెమిలి ఎన్నికల విధానం దేశానికి నష్టమని కేంద్రం తక్షణమే ఉపసంహరించుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు రాంబాబు విమర్శించారు. సిపిఎం గ్రామ శాఖ మహాసభల్లో భాగంగా చీమలపాడు శాఖ మహాసభ సోమవారం అజ్మీర శోభన్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా బొంతు రాంబాబు మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రకారం భారతదేశంలో వివిధ రకాల భిన్న మతాలు భిన్న జాతులు సంస్కృతులు కలిగిన దేశంలో వివిధ రాష్ట్రా సమాఖ్యగా భారత యూనియన్ ఏర్పడిందని అన్నారు రాష్ట్రాల హక్కులను



కాలరాయడానికి కేంద్రం పెత్తనం చేయడానికి దేశాన్ని అధ్యక్షతర: పాలనలోకి తీసుకెళ్లడానికి బిజెపి ప్రభుత్వం ప్రయత్నిస్తుందని విమర్శించారు. దీనికి వ్యతిరేకంగా ప్రజలను సమీకరించి చైతన్యపరిచి ఉద్యమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. భారత రాజ్యాంగం ప్రకారం కేంద్ర ప్రభుత్వం నడుచుకోవాలని రాజ్యాంగ రక్షణకై దేశ ఐక్యతకై ప్రజలు ఉద్యమించాలని బొంతు రాంబాబు పిలుపునిచ్చారు. ఈ మహాసభలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు మండల కార్యదర్శి కే నరేంద్ర మండల కార్యదర్శి వర్గ సభ్యుడు వజ్జ రామారావు మండల కమిటీ సభ్యులు యనమనగండ్ల రవి గిరిజన సంఘం మండల అధ్యక్షుడు అజ్మీర శోభన్ సీనియర్ నాయకులు మన్నెం బ్రహ్మయ్య, ఎరిపోతు భద్రయ్య మాజీ సర్పంచ్ కరపటి రాంబాయి పార్టీ సభ్యులు ఏరిపోతు నాగయ్య, గోకినపల్లి భారత లక్ష్మి, పాయం రాంబాయి, బానోతు కిషన్, వీరమ్మ తదితరులు పాల్గొన్నారు.

# వైరాలో ది తెలంగాణ బైబిల్ కాలేజి ప్రారంభం

**కొణిజర్ల, సెప్టెంబర్ 23,, ప్రభాతవార్త :**

వైరా కేంద్రంగా ది తెలంగాణ బైబిల్ కాలేజిను ది నేషనల్ బైబిల్ కాలేజి, చెన్నై వారి అనుబంధంగా కాలేజి ఛాన్సలర్ డాక్టర్ పీటర్ సాల్మన్, వైరా చర్చ్ ఆఫ్ క్రైస్ట్ మిషన్ డైరెక్టర్ మరియు ది తెలంగాణ బైబిల్ కాలేజి వైస్ ఛాన్సలర్ డాక్టర్ గొల్లమండల నోవా తో కలిసి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచ మానవాళికి క్రీస్తు





చూపిన మూర్గమే అనుసరణియమని, అట్టి మార్గమును అలవర్చుకొనుట ద్వారానే మనిషి మనిషిగా రూపాంతరం చెంది సాటి మనుష్యుల ఎడల సత్య ప్రవర్తన గలవారై సమాజహితానికి పాటుపడే ఆదర్శపంతులుగా కీర్తించబడడమే కాక దేవుని దీవెనలు, ఆశీర్వాదాలతో పాటు, పరలోకంలో చోటు సంపాదించుకోవడం, దేవునితో కలిసి యుగయుగములు జీవించే గొప్ప భాగ్యాన్ని సాదించుకుంటారని, అంతటి గొప్ప క్రీస్తు మార్గాన్ని ప్రజలందరికీ బోధించి సత్యమార్గంలో నడిపించాలంటే, అనేకులను దైవ సేవకులుగా తయారుచేయాలనే గొప్ప సదుద్దేశంతో తెలంగాణ రాష్ట్రంలో కూడా బైబిల్ కాలేజి ఏర్పాటుకు కృషి చేసిన, దైవజనులు డాక్టర్ గొల్లమండల నోవా ఆధ్వర్యంలో వైరా కేంద్రంగా ది తెలంగాణ బైబిల్ కాలేజీను ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని తెలిపి, రాష్ట్ర ప్రజలందరూ ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, గొప్ప దైవ సేవకులుగా రూపాంతరం చెందాలని కోరినారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ వి ఇమ్మాన్యుయేల్ విక్టర్ చెన్నై, ప్రొఫెసర్ ఆర్. జబ కుమార్ చెన్నై,



వి. ప్రశాంత్ కుమార్ నెల్లూరు, వైరా చర్చ్ ఆఫ్ క్రైస్ట్ మిషన్ టీమ్ ప్రొఫెసర్ సంగసాని శ్రీనివాసరావు, ఇస్నేపల్లి శ్రీనివాసరావు, ఐనాల శ్రీనివాసరావు, కోలేటి పాల్ కృష్ణయ్య, గంధం సత్యానందం, పాపగంటి జిమ్మన్న, కాంపెల్లి సూర్య, పాపగంటి నాగేశ్వరరావు, ఇస్నేపల్లి ఏసోబు, పలు గ్రామాల క్రీస్తు సంఘములు, తదితరులు పాల్గొన్నారు.

## మంగపేట వైద్యశాలలో సిబ్బందిని నియమించాలి

**ములకలపల్లి, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త:**

ఏజెన్సీ మండలమైన ములకలపల్లి మండలంలో గల మంగపేట ప్రభుత్వ ప్రాథమిక వైద్యశాలలో సిబ్బందిని నియమించాలని సిపిఎం మండల కార్యదర్శి ముదిగొండ రాంబాబు కోరారు. సోమవారం మండల కమిటీ ఆధ్వర్యంలో మంగపేట వైద్యశాలను పరిశీలించారు. ఈ క్రమంలో వారు మాట్లాడుతూ రోజుకు కనీసం 200ల మంది మండలంలోని పలు గ్రామాల నుండి వివిధ అనారోగ్య సమస్యలపై ఆసుపత్రికి వస్తుండగా ఇక్కడ సిబ్బంది లేక పోవడంతో వారికి సరైన వైద్యం అందిండం లేదన్నారు. దీంతో వారు ప్రైవేట్ వైద్యులను ఆశ్రయిస్తున్నారని అన్నారు. ఆర్థిక స్థోమత లేని వారు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఈ విషయంపై స్థానిక వైద్యాధికారి సందీప్‌ని వివరణ కోరగా ఆయన దురుసుగా సమాధానం చెప్పడం సరైంది కాదని అన్నారు. ఇకనైనా ప్రభుత్వం స్పందించి మంగపేట ప్రభుత్వ ఆసుపత్రిలో సబ్బందిని నియమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఊకంటి రవికుమార్, ఆదినారాయణ, వినోద్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## లేబర్ కోడ్‌లను తక్షణమే రద్దు చేయాలి

**ములకలపల్లి, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త:**

కార్మికుల హక్కులకు విఘాతం కలిగించే నాలుగు లేబర్ కోడ్‌లను తక్షణమే రద్దు చేయాలని కార్మిక సంఘాల జెఏసి నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేసి లేబర్ కోడ్‌లకు సంబంధించిన జీవో ప్రతులను దగ్ధం చేశారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే ఈ యొక్క చర్యలను మానుకోవాలని తక్షణమే నాలుగు కోడ్‌లను రద్దు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి జిల్లా కార్యదర్శి మహమ్మద్ యూసుఫ్, దాసుల పుష్పావతి, సిఐటియు నాయకురాలు ధనలక్ష్మి, ఎఐటియుసి మండల కార్యదర్శి ఎస్‌కె జబ్బర్, నిర్మల మధు, గ్రామ పంచాయతీ యూనియన్ గద్దల మహేష్, హమాలీ నాయకులు మిరియాల వెంకన్న, పసుపులేటి లక్ష్మిపతి, ఐఎఫ్‌టియు నాయకులు కోర్స రామకృష్ణ తదితర కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## మట్టా దయానంద్ ఆశీర్వాదాలు, పరామర్శలు





**కల్లూరు, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త**

మండల పరిధిలోని తాళ్ళూరి వెంకటాపురం గ్రామంలో సోమవారం నిర్వహించిన తాళ్ళూరి రవి దశదిన కర్మలో డాక్టర్ మట్టా దయానంద్ విజయ్‌కుమార్ హాజరై నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. అదే గ్రామంలో జరిగిన రామిశెట్టి రాము, సరిత ల కుమార్తె భాను ఉష మొదటి పుట్టిన రోజు వేడుకల్లో పాల్గొని ఆశీర్వదించారు. కల్లూరులో గాయపడ్డ యనుముల నాగేశ్వరరావును పరామర్శించి, ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కల్లూరు ఎఎంసి చైర్మన్ భాగం నీరజా ప్రభాకర్ చౌదరి, సీనియర్ నాయకులు పసుమర్తి చందర్‌రావు, కల్లూరు పట్టణ, మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## షాదీఖానా మిగిలిన నిర్మాణ పనులను పూర్తిచేయండి

**కల్లూరు, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త**

కల్లూరు పట్టణంలో నిర్మిస్తున్న షాదీఖానా మిగిలిన నిర్మాణ పనులను పూర్తి చేయాలని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్‌కుమార్ కాంట్రాక్టర్‌కు, అధికారులకు తెలిపారు. సోమవారం ఆయన షాదీఖానా నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కల్లూరు ఎఎంసి చైర్మన్ భాగం నీరజా ప్రభాకర్ చౌదరి, సీనియర్ నాయకులు పసుమర్తి చందర్‌రావు, కల్లూరు పట్టణ, మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.




## కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

## కంటి వెలుగు ఏఆర్ బిల్లులను ఇప్పించాలి

**వైరా, సెప్టెంబర్23,ప్రభాతవార్త:**



గత ప్రభుత్వ హయాంలో నిర్వహించిన కంటి వెలుగు2కు సంబంధించిన ఏఆర్ బిల్లులను తక్షణమే అందించాలని పలువురు ఆప్టోమెట్రిస్టులు సోమవారం డిప్యూటీ కలెక్టర్‌కు గ్రీవెన్స్ డే నందు వినతిపత్రం అందించారు. ఈసందర్భంగా ఆప్టోమెట్రిస్ట్‌లు మాట్లాడుతూ సిఎం కెసిఆర్ ప్రవేశపెట్టిన కంటి వెలుగులో 12 మంది ఆప్టోమెట్రిస్ట్‌లు తమ ఏఆర్ మిషన్‌లను అద్దెకు ఇచ్చామని కాని వాటి అద్దె బిల్లులు ఇంతవరకు చెల్లించకుండా తమకు అన్యాయం చేశారని అన్నారు. కంటి వెలుగు ఐదు నెలలు గాను ఒక్కొక్కరికి రూ.1.25లక్షలు డబ్బులు రావాల్సి ఉందని, కాని ఇంతవరకు తమకు చెల్లించలేదని అన్నారు. రెండు సంవత్సరాలు గడుస్తున్నా ఇంతవరకు తమకు బిల్లులు అందలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే అధికారులు స్పందించి తమకు బిల్లులు అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆప్టోమెట్రిస్ట్‌లు కొట్టి రవీందర్, సాతునూరి నాగేశ్వరరావు, సూతకాని శ్రీకాంత్ పాల్గొన్నారు.

## విద్యార్ధులకు ప్రోత్సాహక బహుమతులు



**వైరా, సెప్టెంబర్23,ప్రభాతవార్త:**

వైరా మండలం సిరిపురం కెజి జెడ్పిఎస్ హైస్కూల్‌లో సోమవారం కీర్తిశేషులు కందిబండ బాలమురళీకృష్ణ జ్ఞాపకార్ధం వారి సతీమణి శైలజరాణి కుమారులు రాజేష్, రాకేష్ గత విద్యా సంవత్సరం పదో తరగతిలో ప్రథమ ద్వితీయ తృతీయ స్థానాలు సాధించిన విద్యార్ధులకు ప్రథమం కూరాకుల ఉమేష్ రూ.11వేలు, వాచ్ ద్వితీయ షేక్ నిక్కత్‌కి రూ.6వేలు, వాచ్ తృతీయం ఎం.మీనాక్షికి రూ.4వేలు, వాచ్ విద్యార్ధులకు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్ధులకు పులిహోర, స్వీట్లు విద్యార్ధులకు పెన్నులు అందించారు. ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు అమ్మ కమిటీ చైర్మన్ కృష్ణమ్మ, కందిబండ శ్రీధర్, శ్రీనివాసరావు, కొమరగిరి శ్రీనివాస్, కుమార్, ఇమ్మడి పుల్లయ్య, షేక్ లతీఫ్, పుచ్చకాయల బాబు, మోరంపూడి మోహన్‌రావు, కూరాకుల రాంబాబు, ఉప్పలయ్య, సులోచన, బిస్మిల్లా, గాలిబ్బి మదర్, రాంబాబు, ఆవుల నాగబాబు, వాకదాని శ్రీకాంత్,గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ఏచూరి మరణం దేశ ప్రజలకు తీరని లోటు

**ములకలపల్లి, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త:**

ఏచూరి సీతారాం మరణం దేశ ప్రజలకు తీరని లోటని ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటి సభ్యులు రామ్‌చరణ్ పేర్కొన్నారు. సోమవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏచూరి సంస్మరణ సభను నిర్వహించారు. రామ్‌చరణ్ మాట్లాడుతూ ఏచూరి ప్రస్తానం 1974లో ఎస్ఎఫ్ఐ ప్రాథమిక సభ్యత్వంగా మొదలైందన్నారు. దేశంలోనే అత్యంత ప్రతిష్ఠాత్మకమైన జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్శిటీలో పిజిలో ఎకనామిక్స్ చదివి దేశంలోనే అత్యున్నత ర్యాంక్ సాధించారన్నారు. జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్శిటీలో విద్యార్థి సంఘం ఎన్నికల్లో ఎస్ఎఫ్ఐ నుండి అధ్యక్షులుగా పోటీ చేసి గెలిచారన్నారు. ఏచూరి స్ఫూర్తితో విద్యార్థి ఉద్యమంలో మరిన్ని పోరాటాలు నిర్వహించడమే ఆయనకు మనం ఇచ్చే నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు అజిత్, చరణ్, ధనుష్, స్వాతి, కీర్తి, నాగేశ్వరి, చందన, పాల్గొన్నారు.

# బీటెక్ ద్వితీయ సంవత్సరం ఫైనల్లో సాయి స్ఫూర్తి విద్యార్థులు ప్రతిభ

## విద్యార్థులను అభినందించిన కళాశాల చైర్మన్ అండ్ ఎంపి

*సత్తుపల్లి, సెప్టెంబర్ 23, (ప్రభాతవార్త):*







బీటెక్ ద్వితీయ సంవత్సరం ఫైనల్ ఫలితాలు జవహర్ లాల్ టెక్నాలజీ యూనివర్సిటీ (జేఎన్టీయు) హైదరాబాదు వారు సోమవారం ప్రకటించిన ఫలితాల్లో గంగారం సాయి స్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థినీ, విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించి ఉమ్మడి ఖమ్మం జిల్లాలోనే కళాశాల పేరును అగ్ర స్థానంలో నిలిపారు. ద్వితీయ సంవత్సరం ఫైనల్ ఇయర్ ఫలితాల్లో వివిధ బ్రాంచ్లలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థినీ, విద్యార్థుల వివరాలను కళాశాల ప్రిన్సిపల్ డా. ఊటుకూరి శేషారత్న కుమారి సోమవారం పత్రికలకు విడుదల చేశారు. ఈఈఈ విభాగంలో షేక్. రెహమత్ పాషా 8.6/10, కనపర్తి గోపి చంద్ 8.55/10, మెకానికల్ ఇంజనీరింగ్ విభాగంలో మోరంపూడి హిమంత్ 8.35/10, జి. రామకృష్ణ 8.2/10, ఈసీఈ విభాగంలో మాణికల సాయి కిరణ్ 8.9 /10, తొర్లపాటి రమ్య 7.8/10, సీఎస్ఈ విభాగంలో ఎన్. ఇందు 8.95/10, పాలెం హరికీర్తి 8.8/10, వాగ్దేవి అమృత 8.8/10, సీఎస్ఎం విభాగంలో షేక్ సమీర 9.1/10, చిరుమామిళ్ల వర్షిణి 8.95 /10, చెన్ను సాయి మైథిలి 8.75/10, పండేటి తేజశ్రీ 9.05/10 పైన తెలిపిన విద్యార్థినీ, విద్యార్థులు సమిస్టర్ గ్రేడ్ పాయింట్ ఏవరేజ్తో బ్రాంచ్ల వారిగా విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించారని ప్రిన్సిపల్ శేషారత్నకుమారి తెలిపారు. ఈ సందర్భంగా ప్రముఖ పారిశ్రామిక వేత్త, హెటిరో డ్రగ్ అధినేత, సాయి స్ఫూర్తి కళాశాల చైర్మన్, రాజ్య సభ సభ్యులు డా. బండి పార్థ సారథి రెడ్డి, విపాసన ఎడ్యుకేషనల్ ట్రస్ట్ బండి అన్విదలు వర్చువల్గా మాట్లాడుతూ ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థినీ, విద్యార్థులు కృషి ఫలితంగానే అత్యుత్తమ ఫలితాలు సాధించారని వారి కృషి అభినందనీయమని వారు అన్నారు. కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ దాసరి ప్రభాకర్రెడ్డి, కళాశాల పరీక్షల విభాగాధిపతి పాముల శేఖర్బాబులు మంచి ఫలితాలు సాధించినందుకు విద్యార్థినీ, విద్యార్థులను అభినందించారు.

# పంటను చూసి కంటతడి పెట్టిన కల్లూరు మండల రైతులు

**- కనికరించని ప్రభుత్వం, పట్టించుకోని అధికారులు...- సీతారామ నీళ్ళు ఇచ్చి రైతాంగాన్ని ఆదుకోండి**

*కల్లూరు, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త*




కల్లూరు మండలం యజ్ఞనారాయణపురం గ్రామంలో సోమవారం నీరు లేక ఎండిపోతున్న వరి పంటలను తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు బొంతు రాంబాబు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటి సభ్యులు తన్నీరు కృష్ణార్జునరావులు సందర్శించి, ఎండి పోయిన పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సాగర్ జలాలు రాక పంటలు ఎండిపోతున్నాయని, దీని వల్ల రైతులు ఎకరాకు రూ. 25 వేలు నష్టపోతున్నారని, కావున తక్షణం సీతారామ నీళ్ళు ఇచ్చి రైతాంగాన్ని ఆదుకోవాలని అన్నారు. ముఖ్యమంత్రి సీతారామ ప్రాజెక్టు ప్రారంభోత్సవం చేసి నలబై రోజులైనా ఇప్పటివరకు నీరు కాలువలకు విడుదల చేయలేదన్నారు. తక్షణమే నీటిని విడుదల చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు సామినేని వీరభద్రం, రావి లక్ష్మయ్య, పాములపాటి రమేష్, వంశీ, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# కల్లూరు పెద్ద చెరువు పూడిక పనులు ప్రారంభం

*కల్లూరు, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త*




ఇటీవల వరదలకు కల్లూరు పెద్దచెరువు భారీగా మట్టితో, చెట్లుతో పూడటంతో స్థానిక రైతులు ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దృష్టికి తీసుకెళ్ళగా సోమవారం సంబంధిత అధికారుల ద్వారా కల్లూరు పెద్ద చెరువు పూడిక పనులను ఎమ్మెల్యే రాగమయి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్కుమార్లు దగ్గరుండి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వెంటనే స్పందించి పెద్ద చెరువు పనులు చేపట్టి, రైతు పంట పొలాలకు నీరు అందిస్తున్న ఎమ్మెల్యే రాగమయి, మట్టా దయానంద్ విజయ్కుమార్లకు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి రైతులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కల్లూరు ఏఎంసి చైర్మన్ భాగం నీరజా ప్రభాకర్ చౌదరి, సీనియర్ నాయకులు పసుమర్తి చందర్రావు, ఏనుగు సత్యంబాబు, లక్కినేని రమేష్, దామాల రాజు, భూక్యా కృష్ణా నాయక్, ధరావత్ మోహన్ నాయక్, మాధవ్, కప్పలబంధం, కల్లూరు పట్టణ యువ నాయకులు ఆళ్ళకుంట నరసింహారావు, ఎస్కె. ఉసామాన్, తురాబ్ అలీ, విజయ్రావు, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుండి డాన్బాస్కో స్కూల్లో జోనల్స్థాయి ఆటల పోటీలు

## - జోనల్ కన్వీనర్ పారుపల్లి ప్రసూన వెల్లడి

*తల్లాడ, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త*



జోనల్ స్థాయి పాఠశాలల ఆటల పోటీలు మంగళవారం ప్రారంభం కానుండటంతో ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జోనల్ కన్వీనర్ పారుపల్లి ప్రసూన వెల్లడించారు.

సోమవారం ఆమె విలేకర్లతో మాట్లాడుతూ తల్లాడ, వైరా, కొణిజర్ల, ఏన్కూరు మండలాల విద్యార్థులకు ఈ పోటీల్లో పాల్గొంటున్నారని, క్రీడలు రెడ్డిగూడెం సమీపంలోని డాన్బాస్కో స్కూల్లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. క్రీడాకారులకు అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని, దాతలతో పాటు కొంత మంది ప్రధానోపాధ్యాయుల సహకారంతో క్రీడలు నిర్వహిస్తున్నట్లు, క్రీడాకారులకు భోజన వసతి కూడా ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. క్రీడలను ఉదయం గం. 10.00లకు స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ప్రారంభిస్తారని వెల్లడించారు. ఆయా మండలాల ఫిజికల్ డైరెక్టర్లు, ఎంఈఓలు హాజరు కావాలని ప్రసూన కోరారు.




**సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, వేంసూర్**

# మంత్రి ఉత్తమ్కుమార్ రెడ్డిని కలిసిన ఎమ్మెల్యే డా. రాఘమయి

*సత్తుపల్లి, సెప్టెంబర్ 23, (ప్రభాతవార్త):*

సత్తుపల్లి నియోజకవర్గంలో ఇటీవల తుఫాను ప్రభావం మూలంగా కురిసిన వర్షాల కారణంగా నియోజకవర్గంలో నీటిపారుదలశాఖకు సంబంధించిన చెరువులు, కాలువలు తదితర దెబ్బతిన్న వాటి గురించి రాష్ట్ర భారీ నీటి పారుదలశాఖ మాత్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డిని ఎమ్మెల్యే డా. మట్టా రాఘమయి దయానంద్ సోమవారం మర్యాద పూర్వకంగా కలిశారు. నియోజకవర్గంలోని తుఫాను ప్రభావం మూలంగా తల్లాడ, కల్లూరు, పెనుబల్లి, వేంసూరు, సత్తుపల్లి మండలాల్లోని నీటి పారుదలకు సంబంధించిన సమస్యలు, పలు అభివృద్ధి పనుల గురించి రాష్ట్ర సచివాలయంలో మంత్రి ఉత్తమ్ కుమారెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి సమస్యలతో కూడిన నివేదికను అందజేశారు. తక్షణమే వాటికి సంబంధించిన నిధులు విడుదల చేసి నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలని మంత్రిని కోరడంతో ఆయన సానుకూలంగా స్పందించినట్లు ఎమ్మెల్యే డా. మట్టా రాఘమయి దయానంద్ తెలిపారు.

# వరద బాధితులకు నగదు, బియ్యం వితరణ



*పెనుబల్లి, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త*

ఖమ్మం వరద బాధితుల సహాయార్థం లక్ష్య టాలెంట్ స్కూల్ వియం. బంజర విద్యార్థినీ విద్యార్థులు, ఉపాధ్యాయ బృందం మేనేజ్మెంట్ తరఫున సోమవారం సేకరించిన రూ. 30 వేలు, మూడు క్వింటాళ్ల బియ్యంలను కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్కు అందజేశారు. ఈ కార్యక్రమంలో మేనేజ్మెంట్ పాలగాని ఈశ్వర్, వేముల ప్రసాద్, సూరిబాబు, సుమలత, కాంగ్రెస్ నాయకులు సోమరాజు సీతారామారావు, చీకటి రామారావు, చీకటి నరసింహారావు, బొర్రా కోటేశ్వరరావు, పొట్లపల్లి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# మల్లవరంలో పోషకాహార మాసోత్సవాలు



*తల్లాడ, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త*

మండల పరిధిలోని మల్లవరం గ్రామంలో సోమవారం పోషకాహార మాసోత్సవాల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గర్భిణీలు, బాలింతలను, తల్లులను, గ్రామ పెద్దలను ఆహ్వానించారు. పోషణ అభియాన్ కార్యక్రమంలో భాగంగా సూపర్వైజర్ పోషకాహారంతోనే ఆరోగ్యం, ఆకుకూరలు, పండ్లు, చిరుధాన్యాలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్, కె. సత్యావతి, అంగన్వాడీ టీచర్లు టి. నాగేంద్రమ్మ, కె. నందిని, టి. సుభాషిణి, కె. సత్యావతి, కె. రాజ్యలక్ష్మి, బి. వరలక్ష్మి, స్కూల్ హెచ్ఎం హరిబాబు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గర్భిణీలకు శ్రీమంత వేడుకలు నిర్వహించారు.

## ఏఎంసి చైర్మన్‌గా వెన్నపూసల ప్రమాణ స్వీకారం



*నేలకొండపల్లి, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త:*

నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్‌గా కొత్తకొత్తూరు గ్రామంకు చెందిన కాంగ్రేస్ సీనియర్ నాయకుడు వెన్నపూసల సీతారాములు సోమవారం రాత్రి ఇక్కడి వ్యవసాయ మార్కెట్ యార్డు నందు రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచారశాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, కోఆపరేటివ్, హ్యాడ్‌లూమ్ ్స, టెక్స్‌టైల్స్ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సమక్షంలో ప్రమాణ స్వీకారం చేసారు. అలాగే, వ్యవసాయ మార్కెట్ కమిటి వైస్‌చైర్మన్‌గా కొండపర్తి సురేష్ (చేగొమ్మ) , పాలకవర్గ సభ్యులుగా మీసా నాగేశ్వరరావు (బోదులబండ), సూరేపల్లి రవి (చెరువుమాధారం), చిట్టూరి అచ్చయ్య (కొంగర), భూక్య సీత్యానాయక్ (మంగాపురంతండా), మొక్క ఉపేందర్ (జీళ్ళచెరువు), బాణోత్ బొంగనాయక్ (చంద్యాతండ), కంచర్ల సుధీర్‌రెడ్డి (నాయకన్‌గూడెం), చాట్ల సత్యనారాయణ (గట్టుసింగారం), తిప్పని సరోజిని (పెరికసింగారం), బాణోత్ సైదానాయక్ (కోక్యాతండా), ఒరుగంటి కిరణ్‌కుమార్, బోనగిరి సాయిరాజేష్, రాజేశ్వరపురం పిఏసిఎస్ చైర్మన్ తన్నీరు కృష్ణమూర్తి, జిల్లా మార్కెటింగ్ ఆఫీసర్, కూసుమంచి ఏడిఏ, నేలకొండపల్లి గ్రామ పంచాయతీ స్పెషలాఫీసర్ (ఎంపిడివో) ప్రమాణస్వీకారం చేసారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## అమ్మదయతో లోకం అంతా సుభిక్షం : కొత్వాల



*పాల్వంచ టౌన్, సెప్టెంబర్ 23 - ప్రభాతవార్త:*

అమ్మలు కన్న అమ్మ పెద్దమ్మ దయతో లోకం అంతా సుభిక్షంగా ఉంటుందని డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. వచ్చేనెల 3వ తేదీ నుంచి ప్రారంభం కానున్న దేవీ నవరాత్రులు సందర్భంగా ఏర్పాటు చేసే ఉత్సవ మంటప నిర్మాణానికి ఆయన పందిరిగుంజ నాటి పూజలు చేశారు. బొల్లోరిగూడెం రామాలయం వదనద భద్రకాళి యూత్ ఆద్వర్యంలో నిర్వహించే దేవీ నవరాత్రుల పూజల్లో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వెంకన్న, వెంకటేశ్వర్లు, పతనయం సురేష్, యశ్వంత్, సత్తెనపల్లి శ్రీకాంత్, కంటే సాగర్, ముడిగే సాయి, అశోక్, చిప్పా సత్యం, నల్లబోతు సాయి, సాయికుమార్‌లు పాల్గొన్నారు.

## రమేష్ రాథోడ్‌ను పరామర్శించిన టీఎస్‌టీటీఎఫ్ నేతలు



*పాల్వంచ టౌన్, సెప్టెంబర్ 23 - ప్రభాతవార్త:*

పాల్వంచ మండలంలోని పాండురంగాపురంలో ప్రభుత్వ ఉపాధ్యాయుడు రమేష్ రాథోడ్ తండ్రి భూక్యా లాల్‌సింగ్ దశదిన కార్యక్రమంలో టీఎస్‌టీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు బానోత్ వీరు నాయక్, వ్యవస్థాపక అధ్యక్షుడు లక్ష్మణ్ నాయక్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గుగులోత్ రవీందర్ నాయక్, జిల్లా అధ్యక్షుడు భూక్యా శంకర్, ప్రధాన కార్యదర్శి రమేష్ బాబు, భద్రు, భాస్కర్, భోజ్యా నాయక్, బన్సిలాల్, రమేష్, వీరు, భావుసింగ్, చిరంజీవి, రాంజీ, చంద్యాలు పాల్గొని సంతాపం తెలిపారు.

## ప్రజా ఉద్యమాలకు సిపిఎం శ్రేణులు సన్నద్ధం కావాలి

*కామేపల్లి, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం పింజరమడుగులో సిపిఎం గ్రామ శాఖ 14వ, మహాసభ కాటినేని కృష్ణమూర్తి అధ్యక్షతన సోమవారం నిర్వహించారు. సభలో పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. గ్రామ, మండల, జిల్లా మహాసభలు జరుగుతున్న సందర్భంలో పార్టీ జాతీయ కార్యదర్శి సీతారాం ఏచూరి మృతి చెందడం పార్టీకి తీరని లోటని అన్నారు. మహాసభల అనంతరం ప్రజా ఉద్యమాలు, పోరాటాలకు సిద్ధం కావాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దుగ్గి కృష్ణ, మండల కార్యదర్శి అంబటి శ్రీనివాస్ రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు ఇంజం నాగభూషణం తదితరులు పాల్గొన్నారు. కాగా గ్రామ నూతన శాఖ కార్యదర్శిగా కే. రామచంద్రయ్య ఎన్నికయ్యారు. రాంబాబు తదితరులు ఈ సభలో పాల్గొన్నారు.

## బ్యాడ్మింటన్ క్రీడాకారుడు ఘన సత్కారం



*కామేపల్లి, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలంలో గత 12 సంవత్సరాలుగా ఉపాధ్యాయుడుగా పనిచేసిన జాతీయ బాల్ బ్యాడ్మింటన్ క్రీడాకారుడు టి. రామచంద్రరాజు ను ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియంలో జిల్లా బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ గజమాలతో సోమవారం ఘనంగా సన్మానించారు. జిల్లా నుండి అనేక పర్యాయాలు జాతీయ క్రీడలలో పాల్గొని జిల్లాకే పేరు తెచ్చారని జిల్లా సంఘం అధ్యక్షులు సురేష్ ప్రశంసించారు. కాగా యువక్రీడాకారులు ఈ సందర్భంగా పాదాభివందనాలతో గురువుగారి పట్ల గౌరవం ప్రదర్శించారు. సీనియర్ క్రీడకారులు రాధాకృష్ణమూర్తి, శంకరమూర్తి, మద్దినేని ప్రసాద్, రామమోహనరావు, నన్నకబాబు, బడే, విజయకలాం, గిరి, జానీ, మోహన్ తదితరులు రాజు క్రీడాపాటవాణ్ణి కొనియాడారు.

## విద్యుత్ ఉద్యోగులకు ఆర్టిజన్లకు దసరా ఇన్సెంటీవ్ ఇవ్వాలి




*పాల్వంచ, సెప్టెంబర్ 23 - ప్రభాతవార్త:*

దసరా పండుగను పురస్కరించుకొని విద్యుత్ ఉద్యోగులకు, ఆర్టిజన్లకు 15 రోజుల ఇన్సెంటీవ్‌ను జూలై నుంచి రావాల్సిన డీఏను ట్రాన్స్‌కో, జెన్కో యాజమాన్యాలు విడుదల చేయాలని హెచ్ 142 యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు కేవీ రామారావు డిమాండ్ చేశారు. సోమవారం కేటీపీఎస్ కాంప్లెక్స్‌లోని యూనియన్ ప్రాంతీయ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ... విద్యుత్ సంస్థల్లో గతంలో దసరా పండుగకు 15 రోజుల ఇన్సెంటీవ్‌ను విద్యుత్ ఉద్యోగులకు ఇచ్చే ఆనవాయితీ ఉండేదని, కానీ గత యాజమాన్యం ఐదు సంవత్సరాల నుంచి ఇన్సెంటీవ్‌ను నిలిపివేశారని, నూతనంగా విద్యుత్ యాజమాన్యాలకు కొత్త సీఎండీలు బాధ్యతలు తీసుకోవడం శుభపరిణామంగా భావిస్తూ ఈసారన్నా విద్యుత్ ఉద్యోగులకు ఇన్సెంటీవ్ ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసచారి, సత్యరాజ్ స్టీవెన్, వెంపటి వెంకటేశ్వర్లు, సయ్యద్, నాగభూషణం, ఎర్రగడ్డ ప్రసాద్‌లు పాల్గొన్నారు.






**నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం**

## వృద్ధాశ్రమంలో పండ్లు పంపిణీ



*కామేపల్లి, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం తాళ్లగూడెం మార్తా హోమ్ వృద్ధాశ్రమంలో ప్రముఖ సామాజిక వేత్త, జాతీయ ఉత్తమ అవార్డు గ్రహీత, సీనియర్ జర్నలిస్ట్ చిలుముల రమేష్ సోమవారం పండ్లు పంపిణీ చేసి మొక్కలు నాటారు. తన పుట్టినరోజు సందర్భంగా వృద్ధాశ్రమంలో వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం ఆశ్రమం ఆవరణలో మొక్కలు నాటి నాటిన మొక్కలకు నీళ్లు పోసి రక్షణ కవచాలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మార్తా హోమ్ నిర్వాహకులు గుంటి శ్యామ్‌సన్, మాజీ వార్డు సభ్యులు నల్లమోతు వెంకట నరసయ్య, గ్రామీణ వైద్యుల సహాయక సంఘం జిల్లా నేత దారా సుందర్ రావు, ప్రముఖ కాంట్రాక్టర్ రామల్ల రామ్మూర్తి, జర్నలిస్టు జర్పుల రమేష్ తదితరులు పాల్గొన్నారు. స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఆశ్రమంలో పండ్లు పంపిణీ చేసి మొక్కలు నాటిన సామాజికవేత్త రమేష్ ను ఆశ్రమం నిర్వాహకులు గుంటి శ్యామ్‌సన్, గ్రామస్తులు, వృద్ధులు అభినందించారు. రమేష్ నిర్వహిస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలను వారు ప్రశంసించారు. కాగా రమేష్ పుట్టినరోజు సందర్భంగా శుభాకాంక్షలు వెల్లు వెత్తాయి. ప్రజలు, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, అధికారులు, ఉద్యోగులు, యువజనులు, కార్మిక, కర్షకులు, స్వచ్ఛంద సేవకులు, రాజకీయ పక్షాల శ్రేణులు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపి రమేష్ నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలను ప్రశంసించడం జరిగింది.

## ముగిసిన మండల స్థాయి క్రీడా పోటీలు



*కామేపల్లి, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త:*

కామేపల్లి ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన మండల స్థాయి పాఠశాలల క్రీడా పోటీలు సోమవారం విజయవంతంగా ముగిసాయి. ఈ సందర్భంగా విజేతలుగా నిలిచిన జట్లకు, విద్యార్థిని విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఏ. శైలా, ప్రముఖ డాక్టర్ సామినేని రాఘవులు బహుమతులను ప్రధానం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థులు విద్యతోపాటు క్రీడారంగంలో రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. క్రీడలు శారీరక మానసిక ఉల్లాసానికి ఎంతగానో దోహదపడతాయి అన్నారు. విద్యార్థుల్లో ఐకమత్యాన్ని పెంపొందిస్తాయన్నారు. అండర్ 17 బాలుర కబడ్డీ పోటీలో కొమ్మినేపల్లి ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రథమ స్థానంలో, ద్వితీయ



స్థానంలో పాత లింగాల ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు నిలవడం జరిగింది. విద్యార్థులు ప్రదర్శించిన ప్రతిభను వారు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో పాఠాశాలల ప్రధానో ఎా ద.ా య యి ఖ ల ు , ఉపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్**

**ప్రజావాణిలో భాగంగా కలెక్టరేట్‌లో ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించిన జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్**





ఖమ్మం, సెప్టెంబర్ 23, (ప్రభాతవార్త): ప్రజా సమస్యలను పెండింగ్‌లో ఉంచకుండా వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా.పి.శ్రీజ, జిల్లా రెవిన్యూ అధికారిణి ఎం.రాజేశ్వరిలు కలెక్టరేట్‌లో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. జిల్లా మత్స్యకారుల సహకార సంఘం సభ్యులు, జిల్లా కలెక్టర్‌ను కలిసి ఇటీవల వచ్చిన భారీ వర్షాలకు జిల్లా వ్యాప్తంగా మత్స్యకారులు అన్ని సంఘాల పరిధిలోని జల వనరులలో లక్షలాది రూపాయల విలువైన చేప పిల్లలను వదలగా అంతా కొట్టుకుపోవడం వల్ల కోట్లాది రూపాయల విలువైన సంపదను కోల్పోయామని ఆదుకోవాలని విజ్ఞప్తి చేస్తూ దరఖాస్తు అందజేయగా జరిగిన నష్ట వివరాలను ప్రభుత్వానికి పంపి నష్ట పరిహారం అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. చింతకాని మండలం ప్రొద్దుటూరు ఎస్సీ కాలనీకి చెందిన తూడెం మరియమ్మ అనే రైతు తమ కుటుంబానికి ఉన్న 1,42.669 రూపాయల పంట రుణాలను రుణమాఫీ పథకం కింద మాఫీ చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా వ్యవసాయశాఖ అధికారికి రాస్తూ పరిశీలించి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వైరా మండల కేంద్రానికి చెందిన వి.డేవిడ్ బిసి సంక్షేమ గురుకులంలో 5వ తరగతి ప్రవేశం కొరకు పరీక్ష రాయగా అశ్వరావుపేటలో సీటు వచ్చిందని అమ్మా, నాన్న ఆరోగ్యం బాగా లేనందున అంత దూరం వెళ్లలేక పోతున్నానని దగ్గరలోని బిసి సంక్షేమ గురుకులాల్లో సీటు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేయగా, జిల్లా బిసి అభివృద్ధి అధికారికి రాస్తూ తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. సత్తుపల్లి మండలం రేజర్ల గ్రామంలో ఓల్డ్ ఎన్‌టీఆర్ కెనాల్ వరకు సేకరించిన 34.5కుంటల భూమిని జేవిఆర్ ఓసి ప్రాజెక్టు 2వ వారు తీసుకున్నందున భూమికి జారీ చేసిన అవార్డు ప్రకారం నష్టపరిహారం ఇప్పించాలని కోరుతూ నిర్వసితులు దరఖాస్తు చేసుకోగా భూసేకరణ అధికారికి రాస్తూ తనిఖీ చేసి ప్రతిపాదనలు సమర్పించాలని ఆదేశించారు. పెద్దగోపతి గ్రామానికి చెందిన జి.కుమారి తనకు వితంతు పెన్షన్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారికి పరిశీలించి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలన అధికారిణి అరుణ, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా కోర్టు ఆవరణలో వైద్య కేంద్రాన్ని ప్రారంభించిన జిల్లా జడ్జి జి.రాజగోపాల్

ఖమ్మం లీగల్, సెప్టెంబర్ 23, (ప్రభాతవార్త):



జిల్లా కోర్టు సముదాయాలను అనునిత్యం సందర్శించే కక్షిదారుల, న్యాయవాదుల, న్యాయశాఖ ఉద్యోగుల, పోలీసుల, న్యాయమూర్తుల ఆరోగ్య పరిరక్షణ నిమిత్తం జిల్లా కోర్టు ఆవరణలో ఒక వైద్య కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ ఆరోగ్యకేంద్రాన్ని జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.రాజగోపాల్ సోమవారం ఉదయం న్యాయ సేవ సదన్‌లో జిల్లా మెడికల్ ఆఫీసర్ సుబ్బారావుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ జిల్లా కోర్టుల ప్రాంగణంలో 15కోర్టులతో పాటు న్యాయసేవా అధికార సంస్థ పనిచేస్తుందని కాబట్టి ప్రతినిత్యం వందలాది కక్షిదారులు వివిధ అవసరాల నిమిత్తం సందర్శిస్తుంటారని అన్నారు. వీరే కాకుండా న్యాయవాదులు, న్యాయశాఖ సిబ్బంది, న్యాయవాద గుమస్తాలు, పోలీసులు తదితరులు ప్రతిరోజు కోర్టులకు వస్తుంటారని వీరి తక్షణ ఆరోగ్య అవసరం కోసం ఈ ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గత ఆగస్టు, సెప్టెంబర్ నెలలో సుప్రీంకోర్టులో జరిగిన సమావేశంలో తీసుకున్న నిర్ణయం ఆధారంగా రాష్ట్ర హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వుల మేరకు ఈ వైద్య కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ప్రతిరోజు ఉదయం 10గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు వైద్య శిబిరం సేవలు అందుబాటులో ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సుబ్బారావు, వైద్య ఆరోగ్యశాఖ అదనపు అధికారి డాక్టర్ సైదులు, న్యాయమూర్తులు కె.ఉమాదేవి, వి.అపర్ణ, డి.రాంప్రసాదరావు, ఎం.అర్చనకుమారి, ఎం.కల్పన, కె.దీప, వి.మాధవి, ఆర్.శాంతిలత, జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నేరెళ్ల శ్రీనివాసరావు, కార్యదర్శి చింతనిప్పు వెంకట్, జిల్లా న్యాయశాఖ ఉద్యోగులసంఘం అధ్యక్షుడు రాజు తదితరులు పాల్గొన్నారు. జిల్లా కోర్టు ముఖ్య పరిపాలన అధికారి పి.హరికృష్ణ, నాజర్ రాదేశ్యామ్‌లు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

## అబూజ్మడ్‌లో భారీ ఎన్‌కౌంటర్

**ముగ్గురు మావోయిస్టులు మృతి**

చర్ల ప్రభాతవార్త: ఛత్తీస్‌ఘడ్–మహారాష్ట్ర సరిహద్దుల్లో మావోయిస్టుల ఏరివేత లక్ష్యంగా బీజాపూర్ –నారాయణపూర్ జిల్లాల పోలీసులు ఉమ్మడి సెర్చ్ ఆపరేషన్ చేపట్టగా అబూజ్మడ్ అటవీ ప్రాంతంలో తారసపడ్డ మావోయిస్టులకు పోలీసులకు మధ్య భారీగా ఎదురు కాల్పులు జరిగినట్లు పోలీసులు ధ్రువీకరించారు. సైనికులు, నక్సలైట్ల మధ్య జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఇప్పటి వరకు ముగ్గురు నక్సలైట్లు హతమయ్యారని, ఘటనా స్థలం నుంచి యూనిఫాంలో ఉన్న ఇద్దరు పురుషులు, ఒక మహిళ మృతదేహాలు లభ్యం అవగా, నక్సలైట్ల మృతదేహాలతో పాటు ఒక ఏకే 47 కూడా పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

## జోనల్ స్థాయి క్రీడా పోటీల్లో రాణించిన రాహుల్ విద్యార్థిని జస్విని

చర్ల, ప్రభాతవార్త : దుమ్ముగూడెం మండలం ఆర్లగూడెం ఏహెచ్‌ఎస్ ఆశ్రమ పాఠశాల ప్రాంగణంలో స్కూల్స్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జోనల్ స్థాయి క్రీడా పోటీల్లో రాహుల్ విజ్ఞాన్ విద్యాలయం విద్యార్థిని వాలీబాల్ అండర్ -17 బాలికల విభాగంలో 9వ తరగతి విద్యార్థిని కొట్టె జస్విని జోనల్ స్థాయి నుంచి జిల్లా స్థాయి ఎంపికైంది. ఫిజికల్ డైరెక్టర్ రవికుమార్, జోనల్ నుంచి జిల్లా స్థాయికి ఎంపికైన జస్వినిను రాహుల్ విద్యాలయం ఛైర్మన్ డా.డి.ఎస్.కుమార్‌తో పాటు ప్రిన్సిపల్ వర్మరాజు, సీనియర్ అధ్యాపకులు ఎం.వి.ఎల్.నరసింహారావు, జి.వి.రామారావు, బి.క్రాంతికుమార్, ఎస్కే ఉస్మాన్, బోసుబాబు, కె.ప్రదీప్, పలువురు అభినందనలు తెలియజేశారు.

# ఇద్దరు నిషేదిత సీపీఐ మావోయిస్టు పార్టీ అజ్ఞాత దళ సభ్యులు అరెస్టు

**- పోలీసుల అదుపులో ఒక మహిళా కొరియర్**

**- వివరాలు వెల్లడించిన ఎస్పీ రోహిత్‌రాజు**



కొత్తగూడెం క్రైం, సెప్టెంబర్ 23 – ప్రభాతవార్త: జిల్లాలోని చర్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని దానవాయిపేట గ్రామ శివారులో సోమవారం ఉదయం 10.30 గంటల సమయంలో పోలీసులు వాహన తనిఖీలు చేస్తుండగా వరంగల్ నుంచి వైద్య చికిత్సలు చేయించుకొని మరలా అడవిలోకి వెళ్తున్న ఇద్దరు నిషేదిత సీపీఐ మావోయిస్టు అజ్ఞాత దళ సభ్యులను, చర్ల పోలీసులు అరెస్టు చేశారు. వీరి వద్ద నుంచి నిషేదిత మావోయిస్టు పార్టీకి చెందిన ముఖ్యమైన పత్రాలు, విప్లవ సాహిత్యాన్ని స్వాధీనం చేసుకోవడం జరిగింది. వీరితో పాటు ఒక మహిళా కొరియర్‌ను కూడా అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ రోహిత్‌రాజు వివరాలు వెల్లడించారు. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం సుక్మా జిల్లా కిష్టారం పోలీస్ స్టేషన్ బూరుగులంక గ్రామానికి చెందిన కరటం జోగా అలియాస్ రాజేష్ 1994లో నిషేదిత సీపీఐ మావోయిస్టు పార్టీలో చేరాడు. 1994 నుంచి 1998 వరకు నాలుగు సంవత్సరాల పాటు కిష్టారం ఏరియా కమిటీలో సభ్యుడిగా పనిచేశాడు. 1998 సంవత్సరంలో ఏరియా కమిటీ మెంబర్‌గా పదోన్నతి పొంది 2006 వరకు కిష్టారం ఏరియా కమిటీలో పనిచేశాడు. 2006లో డీవీసీఎంగా ప్రమోషన్ పొంది కిష్టారం ఏరియా సెక్రటరీగా 2010 వరకు పనిచేశాడు. అదే సంవత్సరంలో సౌత్ బస్తర్‌లోని 8వ ప్లాటూన్ డివిజన్ కమిటీకి బదిలీ చేయబడి 2013 వరకు పనిచేశాడు. 2013 నుంచి 2019 వరకు సౌత్ బస్తర్ డివిజన్ మిలటరీ విభాగానికి ఇంచార్జిగా 2020 వరకు పనిచేశాడు. అనంతరం అదే సంవత్సరంలో సౌత్ బస్తర్ డివిజన్ మిలటరీ విభాగానికి, సాంకేతిక విభాగానికి ఇంచార్జిగా పనిచేసి 2021లో డీకేఎస్‌జెడ్‌సీలో ఎస్‌జెడ్‌సీఎంగా ఎదిగాడు. ఇతనిపై రూ.20 లక్షల రివార్డు ఉంది. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లా గొండపల్లి గ్రామానికి చెందిన పూనెమ్ జోగాల్ అలియాజ్ రాజు 2022లో సీపీఐ మావోయిస్టు పార్టీలో చేరి సౌత్ బస్తర్ డివిజన్, జేగురుగొండ ఏరియా కమిటీలోని బాసగూడ ఎల్‌వోఎస్ సభ్యుడిగా పనిచేశారు. ఏరియా కమిటీ సభ్యుడు శంకర్, ప్లాటూన్ సభ్యుడు గంగా, సుక్క, ఉంగాల సారధ్యంలో ఇతను పనిచేశాడు. 2024 జూన్ నెలలో కరటం జోగాకు సహాయకుడిగా అతని వద్దకు వచ్చి అతనికి వైద్య చికిత్సలకు బయటికి తీసుకొస్తూ ఉండేవాడు. ఇందులో భాగంగా వరంగల్‌లో చికిత్స తీసుకున్న అనంతరం తిరిగి వస్తుండగా పోలీసులు వీరిని పట్టుకున్నారు. వీరితో పాటు చర్ల మండలానికి చెందిన గీత గాయత్రి మావోయిస్టు పార్టీ కొరియర్‌గా పనిచేస్తున్నారు. నిషేదిత సీపీఐ మావోయిస్టు పార్టీలో సీనియర్ క్యాడర్‌లో పనిచేస్తూ 6 ఏళ్ల వయస్సు నిండిన వారు చాలా మంది తీవ్ర అనారోగ్యానికి గురవుతున్నారని, సరైన వైద్య సదుపాయాలు అందక చికిత్స తీసుకోలేక సతమతమవుతున్నారు. నిషేధిత సీపీఐ మావోయిస్టు పార్టీలోని అజ్ఞాత సాయుధ దళాలలో పనిచేస్తున్న నాయకులు దళ సభ్యులు ముఖ్యంగా ఆరోగ్య సహకరించిన వారు పోలీసుల ఎదుట లొంగిపోయి జనజీవన స్రవంతిలో కలిసి మెరుగైన జీవితాన్ని గడపాలని ఆయన కోరారు.

## ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి చెట్లను పెంచాలి

**-సీఆర్పీఎఫ్ అసిస్టెంట్ కమాండర్ రేవతి అర్జునన్**

దుమ్ముగూడెం ప్రభాతవార్త:



పర్యావరణ పరిరక్షణ కోసం భవిష్యత్ తరాల కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించుకోవాలని సీఆర్పీఎఫ్ 141 ఈ బెటాలియన్ అసిస్టెంట్ కమాండర్ రేవతి అర్జునన్ తెలిపారు. సీఆర్పిఎఫ్ ఆధ్వర్యంలో దుమ్ముగూడెం మండలం లక్ష్మీనగరం గ్రామంలోని మడ్డొన్న హైస్కూల్, కిడ్స్ పాఠశాల ఆవరణలో సోమవారం సీఆర్పిఎఫ్ అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ కమాండర్ రేవతి అర్జునన్ మాట్లాడుతూ.. చెట్లు అంతరించుకొని పోతున్న ఈ తరుణంలో ప్రతి ఒక్కరూ బాధ్యతయుతంగా భావితరాల కోసం మొక్కలు నాటాలని, వాటిని సంరక్షించడం ద్వారా మానవళి మనుగడకు ఎన్నో ఉపయోగాలు ఉంటాయని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఆర్పిఎఫ్ ఏఎస్ఐ భాస్కర్‌రావు, ఎస్ఐ దేవన్న, పలువురు సీఆర్పిఎఫ్ సిబ్బంది, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఇంటిలో దోమల మందు పిచికారి చేయించాలి

చర్ల, ప్రభాతవార్త :



చర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉంజుపల్లి సబ్‌సెంటర్‌లో గల గన్నవరం కాలనీ గ్రామంలో 2వ విడత దోమల మందు పిచికారి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డా. శ్రీధర్ మాట్లాడుతూ .. ప్రతి ఇంటిలో దోమల మందు పిచికారి చేయించాలని, అందరూ దోమ తెరలను కట్టుకోవాలని, నీటి నిల్వలు లేకుండా చూడాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, లార్వా ఉన్నటువంటి కంటైనర్లను తొలగించాలని, కాచ్చి చల్లార్చిన నీటినే తాగాలని, జ్వరం వస్తే ప్రభుత్వ ఆసుపత్రికి రావాలని, ఆర్ఎంపీల దగ్గరకు వెళ్లవద్దని గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ ఆఫీసర్ ధర్మారావు, హెల్త్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్ వేణుగోపాల్, కృష్ణ, హెల్త్ సూపర్‌వైజర్ రాంప్రసాద్, మలేరియా టెక్నికల్ సూపర్‌వైజర్ రామకృష్ణ, హెల్త్ అసిస్టెంట్ ధర్మారావు, నరసింహారావు, బ్రీడింగ్ చెక్కర్‌సాయి, ఆశా కార్యకర్త ఇందుమతి పాల్గొన్నారు.

## ఐటీసీ పరిశ్రమ ఆవరణలో కార్మిక లేబర్ కోడ్ ప్రతులు దగ్ధం

సారపాక, ప్రభాతవార్త :

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తీసుకువస్తున్న నాలుగు కార్మిక లేబర్ కోడ్‌లను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ దేశవ్యాప్త సమ్మెలో భాగంగా సోమవారం ఐటీసీ లిమిటెడ్ పీఎస్‌పీడీ భద్రాచలం యూనిట్ సారపాక పరిశ్రమ గేటు ముందు నాలుగు నల్ల చట్టాల ప్రతులను తగలబెట్టి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ ఏ.జే.రమేష్ మాట్లాడుతూ .. దుర్మార్గమైన కార్మిక లేబర్ కోడ్‌లను కేంద్ర ప్రభుత్వం కార్మికులపై బలవంతంగా రుద్దాలని చూస్తుందని, ఇప్పటికే బీజేపీ పాలిత ప్రాంత రాష్ట్రాలలో ఈ చట్టాలను అమలులోకి తీసుకువస్తున్నాయని, మన రాష్ట్రంలో కూడా ఈ చట్టాలను అమలు పరిచేందుకు తగిన గైడ్‌లైన్స్‌ను రూపొందించాల్సిందిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంపై కేంద్ర ప్రభుత్వం ఒత్తిడి తీసుకువస్తుందని అన్నారు. ఈ నేపథ్యంలో యావత్ కార్మిక వర్గం సంఘటితమై కార్మిక లేబర్ కోడ్‌లను రద్దు చేసేంతవరకు పోరాటం చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. స్థానిక కార్మిక సంఘాల నాయకులు మాట్లాడుతూ ... కాంట్రాక్ట్ కార్మికుల స్కిల్ మ్యాట్రిక్స్, వీఆర్ఎస్ స్కీం వెంటనే అమలు చేయాలని, నూతన కార్మికులకు అమలు చేస్తున్న సీ3-4, బీ1-ఎల్‌ను వెంటనే ఉపసంహరించాలని 13వ వేతన ఒప్పందంలోని పెండింగ్ అంశాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీఆర్‌టీయూ అధ్యక్షుడు సానికొమ్ము శంకర్‌రెడ్డి, ఐటీసీ భద్రాచలం సీఐటీయూ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు, ఐడిల్ ఎంప్లాయిస్ యూనియన్ జనరల్ సెక్రటరి మహమ్మద్‌అబ్దుల్ సాబీర్, సీఐటీయూ కాంట్రాక్ట్ కార్మిక సంఘం నాయకులు పాషా, వెంకట్‌రెడ్డి, గోపాల్‌రావు, బూర్గంపహాడ్ మండల సీపీయం నాయకులు బత్తుల వెంకటేశ్వర్లు, కార్మిక నాయకులు కొండారెడ్డి, పోటు నరసింహారావు, సోము శ్రీనివాసరెడ్డి, యూసుఫ్, బిట్రా సాయిబాబా, రఫీ, దయాకర్, బాలిరెడ్డి, వెంకటరామారావు, వివిధ కార్మిక సంఘాల ప్రతినిధులు, అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.




## ఏపీ సీఎం సహాయ నిధికి రూ.25లక్షల విరాళం

### -మున్ముందు మరింత సహకారం అందిస్తా

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి సహాయ నిధికి తాళ్ళూరి పంచాక్షరయ్య చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రూ.25లక్షల విరాళం అందించారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును ఆయన కార్యాలయంలో కలిసి రూ.25లక్షల చెక్కును అందించారు. ఇటీవల భారీ వర్షాల నేపథ్యంలో ముఖ్యమంత్రి సహాయనిధికి విరాళం అందించినట్లు తాళ్ళూరి చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు తాళ్ళూరి పంచాక్షరయ్య తెలిపారు. మున్ముందు మరింత సహకారం అందిస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో తాళ్ళూరి చారిటబుల్ ట్రస్ట్ డైరెక్టర్ వల్లూరుపల్లి వంశీకృష్ణ, బూర్గంపహాడ్ సొసైటీ చైర్మన్ బిక్కసాని శ్రీనివాసరావు, తూము రామిరెడ్డి, వరద బాధితుల కోసం సహాయం అందించిన ట్రస్ట్ బాధ్యులను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అభినందించారు.

## దుమ్ముగూడెం మండలంలో ఎమ్మెల్యే పర్యాటన

### -మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు

దుమ్ముగూడెం ప్రభాతవార్త:



భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు సోమవారం దుమ్ముగూడెం మండలంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన పలు కుటుంబాలను ఆయన పరామర్శించారు. తొలుత అచ్చితపురం గ్రామంలో పర్యటించి ఏపీఎస్‌పీ డివిజన్ అధ్యక్షుడు సొంది మల్లు దొర సతీమణి రమణమ్మ అనారోగ్యంతో మృతి చెందగా ఆ మృతదేహాన్ని ఎమ్మెల్యే సందర్శించి, నివాళులు అర్పించారు. ఆ కుటుంబానికి సానుభూతిని, సంతాపాన్ని తెలిపారు. అనంతరం చిన్న నల్లబెల్లి గ్రామంలో సీనియర్ కాంగ్రెస్ కార్యకర్త కె.శ్రీనివాస్ దశదిన కర్మకు హాజరై కుటుంబ సభ్యులను పరామర్శించారు. చిన్న బండిరేవు గ్రామంలో కుంజ జయవర్ధనే అనే యువకుడు ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృత దేహాన్ని సందర్శించి నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. చిన్న బండిరేవులోనే ఉన్న పర్ణశాల పీహెచ్‌సీను ఎమ్మెల్యే డాక్టర్ వెంకట్రావు సందర్శించి, పీహెచ్‌సీలో రోగులకు అందుతున్న వైద్య సేవల గురించి వైద్యాధికారి డాక్టర్ రేణుక రెడ్డిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట దుమ్ముగూడెం మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు లంక శ్రీనివాసరావు, నాయకులు మట్ట శివాజీ, పిలక వెంకట రమణారెడ్డి, శ్రీధర్, డింగి కన్న, పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కన్నులపండువగా రామయ్య కళ్యాణం

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నదీ తీరం నుండి తీర్థపు బిందెలో మంగళవాయిద్యాలు, వేదమంత్రాలు నడుమ నదీ జలాలను తీసుకుని శ్రీస్వామి వారి మూలవరులకు, ఉత్సవమూర్తులకు అభిషేక కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్లకీలో భక్తుల జయ జయ ధ్వానాల నడుమ శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులను బేడా మండపానికి తీసుకుని వచ్చి ఆశీనులను చేశారు. అర్చకస్వాములు కోటి విష్ణువర్ధనాచార్యులు ముందుగా శ్రీస్వామి వారి సహస్ర నామార్చన, తదుపరి క్షేత్ర మహత్యాన్ని భక్తులకు వివరించారు. కళ్యాణతంతులో భాగంగా శ్రీస్వామి వారికి విశ్వక్సేనపూజ, పుణ్యాహవాచన, శ్రీస్వామి వారి, అమ్మవార్ల ప్రవరలు, యోక్త్రధారణ, కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, మహాసంకల్పం, మంగళాష్టకాలు, చూర్ణిత, సుముహూర్తం, మాంగళ్యపూజ, మాంగళ్యధారణ, అక్షతారోపణ, వేదాశీర్వచనం, మంగళాశాసనంతో కళ్యాణతంతు ముగిసింది. కళ్యాణం జరుగుతున్నంత సేపు కళ్యాణంలో పాల్గొన్న దంపతులు కన్నులారా శ్రీసీతారామచంద్రస్వామి వార్లను చూస్తూ తరించిపోయారు. వేదపండితుల మంత్రోచ్ఛరణలకు తన్మయత్వంతో పులకరించిపోయారు. అనంతరం కళ్యాణంలో పాల్గొన్న దంపతులకు దేవస్థాన సిబ్బంది కళ్యాణలడ్డూ, శ్రీస్వామి వారి వస్త్రాలు, అక్షతలు పంపిణీ చేశారు.

## దేవాలయానికి ఎటువంటి ప్రమాదం లేదు

### -భక్తులు సోషల్ మీడియాలో వచ్చేటటువంటి పుకార్లను నమ్మవద్దు

### -త్వరలో శ్రీవీరభద్ర ఆలయానికి మరమ్మత్తులు చేయిస్తాం

### -ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :



శ్రీవీరభద్రుడు ఆలయానికి ఎటువంటి ప్రమాదం లేదని పినపాక నియోజకవర్గ శాసనసభ్యుడు పాయం వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం పడవ ప్రయాణం ద్వారా శ్రీ వీరభద్రుడు ఆలయాన్ని సందర్శించారు. ఇటీవల వచ్చిన గోదావరి వరదలకు దేవాలయం ఆవరణ గుడి చుట్టూ ఉన్న ప్రహరీ కొద్ది భాగం కూలిపోయింది తప్ప దేవాలయానికి ఎటువంటి ప్రమాదం లేదని తెలిపారు. భక్తులు కూడా సోషల్ మీడియాలో వచ్చే పుకార్లను నమ్మవద్దని కోరారు. దేవాలయం బాగానే ఉందని, కొంత భాగం గోదావరి వరదల వలన కృంగిపోయిందని, పడిపోయిన దాన్ని పునఃరుద్దరణ చేయడం చేయడం జరుగుతుందని అన్నారు. ఈ సందర్భంలో భాగంగా శ్రీవీరభద్రుడిని దర్శించుకోవడం జరిగిందని, అర్చకులు పూజ చేశారని, వీరభద్రుడి ఆశీస్సులు అందుకోవడం జరిగిందన్నారు. భక్తులు శ్రీవీరభద్రుడి దర్శనానికి రావచ్చని సూచించారు. అధికారులను అంచనాలు సిద్ధం చేయాలని తెలపడం జరిగిందని, కొద్ది రోజుల్లోనే పునరుద్దరణ పనులు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ విషయాన్ని ఎండోమెంట్ శాఖ అధికారులకు రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు

దుమ్ముగూడెం ప్రభాతవార్త:



పినపాక మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు దుమ్ము గూడెం మండలంలో సోమవారం పర్యటించి అనారోగ్యంతో మృతి చెందిన కుటుం బాలను పరామర్శించారు. అశ్రితపురం గ్రామంలో ఏపీఎస్‌పీ డివిజన్ అధ్యక్షుడు సొంది మల్లు దొర సతీమణి రమణమ్మ అనారోగ్యంతో మృతి చెందింది. మృతదేహాన్ని రేగా కాంతారావు సందర్శించి నివాళులు అర్పించారు. వారి కుటుంబానికి సానుభూతిని, సంతాపన్ని తెలిపారు. అనంతరం చిన్న నల్లబెల్లి గ్రామానికి చెందిన కే.శ్రీనివాస్ దశదిన కర్మకు హాజరై, శ్రీనివాస్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.

**-రహదారి సమస్య రేగా దృష్టికి**

అశ్రితపురం గ్రామంలో పర్యటించిన రేగా కాంతారావుకు పలువురు నాయకులు, గ్రామస్తులు ఆ గ్రామానికి వెళ్లే రహదారి సమస్యను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. మండల కేంద్రానికి కూత వేటు దూరంలో ఉన్న అశ్రితపురం గ్రామానికి రహదారి సౌకర్యం లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. రహదారి సమస్యపై ఉన్నత అధికారులతో చర్చించి సమస్య పరిష్కారం అయ్యేలా కృషి చేస్తానని రేగా వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్ష కార్యదర్శులు అన్నె సత్యనారాయణ మూర్తి, తనికి రాముడు, ఎండీ.జానీ పాషా, దామెర్ల శ్రీనివాస్, పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు క్రీడాల్లో రాణించాలి

దుమ్ముగూడెం ప్రభాతవార్త:

విద్యార్థులు విద్యతో పాటు క్రీడాల్లో కూడా రాణించాలని దుమ్ముగూడెం తహసీల్దార్ మామిడి అశోక్ కుమార్ క్రీడాకారులకు పిలుపునిచ్చారు. దుమ్ముగూడెం మండలంలోని ఆర్లగూడెం గ్రామంలో ఉన్న గిరిజన బాలుర వసతి గృహం నందు పాఠశాల స్థాయి జోనల్ క్రీడా పోటీలను సోమవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడాకారులను ఆయన పరిచయం చేసుకొని వారితో మాట్లాడుతూ.. క్రీడాలు దేహదారుఢ్యాన్ని, స్నేహభావాన్ని పెంపొందించుతాయని, క్రీడా స్ఫూర్తితో ఆటపాటల్లో పాల్గొని క్రీడాలను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. భద్రాచలం, దుమ్ముగూడెం, చర్ల మండలాలలకు చెందిన అన్ని యాజమాన్య పాఠశాలల విద్యార్థినీ, విద్యార్థులు ఈ జోనల్ క్రీడాల్లో పాల్గొంటున్నారని, ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను ఎంపిక చేసి జిల్లా స్థాయి పోటీలకు పంపుతున్నట్లు దుమ్ముగూడెం ఎంఈవో సమ్మయ్య, ఆర్లగూడెం పాఠశాల హెచ్ఎం సోమశేఖర్‌లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిడి దశమి బాబు, నాగేశ్వరరావు, రమణ, వసంత్, వెంకట్, నారాయణ, కేజీయ, వెంకటేశ్వర్లు, సుజాత, పార్వతి, శ్రీను, జానకి, పలువురు ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.